జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం, 23 ఫిబ్రవరి 2025 | సంపుటి: 17 | సంచిక: 350 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:40 AM , సూర్యాస్తమయం : 06:05 PM. దిన ఆనందాది యోగము : వజ్ర యోగము , ఫలితము:దృఢ సంకల్పముతో కార్యజయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com


## ముగ్గురు ఐపీఎస్ అధికారులను వెంటనే రిలీవ్ చేయాలి

**కేంద్ర హోం శాఖ ఆదేశాలు జారీ**

హైదరాబాద్,ఫిబ్రవరి22(ప్రజాజ్యోతి): తెలంగాణలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ముగ్గురు ఐపీఎస్‌లకు కేంద్ర హోం శాఖ షాకిచ్చింది. ప్రస్తుతం ఉన్న పోస్టుల నుంచి రిలీవ్ చేస్తూ.. 24 గంటల్లోగా ఏపీలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఆ ముగ్గురు

మిగతా1 2లో..

## బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ మొదలైంది

**మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన**

హైదరాబాద్,ఫిబ్రవరి22(ప్రజాజ్యోతి): తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధతపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, బీసీలకు 42? రిజర్వేషన్ కల్పించే

మిగతా 2లో..

# పారదర్శకంగా కులగణన

కులగణన రాహుల్ ఇచ్చిన అవకాశం

నూటికినూరు శాతం ఖచ్చితమైన సర్వే ఇది

కాంగ్రెస్ శ్రేణులు దీనిని అవకాశంగా తసుకోవాలి

విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలి

కాంగ్రెస్ బిసి నేతల సమావేశంలో సిఎం రేవంత్



**కులగణన తప్పు అయితే ఎక్కడ తప్పు ఉందో చూపించండి అని బీఆర్ఎస్, బీజేపీ నాయకులకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కులగణన సర్వే రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన ఆస్తి. దానిని మీరు కాపాడుకోకపోతే మీకే నష్టం అని క్లాస్ తీసుకున్నారు. కట్టే పట్టుకొని కాపాడుకోండి. అంతా రేవంత్ రెడ్డే చూసుకుంటాడు. దేశంలో ఏ సీఎం చేయని సాహసం చేస్తున్నానని తెలిపారు. అంటే .. ఇప్పటికైతే ఇక రిజర్వేషన్లు ఉండవు కానీ.. తనకు మద్దతుగా ఉంటే.. రిజర్వేషన్లు తీసుకు వస్తానని రేవంత్ భరోసా ఇచ్చిటనట్లయింది.**

హైదరాబాద్,ఫిబ్రవరి22(ప్రజాజ్యోతి): బీసీ కులగణన సర్వే చేపట్టడం ద్వారా చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కులగణన విషయంలో భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన అవకాశం ఇదని, దీనిని ప్రజల్లోకి తీసుకుని వెల్లి విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలన్నారు. కేవలం అంతా సిఎం రేవంత్ చూసుకుంటారని అనుకుంటే కుదరదని అన్నారు. ప్రతి ఒక్కరూ కులాల వారీగా మీటింగ్‌లు పెట్టి ప్రజలకు వివరించాలన్నారు. దాదాపు 25 రోజుల పాటు తెలంగాణలో పాదయాత్ర చేశారని.. ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొని సోనియాగాంధీ తెలంగాణను ఇచ్చారన్నారు. రాహుల్ గాంధీ మాట ఇచ్చిన తర్వాతే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకే సమగ్రమైన కులగణన చేపట్టామన్నారు. ఈ మేరకు బీసీ కులగణన సర్వేపై అనుమానాల నివృత్తిపై ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. బిసి సంగాల నేతలతో ఆయన

మిగతా 2లో..



# కుప్పకూలిన ఎస్ఎల్బీసీ సొరంగం

## శ్రీశైలం ఎడమ టన్నెల్‌లో ప్రమాదం

-మట్టిలో ఇరుక్కుపోయిన 14 మంది కూలీలు?

-శ్రీశైలం ప్రాజెక్టుకు పొంచి ఉన్న ప్రమాదం?

-ఎడమగట్టు కాలువ టన్నెల్ దగ్గర ఘటన

నిడమనూరు, ఫిబ్రవరి 22(ప్రజాజ్యోతి): నల్గొండ జిల్లాకు సాగునీరు, త్రాగునీరు అందించేందుకు దాదాపు 44 కిలోమీటర్ల మేర ఇన్ లెట్, అవుట్ లెట్ సొరంగాలు తవ్వాల్సి ఉంది. ఇందులో ఇప్పటివరకు 34 కిలోమీటర్ల మేర పని పూర్తయింది. ఇంకా 10 కిలోమీటర్ల మేర పనులు పెండింగ్ లో ఉన్నాయి. ఈ ప్రాజెక్టుకు 2026 జూన్ వరకు పూర్తి చేసి, నల్గొండ వాసులకు సాగు, త్రాగునీరు అందించాలని ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఫిబ్రవరి 18న పనులు మళ్లీ ప్రారంభమైయ్యాయి. ఈ క్రమంలో శనివారం ఉదయం తవ్వకాలు చేస్తుంటే, ప్రమాదవశాత్తూ టన్నెల్ పైకప్పు మూడు మీటర్ల మేర కూలడంతో విషాదం నెలకొంది. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ వద్ద భారీ ప్రమాదం చోటు చేసుకుంది. శనివారం ఉదయం 8:30 గంటల సమయంలో మూడు మీటర్ల మేర పైకప్పు కూలి పోయిన ఘటనలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. టన్నెల్ పనులు జరుగుతున్న సమయంలో ఈ ప్రమాదం సంభవించడంతో ప్రాజెక్టు పరిసరాల్లో

మిగతా 2లో..

## కులగణనతో బీసీల భవిష్యత్ అంధకారం

గ్యారంటీలు అమలు చేయకుండా కాలయాపన

కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కిషన్‌రెడ్డి



నిజామాబాద్,ఫిబ్రవరి22(ప్రజాజ్యోతి): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తుందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆరోపించారు . శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన వల్ల రానున్న కాలంలో బీసీల భవిష్యత్ అంధకారంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కులగణనపై తమతో చర్చకు వస్తామని కాంగ్రెస్ చెప్పడం

మిగతా 2లో..

## శక్తికాంత దాస్‌కు ప్రమోషన్

ప్రధాని ప్రిన్సిపల్ సెక్రటరీ–2గా నియామకం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి22(ప్రజాజ్యోతి): రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ–2గా నియమితులయ్యారు. ఆయన నియామకాన్ని అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆఫ్ క్యాబినెట్ ఆమోదించింది. శక్తికాంత దాస్ భాద్యతలు చేపట్టినప్పటి నుంచి

మిగతా 12లో..

## నల్గొండలో బర్డ్‌ఫ్లూ..

**7వేల కోళ్లను పాతిపెట్టిన వైనం..**

నల్లగొండ,ఫిబ్రవరి22(ప్రజాజ్యోతి): నల్గొండ జిల్లా కేతపల్లి మండలం చెరుకుపల్లి గ్రామంలోని ఓ పౌల్ట్రీ ఫారంలో భారీ సంఖ్యలో కోళ్లు చనిపోవడంతో బర్డ్ ఫ్లూ భయాందోళనకు గురిచేసింది. గ్రామంలోని రైతులు తాము నష్టపోయిన విషయాన్ని తెలియజేస్తూ, ప్రభుత్వ సహాయం కోరుతున్నారు. చెరుకుపల్లి గ్రామంలోని పౌల్ట్రీ

మిగతా 12లో..

## టన్నెల్ ప్రమాద ఘటనపై ప్రధాని ఆరా

**సీఎం రేవంత్‌రెడ్డికి ఫోన్‌చేసి తెలుసుకున్న మోడీ**

హైదరాబాద్,ఫిబ్రవరి22(ప్రజాజ్యోతి): ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ఘటనపై ప్రధాని మోడీ ఆరా తీశారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను రేవంత్‌రెడ్డి.. ప్రధానికి వివరించారు. సొరంగంలో ఎనిమిది మంది చిక్కుకున్నారని, వారిని కాపాడేందుకు సహాయక చర్యలు చేపట్టినట్టు తెలిపారు. మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. ఘటనా స్థలికి ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపిస్తున్నట్టు ప్రధాని మోదీ.. సీఎంకు చెప్పారు. పూర్తి స్థాయిలో సహకరిస్తామని

మిగతా 2లో..

## సొరంగ ప్రమాదానికి బాధ్యత రేవంత్‌దే

**రక్షణ చర్యలు లేకుండా పనులు చేపట్టారు**

**భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్**

**ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమన్న హరీష్‌రావు**



హైదరాబాద్,ఫిబ్రవరి22(ప్రజాజ్యోతి): ఎస్ఎల్‌బీసీ సొరంగం వద్ద జరిగిన ప్రమాదానికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. సుంకిశాలలో రీటైనింగ్ వాల్ కుప్పకూలిన ఘటన మరువకముందే రాష్ట్రంలో మరో దుర్ఘటన జరగడం కాంగ్రెస్ సర్కారు వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. గుత్తేదార్లతో కుమ్మక్కై, కమీషన్ల వేటలో పర్యవేక్షణ గాలికి వదిలేయడం,

మిగతా 12లో..

## తెలంగాణ పరువు తీస్తున్న రేవంత్ రెడ్డి

**యాక్సిడెంటల్ సీఎం అంటూ విమర్శలు**

**దమ్ముంటే ఏడాది పాలనపై అసెంబ్లీలో చర్చ చేద్దాం**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్**




హైదరాబాద్,ఫిబ్రవరి22(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ఏడాది పాలనపై అసెంబ్లీలో చర్చించేందుకు సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ చేశారు.తెలంగాణ ఆర్థిక స్థితిపై అసెంబ్లీలో చర్చకు పెట్టాలని డిమాండ్ చేశారు. సభ సాక్షిగా నాలుగు కోట్ల ప్రజల ముందు సీఎం రేవంత్ బట్టలు విప్పుతామని హెచ్చరించారు. పాలన చేతకాని సన్యాసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విరుచుకుపడ్డారు. సీఎం రేవంత్.. అచ్చోసిన ఆంబోతు మాదిరి రంకెలు వేయటం మానుకోవాలన్నారు. సొంత రాష్ట్రాన్ని క్యాన్సర్‌తో పోల్చిన భావదారిద్య్రపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కోటీశ్వరులైన మహిళలను మాత్రమే రేవంత్ ఓట్లు అడగాలన్నారు. తెలంగాణ దివాలా తీసిందని.. గత 15 నెలలుగా కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. స్వయంగా ముఖ్యమంత్రి తెలంగాణ పరువును గంగలో కలుపుతున్నారన్నారు. కాళేశ్వరంపై కొంతమంది సన్యాసులు చెత్తవాగుడు బంద్ చేయాలని అన్నారు. తెలంగాణ ఆర్థికస్థితిపై ఫిబ్రవరి 17న డిప్యూటీ సీఎం భట్టి విడుదల చేసిన

మిగతా 2లో..

# సంపాదకీయం

## మన దేశ వ్యవహారాల్లో వేలు పెడుతున్నదెవరు ?

స్వాతంత్ర్యానంతరం మనం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాం. ఇటీవల మళ్లీ అలాంటి కుయుక్తులు సాగుతున్నాయి. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. మనదేశ అంతర్గత వ్యవహారాల్లో బైడెన్ ప్రభుత్వం జోక్యం చేసుకున్నట్లు వెల్లడయ్యింది. అదికూడా ఎన్నికల వ్యవహారంలో తలదూర్చి నిధులు కేటాయించినట్లుగా తెలుస్తోంది. ఇక్కడ ఓ విషయం గమనిస్తే..కాంగ్రెస్ నేత రాహుల్ గతంలో అమెరికాలో పర్యటించారు. ఆయన అక్కడే ఉండి మనదేశ అంతర్గత వ్యవహారాలపై అనేకం మాట్లాడారు. ఆ తరవాతే ఆదానీ గ్రూపుపై హిండెన్‌బర్గ్ నివేదిక వచ్చింది. ఇప్పుడు ట్రంప్ మరో బాంబు పేల్చారు. ఈ రెంటికీ ఏమైనా సంబంధం ఉందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. వీటిని జాగ్రత్తగా గమనిస్తే అనుమానాలు ఉన్నట్లు రాజకీయ నిపుణులు కూడా భావిస్తున్నారు. అయితే అంతర్గ వ్యవహారాల్లో దూరి దేశాన్ని అస్థిరపరచాలన్న చీప్ ట్రిక్స్ ఆడారా అన్నది మున్ముందు తేలనుంది. భారత్, అమెరికాలు ప్రపంచంలో రెండు అతి పెద్ద ప్రజాస్వామిక దేశాలు మాత్రమే కాదు, అగ్రగామి ఆర్థిక వ్యవస్థలు కూడా. ఆర్థిక సత్తాలో ప్రథమ స్థానంలో ఉన్న అమెరికా, ఐదవ స్థానంలో ఉన్న భారత్ మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడడం ప్రపంచానికీ అత్యంత ప్రయోజనకరంగా మారనుంది. అతిపెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్‌ను అమెరికా వదులుకోవడానికి సిద్దంగా లేదు. అలాగే అనేకమంది మన మేధావులు ఇప్పుడు అమెరికన్ ఐటిని శాసిస్తున్నారు. గతంలో మోదీ పర్యటనతో భారతీయ అమెరికన్లలో ఒక రకమైన ఆత్మ స్థైర్యం, బలం ఏర్పడిందనడంలో సందేహం లేదు. అమెరికా జనాభాలో ఒక శాతంగా ఉన్న భారత అమెరికన్లు ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం కావాలని కోరుకుంటున్నారు. ఈ క్రమంలో కొందరు అస్థిరపరచే చర్యలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇలాటి వారిపై కఠినంగా ఉండాల్సిందే. నిజానికి మనం ఏ దేశంలోనూ వేలుపెట్టే అవకాశం తెచ్చుకోం. ఇతరులు జోలికి వస్తే ఊరుకోం. ఏ దేశానికైనా పటిష్టమైన విదేశాంగ విధానం ఉండాలి. ప్రపంచ దేశాల్లో ఇదే ముఖ్యం. ఇతర దేశాలు కష్టసమయాల్లో ఉంటే ఆదుకోవాలి. అన్నార్తులను ఆదుకునే ప్రయత్నం చేయాలి. ఇరుగుపొరుగుతో ఇచ్చిపుచ్చుకునే ధోరణి ముందునుంచీ మనం పాటిస్తున్నాం. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటూనే..సర్వస్వతంత్రంగా మనగలగేలా మన గత పాలకులు, ప్రస్తుత పాలకులు వ్యవహరిస్తున్నారు. గతంలో పాక్ మంత్రులు పలువురు ఇలాగే ప్రేలారు. తల్లిపాలు తాగి రొమ్ముగుద్దే రకంలో పాక్ ముందుంటుంది. ఇప్పుడు బంగ్లా తోడయ్యింది. బిబిసి కూడా అడపాదడపా తన కుట్రలను వెల్లడిస్తోంది. మొన్నటికి మొన్న మాజీ చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ ఇంటర్వ్యూలో కూడా బిబిసి అడిగిన ప్రశ్నలు దాని కుత్సిత స్వభావాన్ని బయటపెట్టాయి. ఆదానీ విషయంలో కూడా అమెరికా హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలను గర్హించాల్సిందే. దేశంలో మనం నిలదీయాల్సిన సమస్యల్లో విదేశీయులను తలదూర్చేలా చేయడం వల్ల అంతర్జాతీయంగా మనపరువును మనమే పోగొట్టుకున్న వారం అవుతాం. నిజానికిమోదీ హయాంలో ప్రపంచ దేశాల్లో భారత్‌కు లభించినంత గుర్తింపు మరే ప్రధానమంత్రి హయాంలో లభించలేదన్న విషయం ఎవరైనా గుర్తించాల్సిందే. కరోనా సమయంలో అనేక పేద దేశాలకు ఉచితంగా వ్యాక్సిన సరఫరా చేసి వారికి అండగా నిలిచారు. అలాగే టర్కీ, సిరియా భూకంప బాధితులకుఅండగా నిలిచిన మన బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. గత పదేళ్లలో మోదీ ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాలలోనూ పర్యటించి భారత్‌కు అంతర్జాతీయంగా అనితరసాధ్యమైన గుర్తింపు తీసుకుని వచ్చారు. ఏదేశమేగినా మోడీ గురంచి చర్చించుకునేలా చేశారు. విదేశాగ విధానంలో మోడీ కొత్త ఒరవడిని సృష్టించారు. అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యాలతోపాటు చైనాతో కూడా సత్సంబధాలు నెలకొల్పడంలో మోడీ విజయం సాధించారు. చిన్నిచిన దేశాలకు ఆపన్నహస్తం అందించడం ద్వారా భారత్ వారికి అండగా నిలుస్తుందన్న భరోసా ఇచ్చారు. భారతదేశంలో విచ్ఛిన్నకర శక్తులను ఏరివేయడం, కశ్మీర్‌లో పాక్ ఉగ్రవాదానికి కళ్లెం వేయడం వెనుక ప్రపంచ దేశాల అండదండలున్నాయని,మోదీ వివిధ దేశాధినేతలతో ఏర్పర్చుకున్న సత్సంబంధాల వల్లే ఇవాళ మనకు అంతర్జాతీయ మద్దతు లభిస్తున్నదని విదేశీ వ్యవహారా లను పరిశీలించే వారెవరికైనా అర్థమవుతుంది. పాక్‌ను ఉగ్రవాద దేశంగా ప్రకటించడం, ఇస్లామిక్ దేశాలు కూడా ఆ దేశానికి మద్దతు నీయకపోవడం, అంతర్జాతీయంగా పాకిస్థాన్ ఏకాకి కావడం మొదలైన పరిణా మాలు భారత్‌కు అంతర్జాతీయంగా ఉన్న పట్టును సూచిస్తున్నాయి. ముఖ్యంగా అమెరికా అండదండలు బలంగా లభించాయని స్పష్టమవుతోంది. ప్రపంచంలో మోడీ సమర్థ నేతగా ఎదగడం వల్లనే అనేక దేశాలు ఇప్పుడు భారత్‌వైపు చూస్తున్నాయి. ఈ రకమైన మద్దతు ద్వారా మనదేశ ప్రతిభ విస్తరించడమే గాకుండా ప్రపంచంలో మనకు పెద్దన్న పాత్రను కట్టబెడుతున్నాయి. ప్రధానంగా ఇస్లామిక్ టెర్రరిజంపై పోరాడుతున్న దేశంగా భారత్‌తో కలసి అనేక దేశాలు ముందుకు వస్తున్నాయి. అందులో అమెరికా కూడా ఉంది. అందుకే అమెరికాలో మోదీ పర్యటించినప్పుడల్లా ప్రపంచం ఆసక్తిగా చూస్తోంది. ఇరు దేశాల్లో గతంలో ఎన్నడూ లేనంత చెలిమి నెలకొంది. ముఖ్యంగా మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత భారత్ – అమెరికాల మధ్య సాన్నిహిత్యం మరింత పెరిగింది. భారత్, అమెరికా ప్రభుత్వాధినేతల మధ్య ఎన్నడూ లేని రీతిలో దృఢంగా వున్నాయి.ఉగ్రవాదం,ఆర్థిక అసమానతలు, రక్షణ సహకారం,ఇంటెలిజెన్స్ సమాచార పంపిణీ, పర్యావరణం, సైబర్ నేరాలు, ఇంధన భద్రత, కమ్యూనికేషన్ విప్లవం, వర్తక సంబంధాలు, పెట్టుబడులు, మార్కెట్ విస్తరణ, ఉపాధి కల్పన వంటి అనేక విషయాలపై అమెరికా భారత్‌లు ఒక స్పష్టమైన అవగాహనతో ఉన్నాయి. ఉగ్రవాదాన్ని కలిసికట్టుగా నిర్మూలించడం ఎంత ముఖ్యమో, ప్రపంచ మార్కెట్‌లో చైనా దూకుడు తగ్గించడం కూడా అంతే ముఖ్యమని ఇరు దేశాలు భావిస్తున్నాయి. అమెరికా,చైనా దేశాల మధ్య పెరుగుతున్న స్పర్థలు, వాణిజ్య పోటీ భారత్‌కు ఎంతో ఉపకరిస్తుందనడంలో సందేహం లేదు. అంతేకాక అమెరికా టెక్నాలజీ సంస్థలకు భారత్‌లో లభిస్తున్న అతి పెద్ద వినియోగ మార్కెట్, బహిరంగ డేటా వరప్రదాయినిగా కనిపిస్తోంది. టెక్నాలజీ రంగంలో వస్తున్న మార్పులను వినియోగించుకోకపోతే ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదని అందరికీ తెలుసు. ఈ క్రమంలో ఎలాంటి సవాళ్లనయినా తిప్పికొట్టగలగాలి.

# కుప్పకూలిన ఎస్ఎల్బీసీ సొరంగం



మొదటిపేజీ తరువాయి..

తీవ్ర కలకలం రేగింది. ఎడమవైపు సొరంగ పనులు జరుగుతుండగా, 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం సంభవించింది. గమనించదగిన విషయం ఏమిటంటే, ఈ



టన్నెల్‌లో నాలుగు రోజుల క్రితమే ఎడమవైపు పనులు ప్రారంభమయ్యాయి. అయితే, ఎంత త్వరగా ఈ ప్రమాదం జరగడం అనేక అనుమానాలకు తావిస్తోంది. టన్నల్ బోర్ మెషిన్‌తో డ్రిల్లింగ్ జరుగుతుండగా, లోపల పనిచేస్తున్న ఏడుగురు కార్మికులు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో గాయపడిన వారిని వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించారు.అయితే ఈ ప్రమాద సమయంలో సొరంగంలో 50 మంది ఉండగా 42 మందిని బయటకు తీసుకొచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇంకా 8 మంది కార్మికుల ఆచూకీ లభ్యం కాలేదని, వాళ్ల కోసం సహాయక చర్యలు వేగవంతంగా చేస్తున్నట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన క్షణాల్లో టన్నెల్ లోపల పనిచేస్తున్న కార్మికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. భారీ శబ్దం రావడంతో సమీపంలోని కార్మికులు అప్రమత్తమై లోపలికి పరుగెత్తారు. అప్పటికే పైకప్పు కూలిపోవడంతో ఏడుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రభుత్వం టన్నెల్ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఇంజనీర్లపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చినట్లు సమాచారం. సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఏడాదిలోపు పనులు ముగియాలన్న లక్ష్యంతో ఇరిగేషన్ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారు. అయితే, ఇలాంటి తక్షణ ప్రాజెక్టులలో పనుల నాణ్యతను విస్మరించడం ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఈ ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే ఇరిగేషన్ అధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదానికి అసలు కారణం ఏమిటన్న దానిపై వారు సమగ్ర విచారణ చేపట్టారు. పనుల్లో ఎక్కడ తప్పుదొర్లిందో అంచనా వేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ ప్రమాదం తర్వాత టన్నెల్ వద్ద పనిచేస్తున్న కార్మికుల్లో భయం నెలకొంది. భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించకుండా పనులు వేగంగా ముందుకు తీసుకెళ్లడమే ప్రమాదానికి దారితీసిందని కార్మికులు ఆరోపిస్తున్నారు.

### -ఎస్ఎల్ బిసి టన్నెల్ ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి..

టన్నెల్ పై కప్పు కూలి కార్మికులు గాయపడిన ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. వెంటనే సహాయ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్పీ, అగ్నిమాపక శాఖ, హైడ్రా, నీటిపారుదల శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. విషయం తెలుసుకున్న నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెంటనే ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఘటనా స్థలికి చేరకుని సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. ఉత్తమ్ వెంట నీటిపారుదల శాఖ సలహాదారుల ఆదిత్యనాథ్ దాస్, అధికారులు ఉన్నారు. ప్రమాదంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదం ఎలా జరిగిందనేది ఆరా తీశారు. లోపల చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకురావాలని.. గాయపడిన వారిని మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. మంత్రులు కోమటిరెడ్డి వెంటక్‌రెడ్డి, కొండా సురేఖ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

### –చిక్కుకున్న కార్మికులు వీళ్లే..

అందులో చిక్కుకుపోయిన కార్మికులను రక్షించేందుకు అధికార యంత్రాంగం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే సొరంగంలో చిక్కుకున్న కార్మికుల వివరాలను ప్రకటించింది. సొరంగంలో జర్పిసింగ్ (పంజాబ్), సన్నీసింగ్ (జమ్ముకశ్మీర్), మనోజ్ దోబే (యూపీ), శ్రీనివాసులు, సందీప్, సంతోష్ జట్కా ఇరాన్ చిక్కుకున్నట్లుగా తెలిపింది. వారి ఆచూకీ కోసం సహాయక సిబ్బంది వెతుకుతున్నారు. కాగా, ఈ ప్రమాదంలో గాయపడిన పలువురు కార్మికులను జెన్‌కో ఆస్పత్రికి తరలించారు.

## ముగ్గురు ఐపీఎస్ అధికారులను వెంటనే రిలీవ్ చేయాలి

మొదటిపేజీ తరువాయి..

ఐపీఎస్‌లు ఎవరంటే.. అంజనీ కుమార్, అభిలాష బిస్త్, అభిషేక్ మహంతి. ఈ ముగ్గురిని వెంటనే రిలీవ్ చేయాలని హోం శాఖ ఆదేశాలిచ్చింది. డీజీ అంజనీ కుమార్ ఏపీ క్యాడర్ ఐపీఎస్ అధికారిగా ఉన్నారు. ఆయన తెలంగాణ డీజీపీగా కూడా గతంలో పనిచేశారు. అభిషేక్ మహంతి ప్రస్తుతం కరీంనగర్ సీపీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అభిలాష బిస్త్ తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. అంజనీ కుమార్, అభిలాష బిస్త్ డీజీ ర్యాంక్‌లో ఉండగా, అభిషేక్ మహంతి ఎస్పీ ర్యాంక్‌లో కొనసాగుతున్నారు. కాగా ఈ ముగ్గురికి కేవలం 24 గంటల సమయం మాత్రమే ఇచ్చిన కేంద్ర హోం శాఖ వెంటనే ఏపీ ప్రభుత్వానికి రిపోర్ట్ చేయాలని ఆదేశాలిచ్చింది. అయితే ఈ ఆదేశాలపై ఐపీఎస్‌లు కొంత సమయం కావాలని కోరే అవకాశం ఉంది. మూడు నెలల క్రితం ముగ్గురు ఐఏఎస్ అధికారులను ఇలాగే బదిలీ చేసింది కేంద్ర ప్రభుత్వం. తాజాగా ఈ ముగ్గురు ఐపీఎస్‌లకు షాక్ ఇచ్చింది. తెలంగాణ ఏర్పాటైనప్పటి నుంచి వీళు ఇక్కడే ఉన్నారు. రాష్ట్ర విభజన జరిగిన సమయంలో ఈ ముగ్గురిని కూడా కేంద్రం ఏపీకి అలాట్ చేసింది. కానీ, ఆ నిర్ణయాన్ని వీరు ముగ్గురు సవాల్ చేస్తూ క్యాట్‌ని ఆశ్రయించారు. అక్కడ వీరి అలాట్‌మెంట్‌కు సంబంధించిన వాదనలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.

## బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ మొదలైంది

మొదటిపేజీ తరువాయి..

పక్రియ ఇప్పటికే ప్రారంభమైందని స్పష్టం చేశారు. ఈ రిజర్వేషన్లను చట్టబద్ధం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. వచ్చే మార్చి మొదటి వారంలో అసెంబ్లీలో దీనికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి, చట్టాన్ని అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని ఢిల్లీకి వెళ్లి బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలో 96.9? మంది పాల్గొన్నారని, కేవలం 3.1? మంది మాత్రమే అందులో పాల్గొనలేదని వివరించారు. ఈ క్రమంలో, రెండో విడత కులగణన సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ హక్కులను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.



# పారదర్శకంగా కులగణన

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడారు. విపక్షాల తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని భాగస్వామ్యం చేస్తూ పూర్తి పారదర్శకంగా సర్వే చేపట్టాం. అధికారిక కార్యచరణకు అధికార బృందాన్ని వేశాం. బిహార్, కర్ణాటక సహా వివిధ రాష్ట్రాల్లోఅధ్యయనం చేశాం. కులగణనలో మూడు రోజుల పాటు ఇళ్ల వివరాలు సేకరించాం. ఇందుకోసం ప్రభుత్వంలోని 15 శాఖలకు చెందిన అధికారులను నియమించాం. మొత్తం 8 పేజీలతో ఇంటి యజమాని ఇచ్చిన సమాచారాన్ని సేకరించాం. 36 వేల మంది డేటా ఆపరేటర్లను అదనంగా నియమించాం. ఎన్‌రోలర్‌గా సమాచారం సేకరించిన వారే డేటా ఎంట్రీ చేశారు. దాదాపు కోటి 12 లక్షలకుపైగా కుటుంబాలు కులగణన సర్వేలో పాల్గొన్నాయని వివరించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కులగణన ప్రయత్నమే చేయలేదు. న్యాయపరంగా, చట్టపరంగా నిబంధనలకు లోబడి చేశాం. 96.9 శాతం జరిగింది... 3.1 శాతం సర్వే రాలేదు. ఇంత పారదర్శకంగా కులగణన చేపడుతున్నా కొంత మంది నాయకులు ఇంకా చేయించుకోలేదు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 4 విభాగాలుగా జనాభా శాతాన్ని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వేలో 5 కేటగిరీలున్నాయి. ముస్లింలలో ఓబీసీలను నాడు కేసీఆర్ ప్రభుత్వం విడిగా చెప్పలేదన్నారు. గుజరాత్‌లో కూడా ఓబీసీ ముస్లింలు ఉన్నారని ప్రధాని చెప్పారు. బీసీల లెక్క తేలితే మాకేంటి.. అని ఆ వర్గం అడుగుతారని భాజపా, భారాస భయపడుతోంది. దేశవ్యాప్తంగా కులగణన చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుంది. రాహుల్ గాంధీ ప్రధాని అయితే.. అన్ని రాష్ట్రాల్లో కులగణన జరిగితీరుతుంది. కులగణనను కాపాడుకోకపోతే.. బీసీలే నష్టపోతారు.


ఇంత పకడ్బందీగా సర్వే చేసిన రాష్ట్రం ఇకపై కూడా మరొకటి ఉండదని సీఎం అన్నారు. నివేదిక ఆధారంగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలో సూచనలు ఇవ్వాలని బీసీ సంఘాల నేతలను కోరారు. సామాజిక, ఆర్థిక, బీసీలు తగ్గారు..ఓసీలు పెరిగారని చెప్పారు. కాకి లెక్కలు చెప్పి జనాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు రేవంత్. కులగణన సర్వే తెలంగాణ దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ నిలుస్తోందన్నారు .



రాజకీయ కార్యాచరణపై సూచనలివ్వాలని కోరారు. బీసీ జనాభా ప్రకారం వారికి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. కేసీఆర్ ,కేటీఆర్, హరీశ్ రావు జనాభా లెక్కల్లోనే లేరన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇన్ని అవకాశాలు ఇచ్చిన.. వాళ్లు కులగణన సర్వేలో పాల్గొనలేదన్నారు. కులగణన సర్వే లెక్క తప్పైతే ఎట్ల తప్పో వచ్చి చూపించాలన్నారు. ప్రతిపక్షాలు మొండిగా..తొండిగా వాదిస్తున్నారని సిఎం రేవంత్ విమర్శించారు. కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే తప్పుల తడక అని అందుకు సర్వే వివరాలు బయటపెట్టలేదన్నారు. కేసీఆర్ చెప్పిన లెక్కల ప్రకారం దేశమంతా కులగణన చేయాల్సి వస్తుందని బీజేపీ భయపడుతోందన్నారు. కులగణన నూటికి నూరు శాతం పక్కా అని సీఎం రేవంత్ అన్నారు.కులగణన చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. బీసీ సంఘాలతో భేటీ అయిన రేవంత్ రెడ్డి.. కులగణనలో తెలంగాణ దేశంలోనే రోల్ మోడల్ గా నిలువబోతుందన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దన్నారు. సర్వే తప్పు అయితే..ఎట్ల తప్పో చూపించాలని బీజేపీ,బీఆర్ఎస్ కు సవాల్ విసిరారు. కుట్రలో భాగంగానే బీజేపీ,బీఆర్ఎస్ కులగణన సర్వేపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కులగణన లెక్కలు తప్పు కాదని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కులాల వారీగా సమావేశాలు నిర్వహించి కులగణన లెక్క పక్కా అని మార్చి 10 లోగా తీర్మానం చేయాలని సూచించారు. ఇకపోతే బీసీ నేతల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఫైరయ్యారు. పార్టీ నేతలకు ముఖ్యమంత్రి క్లాస్ పీకారు. నేను చేసేది చేసినా.. ఇక మీ ఇష్టం అని నేతలకు సూచించారు. రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన ఆస్తి సర్వే.. కర్ర పట్టుకుని కాపాడుకుంటారో లేదో మీ ఇష్టం అని అన్నారు. సర్వే చేసినా నన్ను తిడుతున్నారు.. సర్వేలో కూడా పాల్గొనని వాళ్ళను మంచోడు అంటున్నారని తెలిపారు. సర్వేలో పాల్గొనని వాళ్ళ ఇంటి ముందు డప్పు కొట్టండి.. బలహీన వర్గాల నేతలు కులాల వారిగా సమావేశాలు పెట్టండని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

బీసీల కోసం సర్వే చేసిన అని తనకు గర్వంగా ఉందని తెలిపారు. తాను తల ఎత్తుకుని తిరిగే పని చేశానన్నారు.. సర్వే బలహీన వర్గాల భావోద్వేగం.. మీరు కలిసి రండి అని అన్నారు. మిగిలిన విషయాల్లో విభేదించినా ఇబ్బంది లేదు.. కానీ కుల గణన విషయంలో మాత్రం తనకు సహకరించండని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మార్చి 10 లోపు అన్ని సంఘాలతో మీటింగులు పెట్టి చెప్పండి.. ఈ లెక్కలు కాదు.. కూడదు అని అంటే జీవితంలో మళ్ళీ అవకాశం రాదని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ నివేదికను అనాథ చేయకండి.. ఎవరి కులం వారు ఆ సంఘాల సమావేశం పెట్టండని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ నేతలకు సూచించారు. కేసీఆర్ సర్వే ఎంత గొప్పగా ఉందో ఎస్సీ, ఎస్టీ ఉప కులాల లెక్క చూస్తే అర్థం అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. సమగ్ర సర్వేలో ఎస్సీలలో 82 కులాలు అని చెప్పారు.. ఎస్సీ, ఎస్టీ ఉప కులాల సంఖ్య పెరిగింది. సమగ్ర సర్వే అర్థం పర్థం లేని లెక్కలు. సిగ్గుతో బయట పెట్టలేదు. బీఆర్ఎస్, బీజేపీ కోర్టుకు వెళ్లి బీసీ కుల గణన ఆపాలని చూస్తున్నాయి. అందుకే లెక్క సరిగ్గా.. ఆధారాలతో సహా చేశాం. కంప్యూటర్ లోనే కాదు.. సర్వే చేసిన పేపర్ బండిల్ కూడా సిద్ధంగా ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, విహెచ్, మంత్రులు భట్టి, పొన్నం తదితరులు పాల్గొన్నారు.

# టన్నెల్ ప్రమాద ఘటనపై ప్రధాని ఆరా



మొదటిపేజీ తరువాయి..

హామీ ఇచ్చారు. ఇప్పటికే 3 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు టన్నెల్ వద్దకు చేరుకున్నాయి. విజయవాడ నుంచి రెండు, హైదరాబాద్ నుంచి ఒక బృందం ఘటనా స్థలికి చేరుకున్నాయి. సింగరేణి నిపుణుల బృందం కూడా అక్కడికి వెళ్లనుంది. నాగర్‌కర్నూల్ కలెక్టర్, ఎస్పీ ఘటనా స్థలిలోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట సమీపంలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద శనివారం ఉదయం ప్రమాదం చోటుచేసుకుంది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఇటీవల ప్రభుత్వం పనులను తిరిగి ప్రారంభించింది. ఇందులో భాగంగా నాలుగు రోజుల క్రితం పనులు ప్రారంభమయ్యాయి. ఈ ఉదయం మొదటి షిఫ్ట్‌లో సుమారు 50 మంది కార్మికులు సొరంగంలోకి వెళ్లారు. ఉదయం 8.30 గంటల సమయంలో కార్మికులు పని చేస్తుండగా.. అకస్మాతుగా పైకప్పు కూలింది. దీంతో కార్మికులు భయాందోళనకు గురయ్యారు. వారిలో 42 మంది బయటకి రాగా.. 8 మంది కార్మికులు లోపల చిక్కుకున్నారు.



# తెలంగాణ పరువు తీస్తున్న రేవంత్ రెడ్డి


మొదటిపేజీ తరువాయి..

సమగ్రమైన నివేదికను రేవంత్ చదువుకోవాలని సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వాస్తవాలు చెప్పిన ఉప ముఖ్యమంత్రి భట్టికి ధన్యవాదాలు తెలియజేశారు. సంపద సృష్టించటంలో కేసీఆర్ ప్రభుత్వం అద్భుతంగా పనిచేసిందన్నారు. రేవంత్ రెడ్డి యాక్సిడెంటల్ సీఎం అంటూ వ్యాఖ్యలు చేశారు. సిగ్గు.. మానం లేని మూర్ఖపు ముఖ్యమంత్రి అని విమర్శించారు. కేసీఆర్‌ను దూషించటం మానుకోకుంటే రేవంత్ మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. పాపం భట్టి విక్రమార్క అమాయకంగా ఇరుక్కున్నారని.. ఆయన ఉద్యోగం ఉంటదో.. పోతుందో? అని అనుమానం వ్యక్తం చేశారు. అప్పులకు వడ్డీ.. రేవంత్ 6వేల 500 కోట్లు అంటున్నారని.. భట్టి 2 వేల 200 కోట్లు అంటున్నారని తెలిపారు. ఢిల్లీ పార్టీలకు తెలంగాణను పరిపాలించుట చేదకాదని తేలిందన్నారు. కేంద్రం ఇచ్చే దానికంటే.. కేంద్రానికి పన్నుల రూపంలో తెలంగాణ ఇచ్చేది ఎక్కువ అని చెప్పుకొచ్చారు. ఒక్క హామీ కూడా అమలు చేయకుండా.. అప్పులు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. హైడ్రాతో రేవంత్ రెడ్డి.. రియల్ ఎస్టేట్‌కు వెన్నుపోటు పొడిచారన్నారు. నీళ్ళు ఇచ్చుడు చేతకాకుంటే క్రాప్ హాలిడే ప్రకటించాలని మాజీమంత్రి డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌పై కూడా కేటీఆర్ ÷ర్ అయ్యారు. రేవంత్ రెడ్డికి బండి సంజయ్ రక్షణ కవచంగా నిలబడుతున్నారన్నారు. రేవంత్, సంజయ్‌లు.. ఆర్ఎస్ బ్రదర్స్ అని మార్కెట్‌లో చెప్పుకుంటున్నారని అన్నారు. సీఎం రేవంత్ అవినీతిపై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. బిల్డర్స్ దగ్గర స్క్వేర్ ఫీట్‌కు రేవంత్ రెడ్డి.. 150 రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. రాహుల్, మోదీ కులంతో ప్రజలకు ఏంటి లాభం అని ప్రశ్నించారు. అమృత్ టెండర్లు, పొంగులేటి ఇంటిపై ఈడీ రైడ్స్ ను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. సుంకిశాల ప్రాజెక్టు కుంగితే.. మేఘా కృష్ణారెడ్డిని రేవంత్ రెడ్డి ఎందుకు కాపాడుతున్నారని నిలదీశారు.

# కులగణనతో బీసీల భవిష్యత్ అంధకారం

మొదటిపేజీ తరువాయి..

హాస్యస్పదంగా ఉందని పేర్కొన్నారు. తాము చర్చలకు సిద్ధంగానే ఉన్నామని, దానికి ముందు వారు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చిన అనంతరం తమతో చర్చలకు రావాలని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు



గ్యారంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. అధికారంలోకి రాక ముందు వంద రోజుల్లో వాగ్దానాలు పూరి చేస్తామని మాటిచ్చిన కాంగ్రెస్, 400 రోజులు గడుస్తున్న వారిచ్చిన వాగ్దానాలు అమలుకు నోచుకోలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కంటున్న కలలు నీరుగారి పోతున్నాయని, దేశంలో జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చింది గాడిద గుడ్డేనని విమర్శించారు. అందుకు ఢిల్లీ ఎన్నికలే నిదర్శనమని కేంద్రమంత్రి అన్నారు. రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని, బీసీలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని వెల్లడించారు.ఈ సమావేశంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ ప్లలె గంగారెడ్డి, ఎంపీ అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

This to inform to the general public at large that, Rathod Hanuman Prasad S/o Rathod Mohan R/o Banjara Colony, New Housing Board, Adilabad is intending to advance loan from State Bank of India Branch Dhanlaxmi Lodge, Adilabad, by mortgaging, Plot No. 27, in Sy. No. 53/2 (Nearest H. No. 2-255/56), Measuring 40' x 50'=2000 Sq Fts, Situated at Village Savargaon(T), Mdl; Mavala, Dist. Adilabad, within the limits of Adilabad Municipality

That, the Original link document No.64/2001 is lost.

If any one has any claim, right, title or interest of any kind in the said property, they may contact the undersigned within 7 days of the publication of this Notice, with all documents of claim and title.

If no objection is received within 7 days, then the bank will proceed to complete the other formalities for the mortgage and if any claim and objection arise, it shall be deemed to have been waived

Dt: 22-02-2025

**Bipin Kumar Patel**
Advocate,
ADARSH Building,
N.H.No.44, Adilabad (T.S.)
**Cell: 9440005500**

# చిరాకు పడుతున్న పట్టబద్రులు

- తాప తపకు కాల్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఓటర్లకు పదేపదే కాల్స్
- లేచిన కాడి నుంచెల్లి రాత్రి పడుకునే దాకా పదేపదే వాయిస్ కాల్స్, మెసేజులు
- ప్రైవేటు వ్యక్తులకు ఫోన్ నెంబర్ వెల్లడంపై గ్రాడ్యుయేటర్ల ఆందోళన
- పోలింగ్ తేదీ దగ్గర పడడంతో స్పీడ్ పెంచిన అభ్యర్థులు



**మామడ జనవరి 22 (ప్రజా జ్యోతి) :** "హలో నేను మీ గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిని. ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు నాకే వేయండి. బ్యాలెట్ పేపర్లో నా నంబర్ పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి" అంటూ రోజూ ఉదయం నుంచి రాత్రి దాకా పదుల సంఖ్యలో గ్రాడ్యుయేట్, టీచర్ ఓటర్లకు కాల్స్, మెసేజ్ లు వస్తున్నాయి. దీంతో పోటీ చేసిన అభ్యర్థుల నుంచి వచ్చే కాల్స్ లిఫ్ట్ చేయలేక ఓటర్లకు చుక్కలు కనిపిస్తున్నాయి. ఏ అభ్యర్థికి ఫోన్ నంబర్ ఇవ్వలేదని.. ఇలా కాల్స్ చేయడం ఏంటని పలువురు ఓటర్లు ప్రశ్నిస్తూ అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**సోషల్ మీడియాపై ఎక్కువగా ఫోకస్ :** ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ జిల్లాల గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రచారానికి మరో ఐదు రోజులు మాత్రమే సమయం ఉంది. దీంతో అభ్యర్థులు ప్రచారంలో స్పీడ్ పెంచారు. ప్రధానంగా సోషల్ మీడియాలో క్యాంపెయిన్ పై ఫోకస్ పెట్టారు. అభ్యర్థుల నుంచి ఓటర్లకు వాట్సాప్, ఇన్ స్టాగ్రామ్, ఫేస్ బుక్ ద్వారానే కాకుండా నేరుగా ఫోన్ కాల్స్ వస్తున్నాయి. ఇలా వస్తుండటంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. వచ్చే కాల్స్, మెసేజ్ ల్లో ఏవైనా ఇంపార్టెంట్ అనుకొని లిఫ్ట్ చేస్తుండడంతో సరిగా పనులు చేసుకోలేకపోతున్నామని, చిరాకు ఉ వస్తుందని పలువురు ఓటర్లు చెబుతున్నారు.

**గోప్యంగా ఉంచాల్సింది పోయి.. :** ఓటర్లు విద్యావంతులే అయినా వారి అనుమతి లేకుండానే ప్రైవేట్ వ్యక్తులకు ఫోన్ నంబర్లు వెల్లడంతో ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో 3.59 లక్షల మంది గ్రాడ్యుయేట్, 28 వేల మంది టీచర్ ఓటర్లు ఉన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు సమయంలో ఫోన్ నంబర్లను ఎలక్షన్ వెబ్ సైట్ తో పాటు ఆఫ్ లైన్ లో మాన్యువల్ గా ఇచ్చారు. అయితే.. అధికారికంగా నంబర్ గోప్యంగా ఉంచాలి. కాగా.. ప్రైవేట్ వ్యక్తుల చేతికి ఎలా వెళ్లాయనే సందేహం వస్తుంది. పోటీ చేస్తున్న అభ్యర్థులు ఓటర్ల వివరాలు తెలుకునేందుకు అక్రమంగా కొనుగోలు చేసి ఉండొచ్చని పేర్కొంటున్నారు.

**ఫోన్ నంబర్ మిస్ యూజ్పై ఆందోళన :** ఎమ్మెల్సీ ఎన్నికల కోసం లక్షలాది మంది ఓటర్ల ఫోన్ నంబర్లు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లడంతో ఎక్కడ దుర్వినియోగమవుతా యోనని ఆందోళన చెందుతున్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా వివిధ వ్యాపార ప్రకటనలు, ఇతరత్రా అవసరాల కోసం వాడుకునే అవకాశం లేకపోలేదనే అనుమానిస్తున్నారు. ఫోన్ కాల్స్ చేసి సైబర్ నేరాలకు పాల్పడే చాన్స్ ఉండొచ్చనే భయందోళనలో పడిపోయారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ అభ్యర్థులు ప్రచార కాల్స్ కొందరు ఓటర్లు బ్లాక్ చేస్తున్నప్పటికీ వేర్వేరు నంబర్లతో పదే పదే కాల్స్ వస్తుండడంతో లిఫ్ట్ చేయకపోవడమే మంచిదని కూడా వదిలేసున్నారు.

# గురువు జ్ఞాపకాల యాదిలో గురువు జ్ఞాపకార్థం విద్యార్థులకి పరీక్ష ప్యాడ్ల అందజేత





**బోథ్, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** అదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన గణిత వేత్త ఉపాధ్యాయుడు ధర్మేందర్ సింగ్ జ్ఞాపకార్థం శనివారం ఖాల్సా ఎడ్యుకేష నల్ సొసైటీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకి పరీక్షలు ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో విద్యార్థులకి చేదోడు వాదోడుగా ఉండాలి అనే ఉద్దేశంతో పరీక్ష ప్యాడ్ లను అందించారు. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా అందించాలి అని బృహత్కార్యం ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా చే ప్రారంభించారు. అదిలాబాద్ జిల్లాలోని బోథ్ మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల ధన్నూరు బి సోనాల మండల కేంద్రములో ని 10 వ తరగతి విద్యార్థులు పరీక్షలకు ఎలా సిద్ధం అవ్వాలి, మానసిక ఒత్తిడి నుండి ఏ విధంగా దూరంగా ఉండాలి, ఎలా చదవాలి ,ఏకాగ్రత ను పెంపొందించుకునే విధానం గురించి అవగాహనను కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు సేవాసింగ్ మాట్లాడుతూ పరీక్షల మెలుకువలు ,రాసే విధానము,ఆరోగ్యంగా ఉంటూ పరీక్షలకి ఎలా సిద్దము అవ్వాలి అనే దాని గురించి విద్యార్థులకి వివరించారు. ఈ క్రమంలో బోథ్ సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం పరీక్షల సమయం ,విద్యార్థులు చరవాణికి దూరంగా ఉండాలి అని మానసిక ఒత్తిడి దూరం అయ్యేలా అను నిత్యం ద్యానం తప్పని సరిగా చేయాలి అని సూచించారు. ప్రతి ఒక్కరూ పరీక్షల్లో రాణించాలి అని ఒక అధ్యాపకుడి జ్ఞాపకార్థం విద్యార్థులకి పరీక్ష ప్యాడ్ అందించడం గొప్ప విషయం అని హర్షాన్ని వ్యక్తం చేశారు. అలాగే ధర్మేందర్ సింగ్ పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని అందించి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారు అని గురువుని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమ అనంతరం విద్యార్థులకి పరీక్ష ప్యాడ్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సోనాల తహసిల్దార్ మల్లేష్,ఎంపీడీవో రాజేశ్వర్, జిల్లా పరిషత్ పాఠశాల సోనాల ప్రధానోపాధ్యాయులు సచిన్ దేశ్ ముఖ్,ఉపాధ్యాయులు ఓస శ్రీనివాస్, నర్సయ్య, ఖాల్సా ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు సోహన్ సింగ్,పురుషోత్తం, పూర్వ విద్యార్థులు తుల అజయ్, మునిగెల శ్రీధర్,చెట్లపెల్లి సుధీర్,గ్రామస్తులు బోరే రవీందర్, కచ్చకాయల హరీష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజనీతి శాస్త్రంలో గోవర్ధన్‌కు డాక్టరేట్

- గోవర్ధన్‌ను అభినందించిన నిర్మల్ %ఐఔ% లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ కిషన్ జి



**మామడ ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి :** ఇచ్చోడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజనీతి శాస్త్ర లెక్చర్ గా పనిచేస్తున్న కొండగోవ ర్ధన్ బుధవారం డాక్టరేట్ పట్టా పొందారు. రాజనీతి శాస్త్రంలో పొలిటికల్ పార్టిసిపేషన్ అండ్ పొలిటికల్ అవేర్నెస్ ఆఫ్ గ్రాస్ రూట్ ఇన్ అదిలాబాద్ డిస్టిక్ అనే అంశంపై పరిశోధన చేసి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ప్రొఫెసర్ నాయుడు అశోక్ ఆధ్వర్యంలో పరిశోధన పూర్తి చేశారు. నేరడిగొండ మండలంలోని మారుమూల గ్రామం గుత్పల నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్న ఆయనకు నిర్మల్ %ఐఔ% లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ కిషన్ జి శాలువా కప్పి అభినందనలు తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో అధికారులు అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**





**నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 22 ప్రజాజ్యోతి :** ఎమ్మెల్సీ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులంతా తమ విధుల పట్ల తప్ప నిసరిగా అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విధులు నిర్వహించబోవు అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. మాస్టర్ ట్రైనర్లు అధికారులకు ఎన్నికల ముందు, ఎన్నికల సమయంలో, ఎన్నికల తర్వాత నిర్వహించవలసిన విధులపై అధికారులకు శిక్షణ ఇచ్చారు. పోలింగ్ ప్రక్రియకు వినియోగించే బ్యాలెట్ బాక్సులు, అన్ని రకాల ఫారములతో నమూనా ఓటింగ్ ప్రక్రియను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలోని 46 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో ర్యాంప్, వీల్ చైర్లు, మరుగుదొడ్లు, విద్యుత్, తదితర వసతులు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలన్నారు.

ఎన్నికల రోజు ముందు, ఉదయమే ఎన్నికల విధులు నిర్వహించు అధికారులు పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియానికి చేరుకొని తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రిని తీసు కొని, తమకు ఇచ్చిన సామాగ్రిని ఒకటికి రెండుసార్లు సరి చేసుకోవాలి అన్నారు. తమకు అందజేసిన ఎన్నికల పేపర్ సామాగ్రిలో ముద్రణ లోపం ఉన్నా, చిరిగి పోయిట్లు ఉన్న వాటిని తిరిగి వెనక్కి ఇచ్చి, వేరే సామాగ్రిని తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాల పోస్టర్లు, ఓటర్లకు అవగాహన కల్పించేలా పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సంఘం గుర్తిం చిన 14 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకదానిని ఓటరు ఓటు వేయడానికి తమ వెంట తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఈ గుర్తింపు కార్డులలోని చివరి 4 అంకెలను సంబంధిత ఫారాలలో అధికా రులు నమోదు చేయాలన్నారు. మొదటగా ఓటరు పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించగానే ఓటరు వివరాలను సరిపోల్చి, ఎడమచేతి చూపుడు వేలుకు సిరాను పూయాలన్నారు. దివ్యాంగ ఓటర్లకు సంబంధించి, 18 సంవత్సరాల నిండిన వారిని సహాయకు లుగా ఓటు వేయడానికి అనుమతించాల న్నారు. వీరికి సాధారణానికి భిన్నంగా కుడి చేతి చూపుడు వేలుకి సిరాను రాయల న్నారు. వీరి నుంచి సంబంధిత ధృవీకర ణను తీసుకోవాలన్నారు. ఎన్నికలు ప్రారం భం కాగానే ప్రతి రెండు గంటలకు ఒకసారి నమోదైన ఓటింగ్ వివరాలను పైఅధికారులకు అందజేయాలన్నారు.

ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే సామాగ్రిని జాగ్రత్తగా నిర్దేశిత ప్రదేశాలకు చేర్చాలన్నారు. అధికారులు తమ ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించి, ఎన్నికల ప్రక్రియను విజయ వంతంగా పూర్తి చేయాలన్నారు.


అనంతరం అధికారుల సందేహాలను మాస్టర్ ట్రైనర్ లు నివృత్తి చేశారు. ఈ శిక్షణ సమావేశంలో మాస్టర్ ట్రెయినర్లు రవి, లింబాద్రిలు, ఎన్నికల విధుల్లో పాల్గొనబోవు అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పసుపు బోర్డు ఏర్పాటు సరిపోదు

- పసుపుకు మద్దతు ధర ప్రకటించాలి రైతులు పసుపు ధరపై ఎన్నో ఆశలు
- అన్నదాతలను ఆదుకునే నాధుడే లేడా?
- మనందరికీ అన్నం పెట్టి అన్నదాత కండ్లు కన్నీళ్లు
- పసుపు బోర్డుపై ఎన్నో ఆశలు పెట్టుకొని నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల జిల్లాల రైతులు అధిక మొత్తంలో పసుపు పంటను సాగు చేశారు.
- అన్నదాతకు ఎలాంటి రాజకీయ అండ దండాలు లేవని... కేవలం ఎన్నికల సమయంలోనే రాజకీయ నాయకులకు అన్నదాతలు గుర్తొస్తారని మోసరికి కన్నీళ్లు కారుస్తారని రైతుల ఆవేదన.
- క్వింటాలు పసుపు రూ 15 వేల మద్దతు ధర ఇస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ... ధర మాత్రం లేదు.







**మామడ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** పసుపు బోర్డు ఏర్పాటు కావడంతో పసుపు పంటకు మంచి ధర పలుకుతుందని రైతులు ఆశలు పెంచుకుంటున్నారు. రెండు దశబ్దాలుగా దిసుపు బోర్డు కోసం రైతులు అనేక ఉద్య మాలు చేపట్టారు. ఎట్టకేలకు ఇటీవల నిజా మాబాద్ కేంద్రంగా పసుపు బోర్డును కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. రైతులు పసుపు పంటకు మద్దతు ధర క్వింటాలుకు రూ.15వేలు దక్కుతుందని ప్రస్తుతం అన్నదాతలు ఆశిస్తున్నారు. గతంలో పసుపు వంటకు ధర దేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. గతేడాది పంటకు మంచి ధర దక్కడంతో ప్రస్తుత సంవత్సరం అధికంగా సాగు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 33 వేల ఎకరాల్లో పసుపు సాగు చేశారు. ప్రస్తుతం పసుపు తవ్వకాలు జోరందుకున్నాయి. కొందరు రైతులు ఇదివరకే పసుపు పంటను మార్కెట్కు తరలించారు. క్వింటాలకు రూ.11వేల నుంచి రూ.12వేల వరకు మార్కెట్లో ధర పలుకుతోంది. రానున్న రోజుల్లో పంటకు మరింత ధర పెరిగే అవకాశం ఉందని రైతులు అనుకుంటున్నారు. క్వింటాలుకు రూ.15 పైనే ధర దక్కుతుందని ఆశిస్తున్నారు. ప్రస్తుతం పసుపు బోర్డు ఏర్పడటంతో ధరపై ఎలాంటి ప్రభావం లేదంటున్నారు.

## నిర్మల్ జిల్లాలోలో ఎమ్మెల్సీ ఎన్నికలకు

# కాంగ్రెస్ విస్తృత ప్రచారం










**మామడ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** పట్టా బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరుతూ పో న్కల్‌లో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మావడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించి కరపత్రాలు అందజేశారు. ఈరోజు మామడ మండలం పోన్కల్ కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల భాగంలో.... తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి గారు, ఏఎంసీ చైర్మన్ భీమ్ రెడ్డి గారు పట్టభద్రులను కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని చెప్పడం జరిగింది ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే 55 వేల ఉద్యోగాలు, ఉద్యోగాలకు నెల మొదటి వారంలో జీతాలు ఇవ్వడం, కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అని, నిరుద్యోగు లకు త్వరలోనే శుభవార్త వింటారని,అన్వేష్ రెడ్డి గారు, అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ లింగారెడ్డి, మాజీ ఎంపిటిసి మంగు లింగన్న, యాదవ్, రెడ్డి నర్సారెడ్డి, సంతోష్, గంగారెడ్డి లింగారెడ్డి శేఖర్, లింగన్న, బాపయ్య, పడాల శ్రీనివాస్, వకీల్, తిరుమల్, కరుణా కర్ రెడ్డి, భోజన్న,బెజ్జంకి రాజు, సాయి కిరణ్, చింటూ, భీమ్సేన్, గంగన్న, సుద ర్శన్, మధుకర్, చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిబ్బంది సమస్యల పరిష్కారంకే "పోలీస్ దర్బార్



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 22(ప్రజాజ్యోతి) :** రామగుండం కమిషనరేట్ స్పెషల్ పార్టీ, క్యూ ఆర్ టి సిబ్బంది, అధికారులకు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఆదేశాల మేరకు కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో "దర్బార్" కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం కు సీపీ గారు హాజరై స్పెషల్ పార్టీ, క్యూఆర్టి సిబ్బంది తో మాట్లాడి సమస్యలను, వినతిలను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది అడిగిన వినతిలను, సమస్యలను వెంటనె పరిష్కరించే విధముగా చూస్తాం అన్నారు. ఏలాంటి సమస్య ఉన్న దర్బార్ లో చెప్పడం ఇబ్బందిగా ఉంటే ఆఫీస్ కి వచ్చి నేరుగా కలిసి చెప్పవచ్చు అన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..... స్పెషల్ పార్టీ, క్యూఆర్టి పోలీస్ విధి నిర్వహణలో భాగంగా ఎన్నో పని ఒత్తిళ్లను ఎదుర్కోనాల్సి వుంటుంది క్రమ శిక్షణ, ప్రణాళికబద్దంగా విధులు నిర్వహించడంతో ద్వారా ఈ ఒత్తిళ్లను అధిగమించవచ్చని కాని వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వస్తుంది. కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో కుటుంబ రోడ్డున పడుతుందని ముఖ్యంగా క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు మీ కుటుంబ గురించి ఆలోచించాలని సూచించారు. సిబ్బంది క్రమశిక్షణతో డ్యూటీ లను నిర్వర్తించాలని రామగుండం కమిషనరేట్ కి, తెలంగాణ పోలిస్ మంచిపేరు తీసుకురావాలన్నారు. బయట డ్యూటీస్ కి వెళ్ళినప్పుడు ఇబ్బందుల ఉంటె సంబందిత అదికారులకు తెలియచేయాలన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచిప్రవర్తన తో విదులు నిర్వర్తించినప్పుడు అదికారులు తమ వెంట ఉంటామన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు, ఆదేశాలు చేయడం జరిగింది. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించినట్లైతే, పోలీస్ శాఖ ప్రతిష్ట కి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన శాఖ పరమైన చర్య తీసుకొవడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ. రాజు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, ఆర్ ఎస్ఐ లు, సిబ్బంది పాల్గోన్నారు.

# విద్యార్థులకు ప్రేరణ కల్పించిన సమతా భారత్ ఐక్య వేదిక ప్రతినిధులు





**వాంకిడి, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** కొమురం భీం జిల్లా ఆసిఫాబాద్ వాంకిడి మండలం విద్యార్థులు ప్రణాళిక రూపొం దించుకొని చదవాలని సమత భారత్ ఐక్య వేదిక ప్రతినిధులు జాడి.అన్న రావు,ఆనంద్ రావు, డోంగ్రి.ప్రవీణ్ కుమార్ సూచిం చారు. శనివారం ఉదయం ఎస్సీ & బీసీ సంక్షేమ బాలుర వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులకు ప్రేరణ, సూచనలు సూచించడం జరిగింది. ఈ సంధర్బంగా మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలంటే భయం విడనాడి, పరీక్షలంటే భయం, ఒత్తిడికి గురికాకుండా ఇష్టంతో చదవాలని సూచించారు. జీవితంలో ఏది సాధించాలన్నా చదువు తప్పనిసరని,విద్యార్థులు ఆత్మన్యూనత భావాన్ని విడనాడి చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో, హాస్టల్స్‌ల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు అవగాహన



**సిర్పూర్(టి)ప్రజాజ్యోతో ఫిబ్రవరి 23 :** కొమ్ భీం జిల్లా సిర్పూర్ టి మండల కేంద్రంలోని ఇందిరమ్మ పైలెట్ గ్రామ పం చాయతీ పరిధిలో గల మేడిపల్లి, రావాన్పల్లి, లింబుగూడ లోని గ్రామస్థులకు శనివారం ఎంపీ డీవో సత్యనారాయణ ఇంది రమ్మ ఇళ్ల నిర్మాణం పైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతు మార్చ్ నెల 15 తేదివరకు ఇందిరమ్మ ఇళు మంజూరు అయినవారు ప్రతి ఒక్కరూ బెస్మెంట్ వరకు పనులు పూర్తి చేయలని కోరారు. ఇట్టి సమావేశంలో డి.వై.ఇ.ఇ (హెచ్) వేణుగోపాల రెడ్డి ఎంపీడీవో సత్యనారాయణ ఏ.ఇ.ఇ (హెచ్) సజీయొద్దీన్, రాహూల్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# దివ్యశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం





**నార్నూర్, ప్రజాజ్యోతి 22 ఫిబ్రవరి :** నార్నూర్ యందు దివ్యశ్రీ ఫౌండేషన్ చైర్మన్ ధారావత్ ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో రాథోడ్ హీరా నాయక్ నాకౌట్ క్రికెట్ టోర్నమెంట్ మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. అనంతరం ధారావత్ ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ యువకులు చదువుతూ పాటు క్రీడలో కూడా రాణించాలని తెలియపరుస్తూ ముఖ్యంగా యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించాలని తెలపడం జరిగింది. యువకులు మానసికంగా దృఢంగా ఉండాలంటే శారీరకంగా దృఢంగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని యువకులు చదువుతోపాటు క్రీడల్లో ముందుండాలని తెలుపుతూ యువకులు క్రీడల్లో కూడా రాణించి మన నార్నూర్ మండలానికి మంచి పేరు తీసుకురావాలని తెలపడం జరిగింది. క్రికెట్ నిర్వాహకులు ధారావత్ ప్రవీణ్ నాయక్ శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో ఉత్తం రాథోడ్, దేవి దాస్ పవర్ దత్తారాం,సురేష్ ఆడే, బ్రెజిలాల్, జాక్రుల్లా ఖాన్, దేవరావు లోకండే, దాదే అలీ, సికిందర్, బిక్కు, సిద్దు శ్రావణ్ గ్రామ ప్రజలు నార్నూర్ మండల ప్రజలు, యువకులు మరియు దివ్యశ్రీ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ చర్యలు

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 22 ప్రజాజ్యోతి :** ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, తదితర అంశాలపై పాత్రికేయులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో మొత్తం 46 ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 19 వేల 107 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోబోతున్నట్లు తెలిపారు. ఇందులో 17 వేల 141 మంది పట్టభద్రులు, 1966 మంది ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. ఇప్పటివరకు 149 పోస్టల్ బ్యాలెట్ లు వచ్చినట్లు తెలిపారు. పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఎన్నికల సామాగ్రిని ఈనెల 26వ తేదీన ఎన్నికల అధికారులకు అప్పగిస్తామన్నారు. రేపటి నుంచి 26వ తేదీ వరకు ఓటరు గుర్తింపు స్లిప్పులను పంపిణీ చేస్తామన్నారు. ఓటరు ఓటు వినియోగం పై అవగాహన పెంపొందించడానికి ఆర్డిఓ కార్యాలయంలో 24, 25వ తేదీల్లో అవగాహన కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రాలలో లైవ్ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు మాస్టర్ ట్రైనర్లచే రెండుసార్లు శిక్షణ కార్యక్రమం నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. అనంతరం పౌరసరఫరాల శాఖ పై కలెక్టర్ మట్లాడుతూ, జిల్లాలో ప్రత్యేకంగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై యాప్ ను తయారు చేసినట్లు తెలిపారు. సమయానికి సీఎంఆర్ బియ్యాన్ని అందివ్వని 8 మంది రైస్ మిల్లర్లను గుర్తించి, రెవెన్యూ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. పరిహారం చెల్లించని మిల్లర్ల నుంచి దాదాపు 30 ఎకరాల భూమిని, ఇతర ఆస్తులపై రెవెన్యూ రికవరీ చట్టం ప్రయోగించి బ్లాక్ చేసినట్లు తెలిపారు. జిల్లాలో బియ్యం అక్రమ రవాణా జరగకుండా అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ల వద్ద పటిష్ట భద్రతా చర్యలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ప్రత్యేకంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలుపరుస్తున్న బాలశక్తి కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 20వేల మంది విద్యార్థులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య కార్డులను రూపొందించినట్లు తెలిపారు. నిర్మల్ ఉత్సవాల విజయవంతంలో కీలక పాత్ర పోషించిన పౌర సంబంధాల అధికారిని, ప్రింట్, ఎలక్ట్రానిక్ పాత్రికేయులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. ఈ పాత్రికేయుల సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, పౌర సంబంధాల అధికారి విష్ణువర్ధన్, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం వేణుగోపాల్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, ఈడిఎం నదీం, పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్పెషల్ డ్రైవ్

- జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి నేటి నుండి(22-శనివారం)నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో మైనర్ డ్రైవింగ్ చేసే వారి వాహనాలను,డ్రగ్ అండ్ డ్రగ్ అండ్ డ్రైవ్ చేసే వారి వాహనాలను,నంబర్ ప్లేట్ లేకుండా బండి నడిపే వారి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని,అదేవిధంగా రాంగ్ రూట్ డ్రైవింగ్,ట్రిపుల్ రైడింగ్,ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై చాలాన్లు విధించడం జరుగుతుందని అన్నారు. ఈ మధ్యకాలంలో జిల్లా వ్యాప్తంగా జరిగిన రోడ్డు ప్రమాదాలపై ట్రాఫిక్ పోలీసులు అధ్యయనం చేయగా ట్రాఫిక్ ఉల్లంఘనల వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాలలో పాదచారులు, వాహనదారులే ప్రమాదాలకు గురవుతున్నట్లు అధ్యయనంలో తేలిందని ఎస్పీ తెలిపారు.

## శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలి

- ఆలయ ఆవరణలో ఉన్న క్రయవిక్రయ కేంద్రాలను నియమిత స్థలానికి కేటాయించి ఆలయం అందరికీ అగుపడేలా చేయాలి
- ఆలయ ఆవరణలో అన్యమతస్తులు పూజా సామాగ్రి విక్రయించకుండా చూడాలి





మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి): మక్తల్ వాసులమైన మేము శ్రీ పడమటి ఆంజనేయ స్వామి ఆలయాన్ని అత్యంత పవిత్రంగా హనుమంతుడిని ఇలవేల్పుగా భావిస్తారని కేవలం మక్తల్ మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాలలో సైతం స్వామి వారికి భక్తులు ఉన్నారన్న విషయం విదితమే. జాతీయ రహదారి పక్కగా ఉన్న మన దేవాలయం , ఆలయ ప్రాంగణంలో ఉన్న ఎత్తైన హనుమంతుడి విగ్రహం ఆ రహదారి గుండా ప్రయాణించే ఎందరో ప్రయాణికులకు , భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయని అయితే ఇటీవల ఆలయ పరిసరాల్లో జరుగుతున్న స్వల్ప నిర్మాణాలు , వీధి వ్యాపార కేంద్రాల వలన , ప్రత్యేక సందర్భాలలో వేసే బ్యానర్ల వలన ఆలయ ఆవరణ పూర్తిగా మూసివేయబడి భక్తుల దర్శనానికి బాగా ఇబ్బంది కలిగించుచున్నాయి. కావునా వాటిని తొలగించి పరిమిత సంఖ్యలో పరిమిత స్థలములోనే క్రవిక్రయ కేంద్రాల నిర్వహణ జరిగేలా చూడాలని కోరారు. సంగంబండ రోడ్డుకు వెళ్ళే మార్గములో లేదా ఆలయ ప్రాంగణంలో శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయము అనే ముఖద్వారము లేదా బోర్డు సూచిక ను ఏర్పాటు చేయాలనీ మక్తల్ వాసులందరి తరపున కోరుతున్నామని తెలిపారు. ఆలయ ఆవరణలో ప్రస్తుతం అన్య మతస్తుల పూజా సామాగ్రి,పువ్వుల దుకాణాల నిర్వహణ జరగడం కూడా భక్తుల మనోభావాలకు భంగం కలిగించేలా ఉన్నది. వాటిపై కూడా చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. శనివారం , అమావాస్య , పౌర్ణిమ వంటి ప్రత్యేక దినాల్లో ఆలయ సందర్శన చేసే భక్తుల సంఖ్య ఎక్కువ. ఆ సందర్భంలో వాహన పార్కింగ్ సమస్య వలన కూడా చాలమంది కుటుంబాలతో వచ్చే భక్తులు చిన్నారులు , సీనియర్ సిటిజన్స్ చాల సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వర్షాకాలంలో వచ్చే మురుగు నీటి సమస్య కూడా తీవ్ర ఇబ్బందిని కలుగచేస్తున్నదని ఆ విషయమై ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కార దిశగా ప్రయత్నం చేయాలని కోరుతున్నామని దయచేసి మక్తల్ పడమటి ఆంజనేయ స్వామి భక్త బృందం తరపున చేయు విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకుని వీలైనంత త్వరగా పై సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలని ఆలయ ప్రతిష్టను పవిత్రతను కాపాడాలని ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కర్ని కృష్ణమూర్తి ,మహేష్ సాగర్ , మంజునాథ్, భీమేష్, వంశీ,నాని ,వినయ్,ప్రదీప్, నరసింహ మరియు స్వామి భక్తులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశంపరీక్షకు సకాలంలో అన్ని ఏర్పాట్లు పూర్తి

- విద్యార్థులు సమయపాలన పాటిస్తూ సకాలంలో పరీక్షకు హాజరు కావాలి
- ఊట్కూర్ మండల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల




మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి): విద్యార్థుల జీవితాల్లో చక్కటి విద్యభ్యాసాన్ని పెంపొందించే కోణాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 2024-25 విద్యా సంవత్సరానికి గాను 5,6,7,8,9 తరగతులకు సంబంధించిన ప్రవేశాలకై దరఖాస్తు చేసుకున్నా విద్యార్థినీలకు ఆదివారం నిర్వహించ తలపెట్టిన ప్రవేశ పరీక్ష కు ఏర్పాట్లు అన్నియు సకాలంలో పూర్తి చేయడం జరిగిందని ఊటుకూరు మండల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఏ. మంజుల తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 23వ తేదీ ఆదివారం రోజు ఉట్కూర్ మండల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు సంబంధించిన 5,6,7,8,9 తరగతుల విద్యార్థినిలకు నిర్వహించే ప్రవేశపరీక్ష మక్తల్ పట్టణంలోని నారాయణపేటకు వెళ్లే క్రాస్ రోడ్ లో గల హెచ్డిఎఫ్సి బ్యాంక్ పక్కనే ఉన్నటువంటి గురుకుల పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఇట్టి పరీక్షకు సంబంధించి విద్యార్థినీలు ఉదయము 9:30 గంటలకల్లా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. ఉదయం 11 గంటల నుండి 1-00 గంట వరకు పరీక్షను నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థినిలు హాల్ టికెట్, ఆధార్ కార్డు తో పాటు పరీక్ష రాసేందుకై బ్లాకు లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్నును, ప్యాడును వెంట తీసుకొని రావాల్సిందిగా ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా తెలియజేశారు. పరీక్షా కేంద్రంలో ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబడవు అని చెప్పారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ విద్యార్థినీలను పరీక్షా సమయాని కంటే ముందే పరీక్ష కేంద్రానికి తీసుకువచ్చి విద్యార్థులు చక్కగా పరీక్షలు రాసేందుకై ప్రోత్సహించి సహకరించగలరని ప్రిన్సిపాల్ ఏ మంజుల విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

## రాబోయే వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలి: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్



గద్వాల ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి ప్రతినిధి):రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా జిల్లా వ్యాప్తంగా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు.శనివారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో మండలాల వారీగా త్రాగునీటి సరఫరా పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయితీలో,మున్సిపల్ పరిధిలో నీటి సరఫరాను మెరుగుపరిచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా నీటి కొరత ఏర్పడినట్లయితే, ఎంతక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి నిరంతరం త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.జిల్లాలో త్రాగునీటి సరఫరా ప్రభావితంగా కొనసాగేలా బల్క్ వాటర్ సప్లై, ఓహెచ్ఎస్ఆర్, సింగిల్ ఫేజ్ చేతిపంపులు, ప్రైవేట్ బోర్ వెల్స్, ట్యాంకర్లు వంటి అన్ని మార్గాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని ఆదేశించారు.అదనంగా వ్యవసాయ బోర్ వెల్స్‌ను కూడా బ్యాకప్ ప్రణాళికగా సిద్ధం చేయాలాని పేర్కొన్నారు. పీడబ్ల్యూఎస్ మోటార్లు,పైప్‌లైన్లు పూర్తిగా పరిశీలించి,15 రోజుల్లోగా అన్ని మరమ్మత్తులను పూర్తి చేయాలని ఆదేశించారు .త్రాగునీటి మొత్తం డిమాండ్,సరఫరా సమతుల్యం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. బల్క్ వాటర్ సప్లై పద్ధతిగా సాగేలా గ్రిడ్ ఇంజినీర్లు సమర్థంగా పనిచేయాలని ఆదేశించారు. ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు,ఏఈలు పరస్పర సమన్వయంతో నీటి సరఫరా వ్యవస్థను పర్యవేక్షించాలని సూచించారు. ప్రత్యేక అధికారులు గ్రామాలకు పర్యటనలు నిర్వహించి,నీటి వసతులు, మౌలిక సదుపాయాలు, నీటి నాణ్యత,శుద్ధి (క్లోరినేషన్), రిజిస్టర్లు పరిశీలించాలన్నారు. క్షేత్ర స్థాయిలో స్వయంగా గ్రామాల్లో పర్యటించి నీటి సరఫరా పరిస్థితిని పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, మిషన్ భగీరథ ఎస్.ఈ వెంకటరమణ, ఈఈ గ్రిడ్ పరమేశ్వరి, ఈ.ఈ ఇంట్రా శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, స్పెషల్ ఆఫీసర్లు, మిషన్ భగీరథ డీఈ,ఏఈలు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి మూసి ఉన్న ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడి రిమాండ్: సిఐ శివ శంకర్





నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 22:నారాయణపేట జిల్లా దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉల్లిగుండం గ్రామంలో చంద్రమోల్ల వెంకటప్ప అనే వ్యక్తి తేది:10.02.2025 నాడు మన్యంకొండ జాతర వెళ్ళగా 13.02.2025 నాడు తెల్లవారు జమున తిరిగి ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న వస్తువులు చిందరవందరుగా పడి ఉన్నాయని అంతేగాక ఇంట్లోని బీరువా తాళం పగులగొట్టి బీరువాలో ఉన్న మ్యాట్నీలు, ఒక బ్రాస్లెట్ మరియు చెవి దిద్దులు మూడు బంగారు వస్తువులు అందాజా ఒక తులం ఉంటాయని, ఒక లక్ష రూపాయలు డబ్బు పోయాయని వెంటనే దామరగిద్ద పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా దామరగిద్ద ఎస్సై రాజుగారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా 13.02.2025 నాడు అర్ధరాత్రి కుక్కలు బాగా మోరుగుతుండగా ఇంటి పక్కల తమ్ముడు వరుసైన చంద్రుల్ల గోవింద్ బయటికి వెళ్లి చూడగా ఎవరో మనుషులు అరుస్తున్న శబ్దాలు రాగా ఒక వ్యక్తి పరిగెత్తుకుంటూ వెళ్లడం జరిగిందని అయితే అరుస్తున్న వ్యక్తి చింతమల్ల నర్సమ్మ దగ్గరికి వెళ్లి అడగగా ఆమె టాయిలెట్ కోసం బయటకు రాగా గుర్తు తెలియని వ్యక్తి తన ఇంటి తలుపుల దగ్గరకు రావడం చూసానని అది చూసి అరవడంతో అతను పారిపోయాడని వెంటనే ఇంటి పక్కల వాళ్ళు మరియు మరికొందరు కలిసి వెళ్లి చూడగా ఆ గుర్తుతెలియని వ్యక్తి ఒక బైకు దగ్గరికి పరిగెత్తుకుంటూ వస్తున్నాడని అక్కడ అందర్నీ చూసి బైకు వదిలి ఆ వ్యక్తి పారిపోయాడని బైక్ నంబర్ %ఖూ 32నా% 7310 పల్సర్ బైక్ ఉంది ఆ నెంబర్ ఆధారంగా అడ్రెస్ వివరాలు తెలుసుకొని వెళ్లగా శ్రీను అనే వ్యక్తి తన దగ్గర వేరే ఊరికి వెళ్ళొస్తానని నా బైక్ తీసుకొని వెళ్ళాడు బైకు సంబంధించిన వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు నిందితుడి పేరు బైరం కొండ శ్రీను అలియాస్ శ్రీనివాసులు %ం/శీ% సాయప్ప వయసు 23 సంవత్సరాలు కూలి పని చేస్తుండేవారు, సిలర్ కోటె గ్రామం, సెడం తాలూకా, కలబుర్గి కర్ణాటక రాష్ట్రానికి చెందిన వ్యక్తి గా గుర్తించి అక్కడ వెళ్లి విచారించి నిందితుని పట్టుకొగా అతను ఇంతకుముందు కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం కేసులో రిమాండ్ చేయడం జరిగిందని అతను మళ్లీ దామరగిద్ద లోని ఉల్లి గుండం గ్రామంలో దొంగతనానికి పాల్పడడని, అతడు పాత నేరస్తుడుగా గుర్తించి అతని వద్ద నుండి మ్యాట్నీలు,గోల్డ్ చెవి కమ్మలు మొత్తం 5.9 గ్రామాల బంగారాన్ని, 60 వేల రూపాయలు రికవరీ చేసి నిందితుని ఈరోజు రిమాండ్ చేయడం జరిగిందని నారాయణపేట సీఐ శివ శంకర్ గారు తెలిపారు.కేసులో నిందితుని పట్టుకోవడంలో బాగా పనిచేసిన ఎస్ఐ రాజు, క్రైమ్ టీం రాము,ఆంజనేయులు, లింగమూర్తి లను సిఐ అభినందించడం జరిగింది.

## నకిలీ సర్టిఫికెట్ల ద్వారా ఉద్యోగంలో చేరి ఉద్యోగాలు చేస్తున్న నకిలీ ఉద్యోగులు

- తీగ లాగితే డొంక కదిలినట్టు ఒక్కొక్కరు వ్యవహారం బయటకి
- నకిలీ పత్రాల ద్వారా ఘరానా మోసం - ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిన డిఎస్పీ
- ఇలాంటివి వేరే రాష్ట్రాలు జరుగుతూ ఉండేది తెలంగాణ రాష్ట్రంలో జోగులాంబ గద్వాల జిల్లాలో కలకాలం



గద్వాల (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి22:జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో గద్వాల వ్యవసాయ శాఖలో నకిలీ ధ్రువపత్రాల పొంది ఉద్యోగాలు పొందిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కి తరలించిన గద్వాల డిఎస్పి మొగులయ్య వారి పోలీసు బృందం, డిఎస్పి తెలిపిన వివరాల ప్రకారం గత 2017సంవత్సరంలో మల్దకల్ మండల కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్నటువంటి నరేష్ కుమార్ నకిలీ ధ్రువపత్రాలతో ఉద్యోగంలో చేరిన తర్వాత తన ప్రవర్తనను బట్టి వ్యవహారం బయటపడింది వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్ ఫిర్యాదు మేరకు తీగ లాగితే డొంక కదిలన్నట్లు ఒక్కొక్కరు నకిలీ ధ్రువపత్రాలు పొందిన నిందితులు వెలుగులోకి వచ్చారు. అదే కోనములో పెరుమాల నాగరాజు ధ్రువపత్రాలు పొంది ఉండటం ఉద్యోగం లేకపోవడం మధ్యవర్తిగా ఉండే బాలకృష్ణ బయటపడటం అతను పరారీలో ఉండటంతో పూర్తి సమాచారం బయటకు రాలేదని త్వరలోనే పూర్తి సమాచారం వెల్లడిస్తామని డిఎస్పి మొగులయ్య మీడియా మీడియా ముందు తెలపడం జరిగింది. ఏఈఓ నరేష్ కుమార్,నాగరాజులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించగా ఒక్కొక్క ధ్రువపత్రనికి 90 వేల నుండి 1,20,000 వేల రూ.పెట్టి నిందితులు కొనుగోలు చేసినట్లు డి.ఎస్.పి మొగులయ్య మీడియా ముందు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ లోని, పరిదాపూర్, హాజీపూర్ యూనివర్సిటీ నుండి అగ్రికల్చర్ డిప్లమా పట్టాలు పొందినట్లు నిర్ధారణకు రావడం జరిగిందని విచారణ అనంతరం పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని మరియు ఇలాంటివి ఇంకా వేరే డిపార్ట్మెంట్లో ఉన్నట్లయితే అవన్నీ కూడా బయట తీసే ప్రయత్నాలు చేస్తామని గద్వాల డిఎస్పి మొగిలయ్య తెలిపారు.

## ఎస్ఎల్బీసీ సొరంగం వద్ద ప్రమాదం

ఎస్ఎల్బీసీ సొరంగం వద్ద ప్రమాదం
- మరమ్మత్తులు చేస్తుండగా కూలిన సొరంగం
- క్షతగాత్రులకు ఆసుపత్రికి తరలింపు
- కొనసాగుతున్న సహాయక చర్యలు
- ఘటన స్థలికి చేరుకున్న మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు
- సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశాలు
- సంఘటనకు సంబంధించి మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రులు







నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 22( ప్రజా జ్యోతి ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమల పెంట ఎస్ఎల్బిసి సొరంగం లోపల టిబిఎం టన్నల్ బోర్ మెషిన్ పనుల్లో భాగంగా శనివారం సొరంగం లోపల లీకేజీ మరమ్మత్తులు చేస్తుండగా మూడు మీటర్ల మేరా సొరంగం కూలిపోయిన సంఘటన చోటు చేసుకున్నది. విషయం తెలుసుకున్న భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, పర్యాటక శాఖ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎస్ ఎస్ఎల్బీసీ సొరంగం సంఘటన ప్రాంతానికి చేరుకొని, సందర్శించి ఉన్నత అధికారులతో ఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులను ఆస్పత్రి వద్ద పరామర్శించారు. ఎస్ఎల్బీసీ సొరంగం పనులు నిర్వహిస్తున్న జయప్రకాష్ కంపెనీ అధికారులతో చర్చించి, పూర్తి వివరాలను సేకరించారు, అనంతరం సొరంగంలో చిక్కుకున్న ఇంజనీర్లతో పాటు టీబీఎం మిషన్ ఆపరేటర్ వర్కర్లను వేగవంతంగా సహాయక చర్యలు చేపట్టి సురక్షితంగా బయటికి తీసుకొని రావాలని రెస్క్ టీం లకు మంత్రులు ఆదేశించారు. అనంతరం మీడియా సమావేశంలో మంత్రులు మాట్లాడుతూ ప్రపంచంలోనే 44 కిలోమీటర్ల మేర సొరంగం పనులు ఇక్కడ జరుగుతున్నాయని ఈ పనులను జయప్రకాష్ కంపెనీ వారితో పాటు వేరే కంపెనీ వాళ్ళు పనులు నిర్వహిస్తున్నారని మంత్రులు పేర్కొన్నారు. సొరంగం పనుల్లో భాగంగా లీకేజీ మరమ్మత్తులు చేస్తుండగా సొరంగం కూలిపోవడం దురదృష్టకరమని మంత్రులు ఆవేదన వ్యక్తపరుస్తూ దిగురాంధ్రకి లోనయ్యారు. సొరంగంలో చిక్కుకున్న వారికి సహాయక చర్యలు చేపట్టి సురక్షితంగా బయటకి తీసుకొని వస్తామని వారు వివరించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను వెల్లడిస్తామన్నారు. కాగా ఘటన స్థలం వద్ద సహాయక చర్యల గురించి ఆరా తీస్తూ ఘటన స్థలం వద్ద మంత్రులు పర్యవేక్షిస్తున్నారు. ఈ సహాయక చర్యలు జిల్లా కలెక్టర్ తో పాటు ఎస్పీ ఫైర్ సిబ్బంది ఉన్నతాధికారులు రెస్క్ టీం తదితరులు ఉన్నారు

## విజయవంతమైన కంటి వైద్య శిబిరం



గద్వాల ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి ప్రతినిధి):జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆవరణలో శనివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది.గద్వాల శుభకర హాస్పిటల్ వారిచే నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి డాక్టర్ రవికుమార్,డాక్టర్ లావణ్య కంటి రోగులను పరీక్షించారు.ఈ సందర్భంగా వందమంది కంటి రోగులను పరీక్షించి మందులు అందజేశారు.అంతకుముందు శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు వారికి స్వామివారి శేష వస్త్రం,చరిత్ర పుస్తకాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్టి శంకర్,బాబురావు,మధుసూదన్ రెడ్డి,చంద్రశేఖర రావు,పద్మా రెడ్డి,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బాదామి శ్రీనివాసులు,వ్యవస్థాపక అధ్యక్షులు మనసాని నాగరాజు, తాటికుంట వెంకటేష్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## రేనివాట్ల గ్రామ వ్యక్తి అదృశ్యం

- మద్దూర్ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి22:నారాయణపేట జిల్లా మద్దూరు మండలం రేనివాట్ల గ్రామానికి చెందిన సిరిగని రాములు



వయసు 50 సంవత్సరాలు గత నాలుగు రోజుల నుంచి మతిస్థిమితం సరిగలేక పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తూ తేదీ 20.2.2025 నాడు తెల్లవారుజామున నాలుగు గంటలకు ఇంటి నుంచి గట్టిగా అరుస్తూ బయటకి పరిగెత్తుకుని వెళ్లిపోయినాడు. తిరిగి ఇంటికి రాలేదు చుట్టుపక్కల బంధువుల దగ్గర వెతికిన ఆచూకీ లభించలేదు. సిరిగని రాములకు ఐదుగురు సంతానం కలరు. భార్య సిరిగని నర్సమ్మ యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.ఈ వ్యక్తి ఎవరికైనా కనిపిస్తే మద్దూరు పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## నిడ్జింత గ్రామ వ్యక్తి అదృశ్యం కేసు నమోదు



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి22: నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండల పరిదిలోని నిడ్జింత గ్రామానికి చెందిన కోట్ల హజ్జామియా 20 వ తేది గురువారం రోజు ఇంటి నుండి బయటకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. ఆయనకు గత నాలుగు సంవత్సరాల నుండి కొంచెం మతి స్థిమితం సరిగ్గా లేని కారణంగా ఇంటి నుండి బయటకు వెళ్లి పోయాడు. గత రెండు రోజుల నుండి తెలిసిన బందువుల దగ్గర,పరిసర గ్రామాల్లో వెతికినా ఆచూకి దొరకలేదని శనివారం మద్దూరు పోలీస్ స్టేషన్లో అదృశ్యమైన హజ్జమియా కుమారుడు షేక్ మహబూబ్ పాషా పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఆచూకీ కోసం దర్యాప్తు మొదలు పెడతామని మద్దూరు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

## జడ్చర్లలో అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారని జడ్చర్ల పురపాలక

### కమిషనర్ పై సిడిఎంఏ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కౌన్సిలర్



జడ్చర్ల : ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) జడ్చర్ల మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలు చేపట్టేందుకు పురపాలిక కమిషనర్ సహకరిస్తున్నారని ఈ అంశంపై అనేకమార్లు ఫిర్యాదు చేసిన కమిషనర్ స్పందించడం లేదని ఘటనపై విచారణ చేపట్టి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని కోరుతూ స్థానిక కౌన్సిలర్ ఆలూరి శశి కిరణ్ హైదరాబాద్ సిడిఎంఏ డైరెక్టర్ శ్రీనివాసులు కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శశికిరణ్ మాట్లాడుతూ జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో నిబంధనలు విరుద్ధంగా పనులు కొనసాగుతున్నాయని, వాటిపై దృష్టి కేంద్రీకరించాల్సిన కమిషనర్ బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారని, విధులు నిర్వహించడంలో పూర్తిగా విఫలం అయ్యారని ఉన్నతాధికారులు స్పందించి కమిషనర్ లక్ష్మారెడ్డి పై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సిడిఎంఏ డైరెక్టర్ శ్రీనివాసులుకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ ఫిర్యాదుతోనైనా ఉన్నతాధికారులు స్పందించి జడ్చర్లలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకొని మున్సిపాలిటీ ఆదాయానికి గండి పడకుండా చూడాలని ఆయన కోరారు.

## నితిన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాయపర్తి ,ఫిబ్రవరి 22,ప్రజా జ్యోతి:**
స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండలం, కొండూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిర్ర ఉపేంద్ర చిర్ర వెంకన్న చిన్న కుమారుడు చిర్ర నితిన్, అకస్మాత్తుగా నిన్న ఉదయం మరణించగా, శనివారం వారి పార్దివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించీ, కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్ మండల పార్టీ అధ్యక్షులు ఈదుల కంటి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి మండల ముఖ్య నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు గిరిగాని రాజు గ్రామ ముఖ్య నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాయపర్తి ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి.**
స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండలం, మైలారం గ్రామానికి చెందిన,కాంగ్రెస్ నాయకులు జక్కుల సారంగం అనారోగ్యంతో మరణించగా వారి పార్దివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించీ,కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆర్థిక సహాయం అంధిచిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మండల నాయకులు:-గబ్బట బాబు,ఉల్లంగుల నర్సయ్య, మందాటి సుదర్శన్ రేడ్డి,చిర్ర మల్లయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లారెడ్డి, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర శ్రీధర్, తాజా మాజీ సర్పంచ్ లేతకుల సుమతి యాదవ రెడ్డి,తుమ్మ భూపాల్ రెడ్డి, ఈదులకంటి మహిపాల్ రెడ్డి,పగిడిపల్లి భీమారెడ్డి, తాళ్ల మైబు రెడ్డి,సతీష్,చిర్ర రాములు, మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి



**మంగపేట, ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి ):**
మంగపేట మండల కేంద్రంలో టీచర్ ఏమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాజుపేట జడ్పి హెచ్ ఎస్ బ్రాహ్మణపల్లి హై స్కూల్లో ఉపాధ్యాయులని కలసి నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉమ్మడి టీచర్ ఏ మ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రావుల జానకి రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు రామిడీ సురేష్ పటేల్, బట్ట రాములు, బట్ట బాబురావు, గుండారపు రోహిత్ కుమార్ , కార్యదర్శులు నిడదవోలు శ్రీనివాస్, బొల్లికొండ సాంబయ్య, బీజేవైఎం ప్రచార కార్యదర్శి ఈర్ల మధుసూదన్, బూత్ అధ్యక్షులు, మూతి రవి,ఇస్లావత్ శివకుమార్ ,మినుగు తిరుపతి,ఎంబటి నవీన్ , ఎర్రావుల నరసమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బి.ఆర్.ఎస్ నాయకులు



**రాయపర్తి, ఫిబ్రవరి 22, ప్రజా జ్యోతి.**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో తాజా మాజీ ఎంపీటీసీ చిర్ర ఉపేంద్ర చిన్న కుమారుడు చిర్ర నితిన్ మరణించగా వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి *పూస మధు, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ నాయకులు గజవెల్లి ప్రసాద్, గబ్బేట కొమురయ్య, కొమ్ము రాజు, నేరెళ్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన ఏటూరు నాగారం బ్లడ్ డోనర్స్

**మంగపేట, ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి ):**
ఏటూరునాగారం గ్రామం కు చెందిన పండగ సునీల్ అనే యువకుడు తాడ్వాయి సమీపలో బైక్ పైన వస్తుండగా లారీ డికొట్టగా తలకు తీవ్రగాయం అవటం తో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ కు తరలించినరు. సునీల్ ఆర్థిక స్థోమత తెలుసుకున్న ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సయ్యద్ వహీద్ దాతల ద్వారా 47,000 రూపాయలు సేకరించిన్నారు. అట్టి రూపాయలు బ్లడ్ డోనర్స్ గౌరవసభ్యులు ఆనంద్ రావ్ వారి కుటుంబ సభ్యులకు అందించినారు. ఈ సందర్బంగా ఆనంద రావ్ మాట్లాడుతూ సునీల్ ఆరోగ్యం బాగుండాలని కోరుకున్నారు. అలాగే సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో బ్లడ్ డోనర్స్ సభ్యులు మహమ్మద్ మున్నా, ఎండీ సులేమాన్, సర్వ సాయి, ఎండీ రియాజ్, ప్రశాంత్, చాంద్, లకావత్ తదితరులు పాల్గొన్నారు.

# దర్గా తలనీలాలు మాయం.. చేసింది ఎంతమంది..?

- విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారా..?
- అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలోగ్గినట్టేనా..?
- అక్రమార్కుల పేర్లు బయట పెడతారా..?
- గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో స్పందించిన వరంగల్ జిల్లా కలెక్టర్
- లక్షల రూపాయలు దండుకున్న వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని..
- రెవల్యూ షనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ప్రభుత్వ డిమాండ్





పర్వతగిరి, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి)
వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ యాకూబ్ షావలి బాబా దర్గాలో భక్తులు సమర్పించిన తలనీలాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి టెండర్ లేకుండా అమ్ముకున్న, కొన్న వాళ్ళని గుర్తించి జిల్లా అధికారులు కేసు నమోదు చేసి వెంటనే వాళ్ళని అరెస్ట్ చేయవలసిందిగా రెవల్యూ షనరీ సోషలిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ప్రభుత్వ డిమాండ్ చేశారు. అన్నారం షరీఫ్ దర్గాలో తల నీలాలు మాయం చేసి దాదాపు 60 లక్షల రూపాయలు దం డుకున్న వారిని గుర్తించి వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు గ్రామస్తులు ఫిర్యాదు చేయ డంతో స్పందించిన వరంగల్ జిల్లా కలెక్టర్ వెంటనే జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి నీ విచారణ అధికారిగా నియమిం చినప్పటికీ ఇంత వరకు తలనీలాలు అమ్మినవారు కొన్న వారిని గుర్తించకుండా విచారణ పేరుతో కాలయాపన చేసే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేసారు. తలనీలాల కుంభకోణంపై విచారణ చేసినట్లయితే కుంభకోణానికి పాల్ప డిన వారిపై చట్టం ప్రకారం అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబం ధించిన జిల్లా అధికారులు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తల వగ్గకుండా అక్రమార్కుల పేర్లు బయట పెట్టాలన్నారు. దర్గాలో విధులు నిర్వహిస్తూ దళారులతో చేతులు కలిపి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి, తలనీలాల కుంభకోణంపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపించి అక్రమాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయకపోతే అన్ని ప్రజాసంఘాల, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా ఇట్టి విషయంపై ప్రజావాణిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని తెలిపాడు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బూట్లు సాక్సులు పంపిణీ



**నెక్కొండ ఫిబ్రవరి 22(ప్రజాజ్యోతి)**
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నెక్కొండ నందు ఈరోజు పాఠశాలలో చదువుతున్న 80 మంది విద్యార్థులకు నెక్కొండ ప్రాంత వాస్తవ్యులు చల్ల రఘోత్తంరెడ్డి బూట్లు మరియు సాక్సులు ఉచితంగా తమ సొంత నిధులను వెచ్చించి పంపిణీ చేయడం జరిగినది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంఈఓ రత్నమాల పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద మధ్యతరగతి విద్యార్థులకు యిటువంటి సౌకర్యాలను రఘోత్తంరెడ్డి గారు కల్పించడం అభినందనీయమని ఇలాంటి కార్యక్రమాలు మిగతా వారికి స్ఫూర్తిదాయకంగా ఉంటాయన్నారు చాలా మంది డబ్బులు కూడా పెట్టి పొదుపు చేయాలనుకుంటారు కానీ ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఖర్చు పెట్టడం సహజంగా కొంతమందికే సాధ్యమని కొని ఆడారు ఇలాంటి కార్యక్రమాలతో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నందున తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించే విధంగా కృషి చేయాలని అన్నారు అన్ని పాఠశాలల కంటే నెక్కొండ ప్రాథమిక పాఠశాల ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం రంగారావు మాట్లాడుతూ డబ్బుతో పాటు సమాజసేవ కార్యక్రమాలు నిర్వహించేవారు కొంతమంది మాత్రమే ఉంటారని వారిని ఆదర్శంగా తీసుకొని పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు .

ఈ కార్యక్రమంలో గోరంట్ల వెంకట నారాయణ వీరస్వామి చెన్నకేశవులు, కమలాకర్ రెడ్డి అల్లి యాదగిరి కృష్ణారావు సారంగపాణి పాఠశాల ఉపాధ్యాయులు బిక్షపతి భారతి మాలతి భద్రు రాజేందర్ కుమార్ ఐలయ్య వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాల సమస్యలు పరిష్కరించాలి



**రఘునాథపల్లి, ఫిబ్రవరి 22( ప్రజాజ్యోతి )**
రఘునాథపల్లి మండల కేంద్రంలో వెల్ది గ్రామంలో ఉన్న ఆదర్శ పాఠశాలలను ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాపురం మహేందర్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పొదల లవ కుమార్ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలల్లో ఉన్న సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు వెల్ది ఆదర్శ పాఠశాలలో ఉన్నటువంటి వాటర్ ప్యూరిఫై చెడిపోయి రెండు సంవత్సరాలు కావస్తున్న ఉన్నతాధికారులు పట్టించుకోవడంలో పూర్తిగా విఫలం చెందుతున్నారని మండిపడ్డారు ఎండలు మండిపడుతున్న విద్యార్థులకు త్రాగునీరు లేక అల్లాడుతున్నారని అన్నారు తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని అదేవిధంగా స్థానికంగా ఉన్న బాలికల హాస్టల్ లో అనేకమైన సమస్యలతో విద్యార్థులు సతమతం చెందుతున్నారని అన్నారు బాలికలకు పౌష్టిక ఆహారం అందించే విధంగా చూడాలని అన్నారు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తినడానికి డైనింగ్ హాల్ లేక పిల్లలు ఎండలో కూర్చొని తినవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు పాలకవర్గం చొరవ తీసుకొని తక్షణమే డైనింగ్ హాల్ మంజూరు చేయాలని అన్నారు పై సమస్యలన్నీ పరిష్కరించని యెడల స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు బాసకర్ల మనీత్ రాజ్, అఖిల,కౌశిక్ తదితరులు పాల్గొన్నారు

# తొర్రూరు సమస్యల పరిష్కారానికై దశలవారి పోరాటం

**తొర్రూరు ఆర్డీవో గణేష్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి**



**తొర్రూరు, ఫిబ్రవరి 22 ( ప్రజా జ్యోతి )**
తొర్రూరు ప్రాంత సమస్యల పరిష్కారానికి పాలకులు నిర్లక్ష్యం పై దశల వారి పోరాటాలను ఉదృతం చేస్తామని వామపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం తొర్రూర్ ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు.తొర్రూరు ప్రాంత సమస్యల పై వామపక్ష పార్టీల నాయకులు ధర్నాను ఉద్దేశించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూన్నా, సిపిఐ రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్ మాట్లాడుతూ, తొర్రూరులో మంజూరైన 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభిం చాలని, ఆస్పత్రి నిర్మాణాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పట్టణ కేంద్రంలో నిర్మించాలని, తొర్రూరు పట్టణంలో ప్రైవేటు భూమిని కొనటానికి నిధుల కొరత ఉం టే వామపక్ష పార్టీలు జోల పట్టుకుని నిధులు వసూలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు.దీనిలో ప్రజా ప్రతినిధులు కూడా పాల్గొనవచ్చని ఆహ్వానించారు. తొర్రూరు ప్రధాన రహదారిపై డ్రైనేజీని నిర్మాణాన్ని పూర్తి చేస్తూ కరెంటు పోల్స్ తొలగించాలని రోడ్డు నుండి డ్రైనేజీ వరకు సిసి రోడ్డు నిర్మించాలని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ పనులు జరగకపోవటం తో వాటి నిర్మాణానికి వచ్చిన నిధులు మురిగిపోతున్న, ప్రభుత్వం స్పందించకపోవడం సరి కాదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి ఇల్లు లేని వారికి నివాసాన్ని కల్పించాలని అన్నారు. డివిజన్ కేంద్రమైన తోరూరులో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్యంగా ఎస్ టి ఓ, ఫైర్ స్టేషన్,ఇరిగేషన్ ఆఫీస్ తో పాటు మినీ స్టేడియం, బాలికల హై స్కూల్, పాలిటెక్నిక్ కాలేజ్ లు తదితర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాన్ని చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు రైతులకు అంతర్గత రోడ్ల నిర్మా ణాన్ని వెంటనే చేపట్టాలని అన్నారు. ఆర్డీవోకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై స్పందించిన ఆర్డీవో మీ డిమాండ్ల ను జిల్లా కలెక్టర్ కు పంపిస్తా రని హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం తొర్రూర్ మండల కార్యదర్శి ఎండీ యాకుబ్, సిపిఐ తొర్రూర్ మండల బందు మహేందర్ , సిపిఐ మండల సహాయ కార్యదర్శి కిరణ్ , వీరన్న, జమ్మల శ్రీను, సోమిరెడ్డి, గుద్దేటి సాయి మల్లు, ఉమ్మగాని యాకయ్య, దొమ్మటి సోమయ్య వెంకట్ రెడ్డి, యాకన్న,తిమ్మిడి రవి, ధరావత్ యాకన్న, తాళ్ల వెంకటేశ్వర్లు, జితేందర్ రెడ్డి, వెంకన్న, మహేందర్ మురళి సంతోష్ నందీశ్వర్, సాయిలు, యాకయ్య, లక్ష్మయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతునే గెలిపించండి

- సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి..
- వరంగల్ - ఖమ్మం - నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఎంపీ డి కె.అరుణ



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 22, ప్రజా జ్యోతి.**
ప్రశ్నించే గొంతుకను గెలిపించండి అని ఎంపీ డీకే అరుణ కోరారు. వరంగల్ - ఖమ్మం - నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఎంపీ డి కె.అరుణ హన్మకొండలో పార్టీ అభ్యర్థి సరోత్తం రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు సాదర స్వాగతం పలికిన పార్టీ జిల్లా అధ్యక్షులు సంతోష్ రెడ్డి, మాజీ అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి, ఇతర జిల్లా ముఖ్య నేతలు జిల్లా పార్టీ కార్యాలయంలో ఎంపీ. డికె.అరుణ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ సర్కారు పనితీరుపై డికె.అరుణ సెటైర్లు వేశారు. నారాయణపేటలో నిన్నటి సిఎం వ్యాఖ్యలకు హన్మకొండలో డికె.అరుణ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.రేవంత్ పాలనకు.. మోడీ పాలనకు నక్కకు.. నాగలోకానికి ఉన్నంత తేడా ఉన్నది అని పేర్కొన్నారు.

**ప్రశ్నించే గొంతుకు ప్రాధాన్యత ఇవ్వండి.**
రాష్ట్రంలో 3 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ మూడు స్థానాల్లోనూ బీజేపీ అభ్యర్థులు గెలుస్తారన్న నమ్మకం ఉన్నది.ముఖ్యంగా వరంగల్ - ఖమ్మం - నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి సరోతం రెడ్డి గెలుపు ఖాయం అని తెలిపారు. హర్యానా , మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మొన్నటి ఢిల్లీలోని భంగపాటు తప్పలేదు.వరంగల్ జిల్లాలో 317 జీవో ప్రకారం చాలా మందికి న్యాయం జరగలేదు. ముఖ్యంగా 2003 డీఎస్సీ లో ఎంపికైన వారిలో ఎక్కువ మంది స్కూల్ అసిస్టెంట్ లు వరంగల్ లోనే ఉన్నారు. వారందరికీ ఓ పి ఎస్ జీవో అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వీళ్ళు అమలు చేయడం లేదని విమర్శించారు.మరి ఇంకెందుకు కాంగ్రెస్ పార్టీని ఉపాధ్యాయులు నమ్మాలి. ఇప్పటికయినా టీచర్ ఎమ్మెల్సీ ఓటర్లు, మేధావులు ఆలోచించి ఓటు వెయ్యాలని, ఉపాధ్యాయుల సమస్యలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉన్న నాయకుడు సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ టి.పి.సి.సి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి



**రాయపర్తి.ఫిబ్రవరి 22,ప్రజా జ్యోతి.**
స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయపర్తి మండలం, బందన పెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,గుగులోత్ రజిత-కిషన్ నాయకుల కుమారుడు అరుణ్ కుమార్-శిరీషల వివాహ వేడుకలో పాల్గొని,నూతన వధువు వరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ టీ.పీ.సీ.సీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, మండల ముఖ్య నాయకులు ఉల్లంగుల నర్సయ్య,రెంటల గోవర్ధన్ రెడ్డి,ఎండి నయీమ్,మునావత్ మోహన్ నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షుడు బాసాటీ కిషన్ రావు, మాజీ సర్పంచ్ *కోడగాని ఉమా- యాదగిరి,దేదావత్ రామా నాయక్ మాజీ సర్పంచ్ భూక్య లక్క,కందుకూరి కృష్ణ, కుసుంబాచారి, కౌడాగాని రమేష్ లెక్క బాబు తదితరులు,పాల్గొన్నారు.

## యూరియా కొరతలేదు.. రైతులు అధైర్యపడొద్దు

**తొర్రూరు, ఫిబ్రవరి 22 ( ప్రజా జ్యోతి )**



మండలంలో యూరియా కొరత లేదని.. రైతులు ఆందోళన చెందవద్దని తొర్రూరు వ్యవసాయ అధికారి ఎ.భాస్కర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన మేర యూరియాను అందిస్తామని, ఏ ఒక్క రైతు ఆందోళన చెం దవద్దని,రబీ సీజన్‌లో మండలంలో 3400 పైచిలుకు మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందించడం జరిగిందన్నారు. ప్రతిరోజు 60 నుంచి 80 టన్నుల యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని, రైతులు ఎటువంటి భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు.రైతులకు అవసరం మేర యూరియా ప్రతిరోజు అందిస్తామని తెలిపారు. రైతులు యూరియా గురించి అధైర్య పడవదని తెలిపారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి టాలెంట్ టెస్ట్

**విద్యార్థులు ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలి.**
**పరకాల ఎస్ఐ శివ కృష్ణ**



**పరకాల, ఫిబ్రవరి 22, ప్రజా జ్యోతి.**
విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని పరకాల ఎస్సై శివ కృష్ణ అన్నారు. ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి టాలెంట్ పరీక్ష శనివారం రోజున పట్టణ కేంద్రంలోని శారద, లిటిల్ ఫ్లవర్, చైతన్య, ఎస్ఆర్, డిజి బాలాజీ పాఠశాలలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల ఎస్ఐ శివకృష్ణ హాజరై పరీక్ష పేపర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి చదివి తల్లి దండ్రులకు, ఊరికి గొప్ప పేరు తీసుకురావాలన్నారు. అలాగే సమాజ సేవలో కూడా ముందుండాలన్నారు.ఈ కార్యక్రమంలో శారద హై స్కూల్ చైర్మన్ సత్యం, ఎస్ ఆర్ డి జి ప్రిన్సిపల్ విజయ శ్రీ,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్ , బొజ్జ హేమంత్, బొచ్చు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# టన్నెల్లో ఏడుగురు మిస్సింగ్..

-ప్రాణాలతో బయటపడ్డ మిగతా కార్మికులు

-ముగ్గురికి గాయాలు.. హైదరాబాద్ తరలింపు

-శ్రీశైలం సొరంగం ప్రమాదం వివరాలు వెల్లడించిన అధికారులు

నిడమానూరు, ఫిబ్రవరి 22(ప్రజాజ్యోతి): శ్రీశైలం ఎడమ గట్టు సొరంగం పైకప్పు కూలిన ఘటనలో ఏడుగురు కూలీల ఆచూకీ లభించలేదని అధికారులు ఇవాళ మధ్యాహ్నం ప్రకటించారు. దాదాపు 50 మందికి పైగా కార్మికులు సొరం గంలోకి వెళ్లగా.. ప్రమాదం అనంతరం ఏడుగురు మినహా మిగతా వారందరూ ప్రాణాలతో



బయటపడ్డా రని తెలిపారు. వారిలో ముగ్గురు మట్టిలో చిక్కుకోగా తోటి కార్మికులు రక్షించి బయటకు తీసుకువచ్చారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. సొరంగంలో చిక్కుకుపోయిన వారిలో పంజాబ్ కి చెందిన గురుబిత్ సింగ్, జమ్మూకాశ్మీర్ కి చెందిన సన్నిహిత సింగ్, యూపీకి చెందిన శ్రీనివాసులు, మనోజ్ రూపెన్, జార ఒడ్ కు చెందిన సందీప్, సంతోష్, జట్కా ఇరాన్ ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. గల్లంతైన వారి కోసం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. .కాగా మంత్రులు జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదంపై ఆరా తీశారు

## రాష్ట్ర ర్యాంకులు సాధించి సత్తా చాటిన జయ విద్యార్థులు

కోదాడ టౌన్, ఫిబ్రవరి 22 ( ప్రజా జ్యోతి): చుక్కా లక్ష్మీభాయ్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో రాష్ట్ర ర్యాంకుల ను జయ పాఠశాల




విద్యార్థులు సాధించి సత్తా చాటారు అని కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ అన్నారు. శనివారం పట్టణంలోని జయ పాఠశాలలో విద్యార్థులను అభినందిస్తూ మాట్లాడారు. ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య సతీమణి చుక్కా లక్ష్మీబాయమ్మ జ్ఞాపకార్థం నిర్వహించిన చుక్కా లక్ష్మీబాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో జయ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అన్ని తరగతులలో 1.4,6 ర్యాంకులతోపాటు 50 లోపు 20 ర్యాంకులు, 100 లోపు 45 ర్యాంకులు సాధించారు.5వ తరగతి నుండి స్టేట్ 1వ ర్యాంక్ పి కీర్తి,6వ తరగతి నుండి స్టేట్ 6వ ర్యాంక్ ఎస్కి జాహిద్,9వ తరగతి నుండి స్టేట్ 4వ ర్యాంక్ పి వికాస్,10వ తరగతి నుండి స్టేట్ 6వ ర్యాంక్ సిహెచ్ అక్షయ్ సాధించారు.ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను, సహకరించిన అధ్యాపకులను, ప్రోత్సహించిన తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు లు అభినందించారు.

## నిరంతరంగా విద్యుత్ సరఫరా: డిఈ భువనగిరి

భువనగిరి,ఫిబ్రవరి 22:(ప్రజాజ్యోతి) భువనగిరి పట్టణంలో నిరంతరంగా విద్యుత్ ఉంటుందని ప్రజలు అపోహలకు,గురి కావద్దని భువనగిరి పట్టణ విద్యుత్ డిఈ, తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యాదాద్రి జిల్లా వ్యాప్తంగా ఎలాంటి విద్యుత్ కోతలు లేవని తెలిపారు. ఎక్కడైనా విద్యుత్ సమస్యలు వస్తే ముందుగానే ప్రజలకు సమాచారం ఇచ్చి కరెంటును తీయడం జరుగుతుందని తెలిపారు.వేసవి కాలం,దృష్ట ముందస్తు చర్యలో భాగంగా ఓవర్ లోడ్ సమస్యలు ఉన్న,101 ట్రాన్స్ఫారం,గుర్తించి ఆ ప్రాంతాల్లో అదనంగా 95 ట్రాన్స్ఫారంఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఉన్న,33/11 కేవి,సబ్ స్టేషన్ల పరిధిలో అదనంగా రీ పవర్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశామని మరియు వ్యవసాయ బావుల దగ్గర నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. విద్యుత్ సరఫరా సమస్యలు ఏమైనా ఉంటే కంట్రోల్ రూమ్ నెంబర్ 9491065938 కి సంప్రదించగలరని కోరారు.



## ఘనంగా అంతర్జాతీయ కవలల దినోత్సవం

పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

కోదాడ టౌన్, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలోని కట్ట సాయి భవాని మెమోరియల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కవల పిల్లల అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థినీలకు పరీక్షా సామాగ్రి పంపిణీ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు చలిగంటి రామారావు, కొల్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రపంచ కవల పిల్లల దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఏడాది ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. మార్చి రెండవ తారీకు కూడా పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి 120 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేయబోతున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్ట సాయి భవాని మెమోరియల్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ స్వరూప రాణి, జయ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, కవల పిల్లల తల్లిదండ్రులు రామారావు, సత్యనారాయణ చారి, అహమద్, చంద్రకాంత్ స్వామి, సురేష్, గోపవరపు మహేష్, చల్లా నటరాజ్, శరత్ కుమార్ , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

భువనగిరి,ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలోని రాయగిరి,ఎక్స్ రోడ్ వద్ద టిబి ఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు,చింతల యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. వేడుకల్లో హాజరైన చింతల, చింతల యువసేన ఆధ్వర్యంలో క్రేన్ సహాయంతో ఏర్పాటు చేసిన భారీ గజమాల తో స్వాగతం పలికారు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి దర్శనం,కోసం రావడం జరుగుతుంది.అలాగే చింతల అభిమానులు, బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఘనంగా,ప్రతి సంవత్సరం నా యొక్క జన్మదిన జరుపు తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు గత 20 సంవత్సరాల నుండి ప్రజా జీవితంలో కొనసాగుతున్న పదవి,ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యలో కొనసాగు తున్నను,నన్ను నమ్ముకున్న కార్యకర్తలకు వెన్నంటే ఉండి నా యొక్క సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ మాజీ చైర్మన్ నోముల పరమేశ్వర రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య,బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు,ఓం ప్రకాష్, మాజీ జడ్పీటీసీ సందేల సుధాకర్,ఎంపీపీ కేశవపట్నం రమేష్,డాక్టర్ ర్యకల శ్రీనివాస్ చెన్న మహేష్,గదే శ్రీనివాస్ అంకర్ల మురళీ,చిందం మల్లికార్జున్, వెంకటేశ్,జడల యశీల్ గౌడ్,కస్తూరి పాండు,బోయిని పాండు,బతక అశోక్,ఎడ్ల భారత్ రెడ్డి, పాలెపటి రెడ్డి,కుతాడి సురేష్,వళ్ళపు విజయ్, దండబోఇన బాలరాజు గాజుల నవీన్,పల్లపు రాజు దోసపాటి





బొమ్మారపు సురేష్,మాజీ ఎంపీటీసీ సమల్ కొండల్ కంకణాలు మహేష్, మల్లెల నాగేందర్ బాబు,పోల ప్రవీణ్ ఆర్వింద్, సూర్వీ సంపత్ గౌడ్,చింతల యువసేన నాయకులు,సామ రాజేందర్ హరీష్ వరస మదు కవాడి నవీన్ అబ్దుల్ ఇర్ఫాన్, మోతే మనోహర్ నాగారం నరేష్,దాసరి పాండు సుధగని రాజు, తదితరులుపాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంకోసం ఈనెల 24న జర్నలిస్టుల నిరసన

-టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ పిలుపు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 22,( ప్రజాజ్యోతి ): జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్ తో ఈనెల 24న జిల్లా కలెక్టరేట్ల వద్ద జర్నలిస్టులు నిరసన తెలియజేస్తూ,కలెక్టర్ కు వినతి పత్రాలు అందజేయనున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఎండీ ఆయూబ్ అన్నారు .మిర్యాలగూడ లో స్థానికంగా శనివారం ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీ. వెంకన్న,మనోజ్ లతో పాటు ముఖ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24న కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమానికి జర్నలిస్టులంతా హాజరుకావాలని కోరారు. జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, పెన్షన్ స్కీం, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీల ఏర్పాటు, చిన్న,మధ్య తరహా పత్రికలకు ప్రభుత్వ గుర్తింపు, జర్నలిస్టుల ప్రత్యేక రక్షణ చట్టం తదితర డిమాండ్ల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో తీవ్ర నిర్లక్ష్యం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇంత వరకు ఏ ఒక్క సమస్యనూ పరిష్కరించ లేదని అన్నారు. జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వకుండా ప్రభుత్వం జీవో 239 సమీక్ష, సవరణ కమిటీ పేరుతో కాలయాపన చేస్తున్నదన్నారు. దీంతో జర్నలిస్టులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి రాగానే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలిస్తామని గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా ఈనెల ఫిబ్రవరి 25 నుంచి మార్చి 25వ తేదీ వరకు నెల రోజుల పాటు ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టనున్నట్లు



తెలిపారు. 24న జరిగే చలో కలెక్టరేట్ కు జిల్లా నుండి జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సీనియర్ నాయకులు ఖాజా హమీదోద్దీన్, రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకన్న, మనోజ్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు మహేష్, జిల్లా నాయకులు ఖాజానాజిమోద్దీన్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మంద సైదులు, జయరాజు, నక్క శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## డెక్కన్ సిమెంట్ లిమిటెడ్ వారిచే రివర్స్ ఆస్మాసిస్ నీటి శుద్ధి యంత్రాల ఏర్పాటు

పాలక వీడు, ఫిబ్రవరి 22)ప్రజా జ్యోతి ): సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలోని డెక్కన్ సిమెంట్ లిమిటెడ్ సంస్థ యజమాన్యం ఆధ్వర్యంలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ యన్, శ్రీనివాస రాజు, చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్, నాగమల్లేశ్వర రావు, పర్యవేక్షణలో, ప్రజా



ఆరోగ్య మౌలిక వసతుల రూపకల్పనలో భాగంగా మండలంలోని కొత్త తండా గ్రామంలో సుమారు 7 లక్షల వ్యయంతో, రివర్స్ ఆస్మాసిస్ నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామంలో డక్కన్ సిమెంట్స్ ఏర్పాటు చేసిన ఇట్టి వాటర్ ప్లాంట్ ద్వారా సురక్షిత మంచినీరు అందరికీ అందుబాటులో ఉంటుందని, దీనివల్ల ప్రజలు ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని పిల్లలు వృద్ధులు అనారోగ్యాల బారిన పడకుండా కాపాడుకోగలుగుతామని వివరిస్తూ, ఆరోగ్యంగా ఉండే పల్లెలు మాత్రమే దేశ అభివృద్ధికి దోహదపడతాయని తెలియజేశారు, ఇట్టి ప్రజా ప్రయోజిత కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు డక్కన్ సిమెంట్స్ కర్మాగార యజమాన్యానికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

మల్లేపల్లి, ఫిబ్రవరి 22, ( ప్రజా జ్యోతి): మండల పరిధిలోని గుంటిమడుగు గ్రామంలో నిర్వహించిన శ్రీ



వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, వారు మాట్లాడుతూ ఆ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలపై ఉండి,ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ



కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి,మాజి వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే

మల్లేపల్లి, ఫిబ్రవరి 22, (ప్రజా జ్యోతి): ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ (ఐ బి ఓ - ఐ ఐ టి )-(2024-2025) వాళ్లు నిర్వహించిన పరీక్షలో 7 వ తరగతి ఐఐటి విభాగానికి చెందిన మండల కేంద్రంలో ఉన్న శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కొండమల్లేపల్లి బ్రాంచ్ విద్యార్థి





అర్జున్ తేజ తండ్రి అంజన్ ప్రసాద్ రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించాడు. రాష్ట్రంలో మొదటి స్థానం సాధించిన సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ వారి నివాసంలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థి అర్జున్ తేజను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలిపారు.ఈ విధంగానే కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు, సమాజానికి, నియోజకవర్గానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొనిరావాలని సూచించారు. కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, కొండమల్లేపల్లి మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, శ్రీ కృష్ణవేణి పాఠశాల కరస్పాండెంట్ శ్రీ కట్ట వెంక రెడ్డి పాల్గొనడం జరిగింది.

# పేద విద్యార్థులకు బిగ్‌హెల్ప్..


హాలియా,ఫిబ్రవరి22(ప్రజా జ్యోతి) ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో పేద విద్యార్థుల సౌకర్యార్థం కోసం లయన్స్ క్లబ్ నల్లగొండ స్టార్స్ ఆధ్వర్యంలో లయన్ కీసరి యుగంధర్ రెడ్డి భారతి గార్ల ఆర్థిక సహాయంతో శనివారం ఇబ్రహీంపేట ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు 10 డేస్క్ బెంచీలను బహుకరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందిన వారు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో లయన్ సెక్రటరీ శివ శంకర్ రావు, సింహాద్రి,ట్రెజరర్ మురళీధర్ రెడ్డి, కోఆర్డినేటర్లు కట్ట అనంతరెడ్డి, మార్కెటింగ్ కోఆర్డినేటర్ అలుగుబిల్లి ఆదిరెడ్డి,జోన్ చైర్ పర్సన్ ఫక్కీర్ వెంకట్ రెడ్డి,మాజీ అధ్యక్షుడు కొండ శ్రీనివాస్,కీసరి శ్రీనివాస్ రెడ్డి,ఐతరాజు మోహన్ గుండ్ల అంజిరెడ్డి,తుమ్మల వెంకట్ రెడ్డి,జిన్నేపల్లి భాస్కర్ రెడ్డి,పాదం శ్రీరయ్య,నల్లబోతు వెంకటయ్య, అనుముల సాయి,రేఖ ఎల్లయ్య పేరూరు శ్రీనివాస్ నలబోతు




సోమయ్య,లింగాల ప్రభాకర్, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య

నిడమనూరు,ఫిబ్రవరి22(ప్రజాజ్యోతి): మహిళతో గొడవ కారణంగా మనస్థాపానికి గురై వ్యక్తి వేపచెట్టుకు ఉరి వేసుకొని మృతిచెందిన సంఘటన నిడమనూరు మండలంలోని కుంటిగోర్లగూడెంలో శనివారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికప్రజలు, కుటుంబ సభ్యులు,నిడమనూరు ఎస్ఐ గోపాల్ రావు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కుంటిగోర్ల గూడెం గ్రామానికి చెందిన కుంటిగోర్ల ఎల్లయ్య (60) గొర్రెల కాపరిగా జీవనం సాగిస్తున్నాడు. గ్రామంలోని మరికొందరు గొర్రెల కాపారులతో కలిసి వెంగన్నగూడెం గ్రామ శివారులో మేరెడ్డి వంశీ వర్ధన్ చెందిన పత్తి చేను గొర్రెలకు మేత కొసం కౌలుకు తీసుకొని గొర్రెలను మేపుకుంటున్నారు. ఇది ఇలా ఉంటే ఫిబ్రవరి 21 (శుక్రవారం ) కుంటిగోర్లగూడెంలో అదే గ్రామానికి చెందిన ఓ మహిళకు ఎల్లయ్యకు మధ్య తగువు జరిగింది. దీంతో మహిళ అకారణంగా బూతులు తిట్టడంతో మనస్థాపానికి గురై చెట్టుకు చీర ముక్కతో ఉరి వేసుకున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి కుమారుడు కుంటిగోర్ల శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపాల్ రావు తెలిపారు.



## ఘనంగా సరస్వతి విద్యాలయం వార్షికోత్సవ వేడుకలు

ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి) : ఆత్మకూర్ మండల కేంద్రంలో ని సరస్వతి విద్యాలయల వార్షికోత్సవ వేడుకలు




జేఏ స్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు పోరెడ్డి రంగయ్య మండల విద్యాధికారి కొత్త మహాదేవ రెడ్డి సీపీస్ ప్రధానోపాధ్యాయులు రాం దయాకర్ రెడ్డి పాల్గొని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య గౌడ్ కరస్పాండెంట్ తౌర్ర విష్ణు వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య అదేవిధంగా మండల నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ షిప్ కు మోతె మండల వాసి ఎంపిక

మోతె, ఫిబ్రవరి 22 ( ప్రజా జ్యోతి ): ఈనెల 22 నుంచి 26 వరకు జార ఒడ్ రాష్ట్రంలోని రాంచీలో జరిగే జాతీయ స్థాయి సీనియర్ పురుషుల హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ కు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సూర్యాపేట జిల్లా మోతె మండల ఎ రి ది. లో ని రాంపురం తండా గ్రామానికి చెందిన గుగులోత్ నరేష్ ఎంపికైనట్లు ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు,అభినందనలు తెలియ జేశారు.



## బీర్కూర్ మండల పరిషత్ కార్యాలయంలో సోషల్ ఆడిట్: పిడి వామన్ రావు



(ప్రజా జ్యోతి) ఆర్ సి బీర్కూర్ ఫిబ్రవరి 22 బీర్కుర్ మండల పరిషత్ కార్యాలయంలో, పిడి వామన్ రావు సోషల్ ఆడిట్ నిర్వహించారు. 2023,2024 సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పనులలో 2కొట్ల వరకు పనులు జరిగాయని అందులో భైరాపూర్ గ్రామపంచాయతీలో చిన్న చిన్న పొరపాట్లు జరిగాయని ఏపీఓ అక్మల్ తెలిపారు. అక్కడున్న ఎఫ్ ఏ ను సస్పెండ్ చేశారని, తరువాత టెక్నికల్ అసిస్టెంట్ పర్యవేక్షణలో పనులు జరిగాయని ఎక్కడకూడ ఎలాంటి పొరపాట్లు జరగలేదని, పీడీ హర్షం వ్యక్తం చేశారాన్నారు.పిడిని వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ , టెక్నికల్ అసిస్టెంట్ మస్టర్లలో కొలతలను బట్టి బిల్స్ చేసేటప్పుడు 4 వేల రూపాయలు తప్పులు జరిగినట్లు చెప్పారు,కొన్ని పత్రికలలో వచ్చినటువంటి వార్తలు, అవాస్తవమని అన్నారు.

## ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదంతో పూరిగుడిసె దగ్ధం

– సుమారు 8 లక్షల ఆస్తి నష్టం





నాగిరెడ్డి పేట్, ఫిబ్రవరి22(ప్రజాజ్యోతి): ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి నివాసపు పూరిగుడిసె దగ్ధమైన ఘటన శుక్రవారం రాత్రి మండలంలోని నాగిరెడ్డిపేట్ గ్రామంలో చోటు చేసుకుంది.నాగిరెడ్డిపేట్ గ్రామంలోని ఎస్సీ కాలానికి చెందిన పుల్ల మాణెమ్మ తన తోబుట్టువు పద్మతో కలిసి నివాసం ఉంటుంది.శుక్రవారం రాత్రి కలిసి భోజనం చేసి నిద్రించారు అర్ధరాత్రి 12 గంటల సమయంలో ప్రమాదవశాత్తు గుడిసెకు మంటలు అంటుకోవడంతో ఒక్కసారికి ఇంటి నుండి బయటకు వచ్చి కేకలు వేశారు.దింతో స్థానికులు అప్రమత్తమై మంటలార్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో ఎల్లారెడ్డి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు.వారు వచ్చి మంటలను ఆర్పారు.అప్పటికే ఇల్లు దగ్ధమై ఇంటి బీరువాలో ఉన్న రూ.6 లక్షల నగదు,ఒక తులం బంగారం,16 తులాల వెండి తో పాటు బియ్యం,పట్టాపాసు పుస్తకాలు,బట్టలు,సైకిల్, నిత్యావసర వస్తువులు కాలిపోయినట్లు బాధితురాలు తెలిపారు.సర్వం అగ్నికి ఆహుతి కావడంతో బాధితురాలు కట్టుబట్టలతో మిగిలింది.తమకు ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు బోరున విలపించారు.శనివారం డిప్యూటీ తహాశీల్దార్ రాజేశ్వర్ ఘటనాస్థలానికి చేరుకొని బాధితులకు అడిగి వివరాలు తెలుసుకొని పంచనామా నిర్వహించారు ప్రమాదం వల్ల సుమారు 8లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని తెలిపారు.

## అంతర్జాతీయ ఇంద్రజల దినోత్సవం సందర్బంగా విద్యార్థులకు పెన్నులను పంపిణీ చేసిన ఇంద్రాజలీకుడు



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 22. ఈ నెల ఫిబ్రవరి 23 రోజున అంతర్జాతీయ ఇంద్రజల దినోత్సవం సందర్భంగా కంచర్ల గ్రామానికి చెందిన ఇంద్రాజలీకుడు సంతోష్ శనివారం పెద్దమల్లారెడ్డి బాలుర, బాలికల హై స్కూల్ లో సుమారు 80 మంది 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 5వేల రూపాయల విలువగల పరీక్ష అట్టాలను, పెన్నులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో భిక్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ స్వామి, పెద్దమల్లారెడ్డి సుసైటీ చైర్మాన్ రాజగౌడ్, అశోక్, ప్రధానోపాధ్యాయురాలు మమతా, గెజిటెడ్ హెడమిస్ట్రెస్ ప్రసూనా దేవి, ఎన్సిసి ఫస్ట్ ఆఫీసర్ జి.అనిల్ కుమార్, ఉపాధ్యాయులు గంగనర్సయ్య. మహేష్. శ్రీధర్. యాదగిరి. నరసింహులు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ ఉపవాస దీక్షల నేపథ్యంలో ప్రభుత్వ పరంగా చేపట్టే సౌకర్యాలను ముందస్తు ఏర్పాట్లతో సమన్వయంతో చేపట్టాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 22. శనివారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఎస్పీ తో కలిసి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రంజాన్ మాసం ఉపవాస దీక్షలు మార్చి 2 నుండి ప్రారంభం సందర్భంగా త్రాగునీరు, శానిటేషన్, నిరంతర విద్యుత్ సరఫరా, వీధి లైట్లు, తదితర ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని, త్రాగు నీటి సమస్య తలెత్తకుండా నీటిని సరఫరా చేయాలని మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బోర్లు, పైప్ లైన్ మరమ్మతులు ఉంటే ముందస్తుగా చేపట్టాలని తెలిపారు. ప్రతీ సంవత్సరం చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అదనపు నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులకు తెలిపారు. నమాజ్ సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ ఎస్ఈ కి సూచించారు. రంజాన్ పండగ నేపథ్యంలో అదనంగా అవసరాల మేరకు పాల సరఫరాల అయ్యే విధంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వంటగ్యాస్ అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు చక్కెర అదనపు కోటా సరఫరా చేయాలని పౌర సరఫరాల అధికారులకు తెలిపారు. ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ, జిల్లాలోని మసీదుల వద్ద శాంతి భద్రతలను పోలీసు యంత్రాంగం పర్యవేక్షిస్తుందనీ తెలిపారు. పండుగ నేపథ్యంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉంటుందని తెలిపారు. సుహృత్ భావంతో పండుగను నిర్వహించుకోవాలని తెలిపారు. మత పెద్దలు మాట్లాడుతూ, తెల్లవారు జామున ప్రార్థన సమయానికి ముందే నీటి సరఫరా చేయాలనీ కోరారు. మసీదుల వద్ద షేడ్ నెట్ లను, వీడిలైట్ లను ఏర్పాటుచేయాలని కోరారు. పండుగ సామానులు కొనుగోలుకు రాత్రి వేళల్లో దుకాణాలు ఉండే విధంగా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు ఎస్పి చైతన్య రెడ్డి, అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ ప్రభాకర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి దేవేందర్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా కేంద్రంలో నకిలీ ఫోన్ బ్యాటరీలను విక్రయిస్తున్న పటేల్ మొబైల్ కంపెనీ

– గ్యారెంటీ అని చెబుతూ అమాయకులకు విక్రయిస్తున్న వైనం

– 400 విలువ చేసే బ్యాటరీ 800 లకు విక్రయం



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 22. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల రోడ్ల గల న్యూ పటేల్ మొబైల్ మల్టీ బ్రాండ్ సెంటర్ నిర్వాహకులు వారి వద్దకు మొబైల్ రిపేర్ చేయించుకోవడానికి వచ్చిన వారికి నకిలీ వస్తువులను అంటగడుతున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. గ్యారెటీ ఇస్తూ గ్యారెంటీ దానికి ఇవ్వలేదని దబాయిస్తూ పలువురు మొబైల్ రిపేర్ చేసుకున్న వ్యక్తులను బెదిరించినట్లు సమాచారం. ఓ వ్యక్తి వారి వద్ద ఎనిమిది వందలకు తన ఫోన్లో బ్యాటరీ వేయించుకోగా రెండు నెలలు కూడా పూర్తికాకముందే ఆ బ్యాటరీ ఉబ్బడంతో వారి వద్దకు వెళ్లగా మాకు సంబంధం లేదు. బ్యాటరీ మీద రాసింది మేము రాయలేదంటూ దుబాయించడం, మేము నీకు ఏమి చెప్పలేదు కావాలంటే మా వద్ద బోర్డు ఉన్నది చూసుకోండి అని చెప్పారని బాధితుడు శ్రీధర్ పేర్కొంటున్నారు. సదర్ బాధితులు ఆ దుకాణం వద్దకు వెళ్లి రాగానే ఆ బోర్డు ఏర్పాటు చేసినట్లు బాధితులు పేర్కొంటున్నారు. బ్యాటరీకి ప్రధానంగా రెండే సమస్యలు ఉంటాయి ఒకటి చార్జింగ్ నిల్వ ఉండకపోవడం, బ్యాటరీ ఉబ్బడం లాంటి ఈ రెండు సమస్యలు తప్ప మరో సమస్య ఆ బ్యాటరీ కి ఎలాంటిది బ్యాటరీ ఉండదు అది తెలిసి కూడా దానికి గ్యారెంటీ ఇస్తూ ఆ తర్వాత మాకు సంబంధం లేదని చెబుతూ వినియోగదారుల్ని బెదిరిస్తున్నట్లు సమాచారం. రెండు నెలలు పూర్తికాకముందే తన బ్యాటరీ ఉబిందని సంబంధిత పటేల్ మొబైల్ దుకాణం వద్దకు వెళ్లగా దాని నిర్వాహకులు ఉబ్బిన దానికి మాకు సంబంధం లేదని దురుసుగా ప్రవర్తించినట్లు సంబంధిత కొనుగోలుదారుడు పేర్కొంటున్నారు. ఈ షాపులపై పర్యవేక్షణ చేసే అధికారులు సరైన పద్ధతులు పర్యవేక్షణ చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.గ్యారెంటీ ఉంది అంటేనే 800 రూపాయలు పెట్టి కొనుగోలు చేశాను బ్యాటరీ కొనుగోలుదారు ( శ్రీధర్ )నా ఫోన్లో చార్జింగ్ ఆగడం లేదని పటేల్ మొబైల్ మల్టీ బ్రాండ్ సెంటర్ కు వెళ్లగా బ్యాటరీ చెడిపోయిందని కొత్త బ్యాటరీ వేసుకోవాలని సూచించారు. దీంతో గ్యారంటీ ఉందా అని అడగగా ఆరు నెలల గ్యారంటీ ఏమి జరిగినా మేము కొత్త బ్యాటరీ ఇస్తామని చెప్పారు. రెండు నెలలు కూడా పూర్తికాకముందే బ్యాటరీ ఉబ్బింది దానిపైన ఆరు నెలల గ్యారంటీ అని రాశారు. నేను వెళ్లగా ఉబ్బితే మాకు సంబంధం లేదు అన్నారు. నేను బ్యాటరీ చెడిపోయిన రోజు వెళ్లిన సమయంలో బోర్డు లేదు. నేను వెళ్లి బ్యాటరీ తీసుకొని వేరే బ్యాటరీ ఇవ్వాలని కోరగా అక్కడ బోర్డు ఉంది చూసుకోండి అంటూ బోర్డును చూపెడుతూ బెదిరించారు. నాకు జరిగినట్లుగా ఇంకొకళ్లకు జరగకూడదని నేను ప్రభుత్వ అధికారులను కోరుతున్నాను.

## 'ఆపద మిత్ర' వాలంటీర్లకు ముగిసిన మొదటి విడత శిక్షణ







నిజామాబాద్, ఫిబ్రవరి 22 : ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: విపత్తులు సంభవించిన సమయాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా ఆపద మిత్ర వాలంటీర్లకు అందిస్తున్న మొదటి విడత శిక్షణ శనివారం ముగిసింది. 300 మంది వాలంటీర్లను మూడు బ్యాచ్ లుగా విభజించి 19 రోజుల పాటు వివిధ శాఖల నిపుణులు, స్వచ్ఛంద సంస్థల ద్వారా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ప్రయోగాత్మక శిక్షణ అందించారు. మూడు బ్యాచ్ ల వాలంటీర్లు మొదటి దఫా శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని న్యాక్ భవనంలో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి వాలంటీర్లను అభినందించారు. మరో రెండు దఫాలుగా వీరికి శిక్షణ అందించి, సుశిక్షితులైన సైనికుల వలే తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందన్నారు. తొలి విడత శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న ఆపదమిత్ర వాలంటీర్లకు త్వరలోనే గుర్తింపు కార్డు, సర్టిఫికెట్ లను అందజేస్తామని అన్నారు. మిగితా రెండు దఫాల శిక్షణ కూడా పూర్తి చేసుకున్న వారికి ఐదు లక్షల ప్రమాద బీమా సదుపాయాన్ని వర్తింపజేస్తారని, సుమారు 10వేల రూపాయల విలువ చేసే విపత్తు నివారణ సహాయ ఉపకరణాలతో కూడిన కిట్ అందజేస్తారని తెలిపారు. విపత్తులు సంభవించిన సమయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఆస్తి, ప్రాణ నష్టాన్ని ఎలా నివారించాలి, అత్యవసర సమయాలలో ప్రాథమిక చికిత్స పద్ధతులు, సీ.పీ.ఆర్ చేసే విధానం, తదితర అంశాలపై ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు ఆయా శాఖల ఆధ్వర్యంలో విజయవంతంగా మొదటి దఫా శిక్షణ పూర్తి చేయడం జరిగిందన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వాలంటీర్లు నేర్చుకున్న అంశాలను గుర్తుంచుకుని, విపత్తులు వాటిల్లిన సమయాల్లో సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. కాగా, ఆపదమిత్ర వాలంటీర్ల శిక్షణ కార్యక్రమానికి సహకరించిన న్యాక్ అధికారులకు, శిక్షణ ఇచ్చిన సిబ్బందికి, ఏర్పాట్లు పర్యవేక్షించిన కలెక్టరేట్ సిబ్బందికి, తోడ్పాటును అందించిన అధికారులకు జిల్లా యంత్రాంగం తరపున అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ విపత్తుల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జక్రాన్పల్లిలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

– జ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కళాశాల ఆకస్మిక తనిఖీ







ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: ఫిబ్రవరి 22 : నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలతో కూడిన శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం జక్రాన్పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న వసతులను తనిఖీ చేశారు. ర్యాంప్, టాయిలెట్స్, విద్యుత్ సరఫరా, నీటి వసతి ఇత్యాది సదుపాయాలను పరిశీలించారు. ఈ నెల 27న పోలింగ్ ప్రక్రియ కొనసాగనున్న దృష్ట్యా పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రశాంత వాతావరణంలో సాఫీగా పోలింగ్ జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు వేర్వేరుగా పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయగా, వాటి క్రమసంఖ్య, ఇతర వివరాలు సక్రమంగా ఉన్నాయా లేవా అని పరిశీలించారు. పాఠశాలలోని కిచెన్, తరగతి గదులను తనిఖీ చేశారు. అంతకుముందు కలెక్టర్ ఆర్మూర్ మండలం మునిపల్లి లోని మహాత్మా జ్యోతిబాపూలే మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూం లను పరిశీలించి సదుపాయాలను గమనించారు. బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యత, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. కాగా, బియ్యం బస్తాలకు ట్యాగ్ లేకపోవడాన్ని గుర్తించిన కలెక్టర్, ఎంఎల్ఎస్ పాయింట్ల ద్వారా కేటాయించబడే ప్రతి రైస్ బ్యాగ్ కు తప్పనిసరిగా ట్యాగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లైస్ డీ.ఎం ను ఫోన్ ద్వారా ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ విద్యాలయాలకు నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేసేలా పర్యవేక్షణ జరపాలన్నారు. న్యూ డైట్ మెనూ పట్టికను పరిశీలించి, విద్యార్థినులకు మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బాన్సువాడ వాసి మృతి





(ప్రజా జ్యోతి) ఆర్ సి, ఫిబ్రవరి 22 బాన్సువాడ. హైదరాబాద్ ఉప్పల్ వద్ద శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనం అదుపు తప్పిన ప్రమాదంలో బాన్సువాడ వాసి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. పాత బాన్సువాడకు చెందిన నక్క సందీప్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండలం తహసిల్దార్ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్నాడు. ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్న సమయంలో వాహనం అదుపు తప్పి కింద పడిపోవడంతో తలకు గాయలై మృతి చెందాడు. ఈ వార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

## చోరీ కేసులో వ్యక్తికి రిమాండ్

– 50 తులాల వెండి స్వాధీనం చేసుకున్నా పోలీసులు




ఎల్లారెడ్డి ఫిబ్రవరి -22(ప్రజా జ్యోతి ) చోరీ కేసులో ఓ వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు. వివరాల్లోకి వెళితే ఎల్లారెడ్డి మండలంలోని దేవునిపల్లి అదేవిధంగా కొట్టాల గ్రామాల్లో గత సంవత్సరం డిసెంబర్ నెలలో పలు ఇండ్లలో తాళాలు పగలగొట్టి దొంగతనం చేసినరాని బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎల్లారెడ్డి పోలీసులు దర్యాప్తు ప్రారంభించి ఇట్టి దొంగతనానికి పాల్పడి జ్ఞాన్ సింగ్ మెదక్ వాసి మరో ఇద్దరు గుజరాత్ వ్యక్తులు కలిసి దొంగతనాలు పాల్పడ్డారని పోలీసులు గుర్తించారు. దర్యాప్తులో భాగంగా మొదటి నేరస్థుని జ్ఞాన్ సింగ్ ని పట్టుకొని విచారించగా నేరం అంగీకరించినాడని, ఇతని వద్ద నుంచి సుమారు 50 తులాల వెండి ఆభరణలు స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. అతనిపై కామారెడ్డి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు. ఈ కేసు దర్యాప్తుకు కృషి చేసిన ఎస్సై మహేష్ సహకరించిన పోలీస్ కానిస్టేబుళ్లు ఇద్రిస్, వెంకటరమణ, ప్రసాద్ లను పోలీస్ శాఖ అధికారులు అభినందించారు.

## త్రాగునీటి కొరకు నూతన పైప్ లైన్ ఏర్పాటు



నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి22(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని సాయినగర్ కాలనీలో శనివారం త్రాగు నీటి కొరకు నూతన పైపు లైన్ ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామీణ నీటి పారుదల శాఖ ఏఈ రాజ్ కుమార్ తెలిపారు.వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో కాలనీలో త్రాగు నీటి సమస్య రాకుండా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని 2 లక్షల రూపాయల ఎస్డీఎఫ్ నిధులతో నూతన త్రాగునీటి పైపు లైన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు .అలాగే ప్రజలకు త్రాగునీటి ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

## అత్తారింటికి వచ్చిన అల్లుడు అనుమానాస్పద స్థితిలో మృతి



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 22. అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం కామరెడ్డి సెగ్మెంట్ బిక్కనూరులో జరిగింది. శనివారం బంధువుల కథనం ప్రకారం మెదక్ జిల్లా గంగాపురానికి చెందిన శ్రీనివాస్ శుభకార్యం నిమిత్తం తన అత్తగారింటికి వచ్చాడు. శుక్రవారం అతిగా మద్యం సేవించి రాత్రి ఆరు బయట పడుకోవడంతో తెల్లవారుజామున భార్య సరిత వచ్చి నిద్ర లేపిన లేవలేదు. చుట్టు ప్రక్కల వారు వచ్చి చూడగా అప్పటికే మృతి చెందాడు.

# మహా శివరాత్రి జాతరకు ముస్తాబైన సంగమేశ్వర ఆలయం





జహీరాబాద్, ఫిబ్రవరి 22( ప్రజా జ్యోతి న్యూస్) దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి జాతర ఉత్సవాలకు ముస్తాబవుతున్న కేతకి ఆలయం. తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా ఝరాసంగం గ్రామంలో వెలసిన శ్రీ కేతకి సంగమేశ్వరస్వామి వారి చరిత్ర స్కంద పురాణంలో చెప్పబడియున్నది. బ్రహ్మసృష్టికార్యము పూర్తి చేసిన పిదప కేతకి వన (మొగిలి) ప్రాంతమున పరమేశ్వరునికై ద్యానింపగా బాణా లింగా కారుడైన శివుడు ప్రత్యక్షమై బ్రహ్మచే స్థాపించి కమండలము లోని జలముచే అభిషేకింపబడిన బ్రహ్మదేవుని కోరికచే ఈ కేతకి (మొగిలి) వన ప్రదేశంలో శాశ్వతంగా భక్తుల పూజలందుకొనుచు ఉండగలనని వరమును గ్రహించెను. కేతకి అను అప్సర శాప వియోచనముచే కేతకి వనం (మొగలివనం)గా వెలసి బాణా లింగాకారుడగు పరమశివుడు కేతకి పుష్పములచే నర్చించబడు చుండెను. కేతకి పుష్పములచే అర్చించు టచే కేతకి సంగమేశ్వరుడుగా స్థిర నామము ఏర్పడినది. అమృత గుండము - అష్టతీర్థములు పూర్వము ఈ స్థలమున మహాపురుషులు యజ్ఞం చేసినట్లుగా ఆర్యోక్తి, కృతయుగమున సూర్యవంశపు రాజు శ్రీ కుపేంధ్ర ఇపుడు కుప్పా నగర్ భూపాలుడు భయంకరమైన చర్మవ్యాది రోగ పీడితుడై దేశమందలి అన్ని పవిత్ర పుణ్య క్షేత్రములు దర్శించినప్పటికి ఏమాత్రము లాభంలేకపోయింది. చివరికి ఒకనాడు కేతకి వనమునకు వేట మార్గమున వచ్చి ఒక లేడిని చూసి తరుముతూ ఈ ప్రదేశమునకు వచ్చి నాడు. ఇంతలో రాజుగారికి దాహం వేసి నీటికై వెదుకుతుండగా ఝరాగుండము కనబడినది. రాజుగారు అందులోని నీరు త్రాగి కొంతసేపు సేదదీరి తిరిగి ఇంటి ముఖం పట్టినాడు. ఇంటికెళ్ళగానే భార్య చంద్రకళ ఏమి మీ చర్మరోగం ఎలా పోయిందని ప్రశ్నించింది. రాజుగారు తన వేట వృత్తాంతమును చెప్పినాడు. అటు పిమ్మట రాజు అచట బాణలింగ రూపుడగు శివునర్పించి ఆలయము వద్ద గుండము నిర్మాణము గావించెను. ఈ గుండమునకు అమృతగుండమనే పేరు. ఇందు నారాయణ, ధర్మ, ఋషి, వరుణ, సోమ, చంద్ర, దత్త, యమజలాలు అష్టతీర్థములుగా ప్రసిద్ధినొంది భక్తులను పునీతులుగా చేయుచున్నవి. కాశీ నుండి ఒక దార ఇందు కలిగియున్నదని పూర్వీకుల కథనం. దేశమున ఎచ్చటలేని ప్రత్యేకత ఈ అమృతగండము కలిగియున్నదని స్కంద పుణాణములో చెప్పబడినది. ఇచ్చట భక్తులు స్నానము చేయుటయే గాక గుండము ఖాళీ చేయించి అందలి ఋషి తీర్థము నందు పంచభక్ష పరమాన్నములతో నైవేద్య మిడిన అట్టి నైవేద్యము తిరిగి వెనక్కి రాకుండా దిరిలోకి వెళ్ళిపోయి కొన్ని గంటలకే మళ్ళీ గుండము పూర్తిగా నిండిపోవును. నిత్యపూజా కార్యక్రమ ములు నేడు 23 తేదీ ఆదివారం అంకురార్ల ఇము 24న సోమవారం స్వామివారికి రుద్రాభిషేకం. అమ్మవారికి కుంకుమార్చన, రాత్రి పల్లకి సేవ, భ జనలు.25వ తేదీ మంగళవారం స్వామి వారికి రుద్రాభిషేకము, అమ్మ వారికి కుంకుమార్చన, సా5-00గం.కు శేషవాహన సేవ, గ్రామ ఊరేగింపు, రాత్రి పల్లకీసేవ, భజనలు, తేదీ 26న బుధవారం మహాశివరాత్రి, అగ్నిప్రతిష్ట, గణపతి హోమము, స్వామి వారికి అభిషేకము, రాత్రి లింగోద్భవ సమయమున మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకము, ఋత్విక్కరణ, పల్లకీసేవ, భజనలు. 27వ తేదీ గురువారం స్వామి వారికి అభిషేకము, అమ్మవారికి కుంకు మార్చన, రుద్రస్వాహకార హోమము, నవగ్రహ శాంతి హోమము, సా 5-00గం నుండి నందివాహన సేవ, రాత్రి 12-00 గం.కు అగ్నిగుండము పూజ అగ్నిప్రతిష్ఠ. 28వ తేదీ శుక్రవారం ఉ 4-30 నికు అగ్నిగుండం, స్వామి, వారికి అభిషేకము, అమ్మవారికి కుంకుమార్చన, రుద్రస్వాహ కార హోమము, పూర్ణాహుతి, సా 5-30 ని.కు శ్రీ పార్వతీ సంగమేశ్వర స్వామి కళ్యాణోత్సవము, రాత్రి 10-30 గంకు స్వామి వారి విమాన రథోత్సవము, పల్లకి సేవ, భక్తులకు మనవి, స్వామివారి కళ్యాణోత్సవములో పాల్గొనగోరు భక్తులు (దంపతులు) రూ 2,100/- చెల్లించి స్వామి సేవలో తరించి, తీర్థప్రసాదములు శేషవస్త్రములు గైకొన గలరు. మార్చ్ 1న శనివారం స్వామి వారికి అభిషేకము, అమ్మ వారికి కుంకుమార్చన, పల్లకీసేవ, భజనలు, తేదీ మార్చ్ 2న ఆదివారం స్వామి వారికి అభిషేకము, అమ్మవారికి కుంకుమార్చన, రాత్రి పల్లకీసేవ, భజనలు, మార్చ్ 03 సోమవారం స్వామివారికి అభిషేకము, అమ్మవారికి కుంకుమార్చన, మరియు లక్షబిల్వార్చన, అన్నదానం, పల్లకీసేవ. గమనిక : (1) జాతర సందర్భమున సమాచార పౌర సంబంధాల శాఖ, సంగారెడ్డి వారిచే పాటలు, డ్రామా, చలనచిత్రప్రదర్శన కార్యక్రమములు జరుగగలవు.(2) సమయానుకూలముగా సంస్కృతిక కార్యక్రమములు ఏర్పాటు చేయబడును. (3) జహీరాబాద్ నుండి ఆర్టీసీ వారిచే ప్రత్యేక బస్సులు నడుపబడును. శ్రీ సంగమేశ్వర నిత్యాన్న దాన పథకము, సభ్యత్వ రుసుము అన్నం పరబ్రహ్మేత్ వ్యజారత్ అన్నమే పరబ్రహ్మమని తెలుసుకొనుము. అన్నదాన సమం నాస్తి దానములో అన్నదానము కంటే గొప్పదానము లేదని వేదములో చెప్పబడినది.(1) మహాపోషకలరూ. 1,00,000/- (2) రాజపోషకలు (3) ప్రత్యేక పోషకులు 51,000/-, 25,000/- (4) సాధారణ పోషకలు రూ.11,000/- భక్తులు చెల్లించే సభ్యత్వ రుసుము శాశ్వత ప్రాతిపదికన శాశ్వత నిధిగా బ్యాంకులో జమకట్టి దానిపై వడ్డీతో భక్తులు కోరిన రోజున స్వామి వారికి నివేదన జరిపించి, భక్తులకు వినియో గింపబడును. భక్తులు పేర గోత్రనామ ములతో ఉదయం వేళ యందు అభిషేకము జరిపంచబడును. దేవస్థాన మునందు గదుల సత్ర నిర్మాణము చేయదలచినాము. ఇట్టి కార్యక్రమములో సహకరించదలచిన దాతలు తమపేరు నమోదు చేసుకో గలరు. అర్చక బృందం, ఆలయ సిబ్బంది వి.శివరుద్రప్ప తెలిపారు.

## విద్యా వ్యవస్థ పూర్తిగా వ్యాపార ధోరణితో నడుస్తుంది

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుహాసిని**



**సిద్దిపేట(ప్రజాజ్యోతి:** విద్యావ్యవస్థ పూర్తిగా వ్యాపార ధోరణితో నడవడం తనను తీవ్రంగా కలిసి వేస్తుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎల్. సుహాసిని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలు మూడు పువ్వులు ఆరు కాయలుగా పూర్తిగా డబ్బు ప్రవాహంతో కొనసాగుతున్నాయన్నారు. 30 సంవత్సరాల తన అనుభవంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు సాదాసీదాగా కొనసాగేవి కానీ ఇప్పుడు రాజకీయ రంగు పూలుముకున్నాయని ఆరోపించారు. విద్యను కార్పొరేటీకరణ చేసిన సంస్థల అధినేతలు ఎమ్మెల్సీగా గెలిచి విద్యా వ్యవస్థను ఎలా కాపాడగలుగుతారని ప్రశ్నించారు. ఉపాధ్యాయులందరికీ నగదు రహిత చికిత్సలు, ఆరోగ్య రక్షణ కోసం ప్రత్యేక స్కీం ఉపాధ్యాయులకు అవసరం ఉందన్నారు. తనను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా గెలిపిస్తే ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తామన్నారు. పెట్టుబడిదారుల, కార్పొరేట్ సంస్థల అధినేత ప్రలోభాలకు గురికాకుండా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసే తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఉపాధ్యాయులందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు.

## విజేతలకు బహుమతి అందజేత



**కొల్చారం (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో సీజన్-01 టోర్నమెంట్ నిర్వహించగా ఫైనల్ మ్యాచ్లో రన్నర్ గా గెలుపొందిన విజేతలకు శనివారం నాడు పొత్తంశెట్టిపల్లి మాజీ ఎంపీటీసీ సాయిని భాగ్యలక్ష్మి సిద్దిరాములు మరియు బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు యాబన్నగారి రవితేజ రెడ్డి లు 10,000 రూపాయలు నగదు రన్నర్ టీం సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో రన్నర్ టీం సభ్యు లు యువకులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి కాఫీలను అందజేసిన మండల అధ్యక్షులు వెంకటేశం



**జహీరాబాద్, ఫిబ్రవరి 22( ప్రజా జ్యోతి న్యూస్ )** ఎల్ఓసి ని అందజేసిన బిఆర్ఎస్ నాయకులు శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు ఆదేశాల మేరకు శనివారము ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఝరాసంగం మండలం మాచునూర్ గ్రామానికి చెందిన ఎస్. ప్రకాష్ అనారోగ్యంతో భాదపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎమ్మెల్యే కృషి తో మంజూరైన 2 (రెండు) లక్షల రూపాయలు ఎల్ఓసి కాపీల ను వారి కుటుంబ సభ్యులకు అందజేసిన ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, యువ నాయకులు చిన్న రెడ్డి, రాజేందర్ రెడ్డి, ప్రమోద్, తదితరులు ఈ సంధర్బంగా ఎమ్మెల్యే, మండల పార్టీ అధ్యక్షులకు, నాయకులకు లబ్ధిదారుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియ జేశారు.

## పీచెరాగడి జెడ్ పిహెచ్ ఎస్ పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు

* సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సూరి కృష్ణ

**జహీరాబాద్, ఫిబ్రవరి 22( ప్రజా జ్యోతి న్యూస్)** మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో పీచెరాగడి జెడ్ పిహెచ్ ఎస్ పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ శ్రీ సూరి కృష్ణ గారు నిర్వహించి విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించి, సూచనలు చేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అల రించారు. న్యాయమూర్తి మరియు సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి చదువు తోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురుకాకుండా ఉండడానికి, ఒకవేళ సమస్యలువస్తే వాటిని అధిగమించడానికి చట్టాలు తొడ్పాడుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్, సమాచార హక్కు చట్టం, మోటారు వాహనాల చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనైల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియ జేసారు. విద్యార్థులందరూ చట్టాలను గౌరవించాలని సూచించారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలను కున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించ వచ్చని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది పాండురంగా రెడ్డి, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయు లు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## పట్టభద్రులంతా ఓటు హక్కును వినియో గించుకోవాలి

* కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి
* పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీదే విజయం
* కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా॥సిద్దం.ఉజ్వల్ రెడ్డి



**జహీరాబాద్, ఫిబ్రవరి 22( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణ కేంద్రంలోని సిద్ది హోటల్ లో నియోజకవర్గానికి సంబంధించిన పట్టభద్రులతో కలిసి ఎన్నికల ప్రచార సమావేశం నిర్వహించడం జరిగింది.పట్టభద్రుల ఎన్నికల ప్రచార సమావేశా నికి ముఖ్య అతిథితులుగా పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్, తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి హాజరయ్యారు. అలాగే మాజీమంత్రి వర్యులు చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా॥సిద్దం.ఉజ్వల్ రెడ్డి, మాజీ చైర్మన్ మహ్మద్.తన్వీర్, సిడిసి చైర్మన్ ముబీన్, నియోజకవర్గ ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, పి.నర్సింహారెడ్డి, రాంలింగా రెడ్డి, మక్సూద్, కండెం.నర్సింహులు, బ్లాక్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్ మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,గ్రాడ్యుయేట్ ఓటర్లు మరియు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా॥సిద్దం.ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ...ఈ నేల 27న జరగనున్న కరీంనగర్ - మెదక్ - ఆదిలాబాద్ - నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని డా॥సిద్ధం.ఉజ్వల్ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఉమ్మడి జిల్లాకు చెందిన స్థానికుడని అతనికి పట్టభద్రులంతా మద్దతు ఇచ్చి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపించాలని కోరారు. ఇతరులకు ఓటు వేసి తమ ఓటును వృధా చేసుకోవద్దని తెలి పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో గొప్ప సంక్షేమ పథకాలను అందజేసి రాష్ట్ర ప్రజలందరికీ తోడుగా ఉంటుందని రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఐదు వందలకే గ్యాస్ సిలిండర్, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి పథకాలను అమలు పరుస్తూ పేదలకు మేలు చేకూరుస్తుందని సిద్దం ఉజ్వల్ రెడ్డి తెలిపారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీరియల్ నంబర్ 2 లో గల అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి కి పట్టభద్రు లందరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అలాగే నరేందర్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా తెలిపారు.

## విద్యార్థినిపై కీచక టీచర్ లైంగిక వేధింపులు




**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** కొండపాక మండలం ఖమ్మంపల్లి గ్రామంలో విద్యార్థినీలతో అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయునిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు త్రీ టౌన్ సీఐ విద్యా సాగర్ తెలిపారు. ఖమ్మం పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జీవ శాస్త్ర ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న దేవయ్య పాఠశాలలోని తొమ్మిదో తరగతికి చెందిన విద్యార్థినిలతో అసభ్యంగా ప్రవర్తిస్తూ విద్యార్థినులను శారీరకంగా వేధిస్తున్నట్లు తెలిపారు. కొద్దిరోజుల క్రితం ఓ విద్యార్థినిని సైన్స్ ల్యాబ్ లోకి పిలిపించుకొని అసభ్యంగా ప్రవర్తించాడనీ ఈ విషయం బయట చెబితే పరీక్షల్లో ఫెయిల్ చేస్తానని బెదిరిస్తూ వారిపై పలుమార్లు ఇలా అగైత్యానికి పాల్పడ్డాడని తెలిపారు. ఉపాధ్యాయిని వేధింపులు భరించలేక విద్యార్థినిలు ప్రధానోపాధ్యాయుడికి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్పర్సన్ మమతకు ఫిర్యాదు చేశారు. వెంటనే ప్రధానోపాధ్యాయుడు జరిగిన విషయాన్ని డీఈఓ కు తెలుపుతూ సదరు ఉపాధ్యాయుడు పై ఫిర్యాదు చేశారనీ.. కాగా విషయం బయటకు రావడంతో విద్యార్థినిలు తల్లిదండ్రులు యువకులు శనివారం పెద్ద సంఖ్యలో పాఠశాలకు వచ్చి విద్యార్థునీలను శారీరకంగా మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్న ఉపాధ్యాయుడిపై చర్య తీసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్రీటౌన్ సిఐ విద్యాసాగర్ షీ టీం తో కలిసి వచ్చి పాఠశాలలో ఉపాధ్యాయుడు దేవయ్య విద్యార్థులతో ప్రవర్తించిన తీరుపై విచారణ జరిపారు. బాధిత విద్యార్థినిలు అందరూ జరిగిన విషయాన్ని పోలీసులకు తెలపడంతో తల్లిదండ్రులు ఉపాధ్యాయుడు దేవయ్య పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఉపాధ్యాయుడు దేవయ్య పుట్టినరోజు పార్టీల పేరిట విద్యార్థుల ఇళ్లల్లోకి తరచుగా వెళ్లడం, రాత్రి సమయాల్లో వారి ఇండ్లలోకి సైతం వెళ్లేవాడని స్థానికులు అంటున్నారు. కాగా మైనర్ బాలికలను వేధిస్తూ అసభ్య ప్రవర్తన తో వారిని భయభ్రాంతులకు గురిచేసిన ఉపాధ్యాయుడు దేవయ్య పై ఫోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## ముదురుతున్న ఎండలు..ఎండుతున్న వరి పైరులు

- పక్కన మల్లన్నసాగర్ ఉన్న ఫలితం శూన్యం
- బోరుబావుల్లో తగ్గిన భూగర్భజలాలు
- సాగు నీరు అందించాలని రైతుల విజ్ఞప్తి



**తొగుట ఫిబ్రవరి22 (ప్రజా జ్యోతి ):** పక్కనే మల్లన్నసాగర్ ఉన్న పంట పొలాలు ఎండిపోవట్టే అంటూ పాట పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎన్నో ఆశలతో యాసంగిలో వరి సాగు చేసిన రైతుల వరి పంటలు ప్రస్తుతం సాగునీరు అందక ఎండుముఖం పడుతున్నాయి. తొగుట మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సుమారు నాలుగు వేలకు పైగా యాసంగిలో వరి పంటను సాగు చేశారు. గతంలో ఎన్నాడు లేని విధంగా ఫిబ్రవరి నెలలో ఎండలు ముదరడం వల్ల గ్రామాల్లో బోరుబావులలో భూగర్భజలాలు తగ్గుముఖం పట్టాయి. గత ప్రభుత్వ హయాంలో మండలంలోని మల్లన్నసాగర్ ప్రాజెక్టు ను నిర్మించారు. మల్లన్నసాగర్ తో భూగర్భజలాలు పెరుగుతాయని ఆశలు పెంచుకున్న రైతుల ఆశలు ప్రస్తుతం యాడిశయాలుగా మారుతున్నాయి. పక్కన ప్రాజెక్టు ఉన్న వరి పంటలు ఎండిపోతున్నాయి. దీంతో పంట సాగుకు పెట్టిన పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంకట్రావ్ పేట, చందాపూర్, తొగుట, లింగారెడ్డి పల్లి, లింగాపూర్, ఘనపూర్ కాన్గల్ తదితర గ్రామాల్లో వరి పంటలు ఎండుముఖం పడుతున్నాయి. చెరువు కుంటలకు ప్రాజెక్టు కాల్వల ద్వారా కూడా నీరు సరఫరా చేయకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. వాగుకు దగ్గరగా ఉన్న పొలాలకు కొంతమేర సాగు నీరు సమస్య లేకున్నా దూరంలో ఉన్నా రైతుల పొలాలకు కష్టంగా మారింది. చెరువు, కుంటలో కూడా నీరు తగ్గుతుంది. సంబంధిత అధికారులు స్పందించి కాల్వల ద్వారా చెరువు, కుంటలు నింపి సాగు నీరు అందిం



చాలని మండల రైతులు కోరుతున్నారు.

## నేడు కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ కు పూర్తి ఏర్పాట్లు

**ప్రిన్సిపాల్ సత్యకుమారి**



**కొల్చారం ( ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఈనెల 23 (ఆదివారం) కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు చేసినట్లు ప్రిన్సిపాల్ సత్యకుమారి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 5 నుంచి 9 వ తరగతి వరకు ప్రవేశాలకు 680 మందికి పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్ష ప్యాడ్ , హాల్ టిక్కెట్ , బ్లూ లేదా బ్లాక్ పెన్, ఆధార్ కార్డు, పాసీ పోటీ సైజ్ ఫోటోతో ఉదయం 9 గంటల వరకు సెంటర్ కు హాజరు కావాలని ప్రిన్సిపాల్ కొరారు.

## లింగంపేట మాజీ సర్పంచ్కు సతీ వియోగం



**తొగుట ఫిబ్రవరి22 (ప్రజా జ్యోతి ) :** మండలంలోని లింగంపేట మాజీ సర్పంచ్ గొడుగు అంజయ్య సతీమణి కనకమ్మ అనారోగ్యం తొ బాధపడుతూ శుక్రవారం రాత్రి మరణించారు. ఆమె కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యం తొ బాధపడుతుంది. విషయం తెలుసుకున్న మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఆమె పార్థీవ దేహానికి నివాళులు అర్పించి ప్రగాఢ సంతాపం ప్రకటించారు. అంజయ్య గారిని పరామర్శించారు. పరామర్శించిన వారిలో మండల మాజీ పార్టీ అధ్యక్షులు చిలువేరి మల్లారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు అభిద్ హుస్సేన్, నాయకులు మంగ నర్సింలు, యాదగిరి, గొడుగు ఐలయ్య, బండారు స్వామి గౌడ్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు

**చేర్యాల ప్రజాజ్యోతి:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ముస్త్యాల గ్రామానికి చెందిన ఎన్ ఆర్ ఐ ప్రతాపరెడ్డి ఆయన సతీమణి బాలామణి తో కలిసి కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో పిల్లల ఉపాధి కోసం కంప్యూటర్ శిక్షణ ఎంతగానో ఉపకరిస్తుందని తెలిపారు. అదే సందర్భంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే ప్రణీత మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు ఉపాధి నిర్మాణానికి అలాగే కంప్యూటర్లో స్కిల్స్ మరియు అధనాతన కోర్సులు నేర్చుకోవడానికి ఈ సహాయం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆనందం వ్యక్తపరిచారు. కంప్యూటర్ విభాగానికి 4,62,000 రూపాయలు కళాశాలకి బహుకరించడం జరిగింది.మరియు కళాశాలకి గ్రంథాలయం నిర్మించుటకై 1,00,000 రూపాయలు. ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ విషయంపై కళాశాల అధ్యాపక బృందం మరియువిద్యార్థులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్త్యాల మాజీ సర్పంచ్ పి.ఎల్లారెడ్డి ,కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్‌లో ఫుడ్ ఫెస్ట్



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి : వచ్చిన మొత్తాన్ని ఎస్ పి ఆర్ చిల్డ్రన్ వెల్ఫేర్ ఫండలో జమ చేసి ,దీని ద్వారా అవసరం లో ఉన్న ఎంతో మంది చిన్నారులకు సహాయ పడగలమని తెలియ జేసిన.... శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ ఛైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి జరిగిన ఫుడ్ ఫెస్ట్‌ని జయప్రదం చేసినందుకు మీ అందరికీ మా హృదయపూర్వక కృతజ్ఞతలు. అంతేకాకుండా ఈ కార్యక్రమం ద్వారా భావి వ్యవస్థాపకులను తయారుచేయడం లో శ్రీ ఎస్ పి ఆర్ పాఠశాల యాజమాన్యం సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తుందని ఛైర్మన్ శ్రీ సొంటి రెడ్డి పున్నా రెడ్డి అన్నారు. అంతే కాకుండా ఈ కార్యక్రమం ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఈ రోజు ప్రారంభించిన చిల్డ్రన్ వెల్ఫేర్ ఫండ్‌లో జమ చేసి, దీని ద్వారా అవసరం లో ఉన్న ఎంతో మంది చిన్నారులకు సహాయపడగలమని సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మీ వంతు కృషి సహాయ సహకారాలు అందించిన మా ప్రియతమ తల్లిదండ్రులకు మా హృదయ పూర్వక ధన్యవాదా.

## టీసీసీ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్‌కు యునెస్కో ఘన సన్మానం



ముషీరాబాద్, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) : 40 సం.లుగా సమాజ సేవలో చేస్తున్న సేవలో ఉన్న డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ను నేటి యువత విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని సమాజాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని అంతర్జా అంతర్జాతీయ సంస్థ యునెస్కో క్లబ్స్ ఇన్ సౌత్ ఇండియా రీజినల్ కో-ఆర్డినేటర్ రామనాథం పరమేశ్వరరావు అన్నారు. ఈ మేరకు శనివారం పరమేశ్వర ఆధ్వర్యంలో డా.రాజ్ నారాయణ ముదిరాజ్ ఇటీవల యూనివర్సిటీ ఆఫ్ నాట్ ఎక్సెస్ అమెరికా నుండి అవార్డు పొందిన సందర్భంగా ఆయనను అభినందించారు. గత నాలుగు శతాబ్దాలుగా పర్యావరణ పరిరక్షణ, శాంతి, మతసామరస్యం, పొగాకు వ్యతిరేకం, ధూమపానం, మాదక ద్రవ్యాలపై జాగృతి వివరాలు, గుండె, క్షయ, కిడ్నీ, క్యాన్సర్ వంటి వ్యాధులపై అవగాహన ఉచిత శిబిరాలతో పాటు విద్యార్థి యువజన సంక్షేమ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్నందుకు సన్మానించామని అన్నారు. డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ప్రస్తుతం తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులుగా, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ సేవలందిస్తూ, కేంద్ర మంత్రులు, రాష్ట్ర ముఖ్యమంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులచే ఎన్నో అవార్డులు అందుకున్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్
- మున్సిపల్ కమీషనర్ వినతి పత్రం అందజేసిన కార్మికులు



చేవెళ్ల ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి) : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. శనివారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ... మున్సిపల్ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని కోరారు. గుర్తింపు కార్డులు, యూనిఫార్మ్స్,సబ్బులు, నూనెలు, గ్లౌజులు,షూస్ ఈఎస్ఐ, పిఎఫ్,ప్రమాద బీమా తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కమిషనర్ అందజేశామన్నారు. కమిషనర్ స్పందిస్తూ.. కార్మికులకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పరిధిలోని వార్డుల కార్మికులు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- బిజెపి నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి



చేవెళ్ల ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి): గ్రామాల ప్రజలు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిజెపి నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి అన్నారు. సందర్భంగా వైభవ్ రెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ... టి ఎక్స్ ఆస్పత్రి బంజారాహిల్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. 23 వ తేదీన చేవెళ్ల మండల పరిధిలోని ఉరెళ్ళ అనుబంధ గ్రామం మొండివాగు గ్రామపంచాయతీ వద్ద మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరంలో బీపీ టెస్ట్, ఈసీజీ, షుగర్ టెస్ట్, దంత పరీక్షలు, కంటి పరీక్షలు, ఉచితంగా కళ్ళజోళ్ళు మందులు అందజేస్తామని తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పాడుపడ్డ బావిని సొంత నిధులతో శుభ్రం చేయించిన దాత్రినాత్ గౌడ్




శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) : ప్రస్తుత హఫీజ్ పేట్ డివిజన్ లోని జనప్రియ నగర్ లో ఉన్నగతంలో మామిడిబావిగా చాలా ప్రసిద్ధి గాంచినది. దీనికి హఫీజ్ పేట్ గ్రామ స్థానికుల పూర్వి కులు నిర్మిం చడం జరిగింది..కేవలం హఫీజ్ పేట్ కే కాకుండా చుట్టుప్రక్కల ఉన్న గ్రామ ప్రజల త్రాగునీరు ఇతర గృహ అవసరాలకు ఎంతగానో ఉపయోగపడింది.. అయితే కాలక్రమేణా చుట్టుపక్కల అపార్ట్మెంట్లు నిర్మించి జనాభా పెరిగిపోవడం, బోర్లు వేయించడంతో దాదాపు 20 సంవత్సరాల నుండి ఈ బావిలోని నీటిని వాడుకోవడం మానేశారు... అందువల్ల ఆ బావిలో చెత్త చెదారం వేయడంతో నీరంతా మురుగు నీరుగా మారి, పిచ్చి మొక్కలు పెరిగి చాలా అధ్వాన్నంగా తయారయ్యింది.. అయితే ఈ మధ్య కొంతమంది స్థానికులు దీనిని శుద్ధి చేస్తే మన అవసరాలకు పనికివస్తుందని గుర్తించి స్థానిక హఫీజ్ పేట్ యువ నాయకులు నిమ్మల దాత్రినాథ్ గౌడ్ ని కలిసి ఈ బావి గురించి తెలియజేసి వీలైనంత త్వరగా ఈ బావిలోని చెత్తను తొలగించి, నీటిని శుభ్రం చేపించే ఏర్పాట్లు చేయవలసిందిగా కోరారు... దానికి దాత్రినాథ్ వెంటనే స్పందించి తన స్వంత నిధులు వెచ్చించి త్వరిత్తగాతిన పనులను పూర్తిచేసారు.

## సికింద్రాబాద్‌లోని ఇరిసెట్‌లో మొట్టమొదటి జాతీయ రైల్వే చర్మవ్యాధి నిపుణుల సమావేశం-2025











భారతీయ రైల్వే ఆరోగ్య సేవలలో మొట్టమొదటి జాతీయ రైల్వే చర్మవ్యాధి నిపుణుల సమావేశం ఈరోజు అంటే ఫిబ్రవరి 22, 2025న సికింద్రాబాద్‌లోని ఇండియన్ రైల్వేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీరింగ్ అండ్ టెలికమ్యూనికేషన్స్ (ఇరిసెట్) ఆడిటోరియంలో ప్రారంభమైంది. న్యూఢిల్లీలోని రైల్వే బోర్డు డైరెక్టర్ జనరల్ (రైల్వే హెల్త్ సర్వీసెస్) డాక్టర్ మాన్ సింగ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సదస్సును అధికారికంగా ప్రారంభించారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ ( పి సి ఎం డి ), దక్షిణ మధ్య రైల్వే %ఇ% రైల్ డెర్మ్ కాన్ - 2025 చీఫ్ పాట్రన్ డాక్టర్ నిర్మలా రాజారామ్మ్ లాలాగూడ లోని సెంట్రల్ రైల్వే హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ మరియు రైల్ డెర్మ్ కాన్ అధ్యక్షుడు డాక్టర్ ఐ . శివ నాగ ప్రసాద్ కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఒక ఈ మైలురాయి ..దేశవ్యాప్తంగా వివిధ జోనల్ రైల్వేలు %ఇ% డివిజన్లకు చెందిన వంద మందికి పైగా చర్మవ్యాధి నిపుణులు మరియు వైద్య నిపుణులను ఒకచోట చేర్చి, భారతీయ రైల్వే ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో చర్మవ్యాధి సంరక్షణలో పురోగతిని చర్చించింది. రైల్ డెర్మ్ కాన్ - 2025 నిర్వాహక కమిటీ సభ్యులు, చైర్మన్ మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎన్. రమేష్మ్ శాస్త్రీయ కార్యదర్శి డాక్టర్ రాజా నరసింహారావ్మ్ ఆర్థిక కార్యదర్శి డాక్టర్ నారాయణస్వామ్మి చీఫ్ స్టాఫ్ సర్జన్- %రి%సెంట్రల్ హాస్పిటల్, లల్లగూడ %ఇ% ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు డాక్టర్ ఎన్.వి.బి.కె సాయ్మ్ చీఫ్ స్టాఫ్ సర్జన్-%॥%//సెంట్రల్ హాస్పిటల్, లల్లగూడ %ఇ% ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు డాక్టర్ కృష్ణవేణి ఎన్మ్ చీఫ్ హెల్త్ డైరెక్టర్/ దక్షిణ మధ్య రైల్వే %ఇ% ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు డాక్టర్ హెచ్.కె. చలగేరి మరియు చీఫ్ కన్సల్టెంట్ డెర్మటాలజిస్ట్ డాక్టర్ పద్మ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ మాన్ సింగ్ మాట్లాడుతూ, భారతీయ రైల్వేలలోని అన్ని చర్మవ్యాధి నిపుణులు చర్మవ్యాధిపై చర్చించడానికి మరియు జ్ఞానాన్ని నవీకరించడానికి ఒకచోట చేరే అవకాశం లభించినందున ఇది భారతీయ రైల్వేలలో ఒక ముఖ్యమైన మైలురాయి అని అన్నారు. రైల్వే ఉద్యోగుల్లో ఎక్కువ మంది తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో పనిచేస్తారని, కాలుష్యం, చెడు వాతావరణానికి గురవుతారని, కాబట్టి నాణ్యమైన వైద్య చికిత్స అందించడానికి వారి ఆరోగ్యంపై దృష్టి పెట్టడం మన ప్రధాన కర్తవ్యమని, దీని కోసం ఈ రకమైన సమావేశాలు వైద్య నిపుణులకు సహాయపడతాయని ఆయన పేర్కొన్నారు. ఆధునిక జీవనశైలిలో చర్మవ్యాధి మాత్రమే కాకుండా, కాస్మోటాలజీ కూడా ముఖ్యమైనదని ఆయన పేర్కొన్నారు. లాలాగూడ లోని సెంట్రల్ హాస్పిటల్ డెర్మటాలజీ విభాగం అత్యాధునిక రోగ నిర్ధారణ మరియు అధునాతన చికిత్సా సౌకర్యాలను కలిగి ఉందని మరియు ఇది భారతీయ రైల్వేలలో అధునాతన బోధనా సౌకర్యాలను కలిగి ఉన్న ఉత్తమ ఆసుపత్రి అని ఆయన ప్రశంసించారు. హెల్త్ డైరెక్టరేట్, రైల్వే బోర్డు అన్ని జోన్లలో ఆరోగ్య సౌకర్యాల పెంపుదల కోసం ఎల్లప్పుడూ ఎదురుచూస్తుందని డిజి పేర్కొన్నారు. డెర్మటాలజీతో సహా వైద్య విభాగాన్ని బలోపేతం చేయడానికి తాజా వైద్య పరికరాలు మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రతిపాదనలు చేయాలని, ఇది పోస్ట్ గ్రాడ్యుయేట్/ డిఎన్‌బి విద్యార్థులకు వైద్య విద్యను అందించడానికి సహాయప డుతుందని ఆయన అన్ని ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్లకు తెలియజేశారు. భారతీయ రైల్వే అంతటా 10 ఆసుపత్రులను ఏర్పాటు చేసే ప్రక్రియలో రైల్వే బోర్డు ఉందని, సెంట్రల్ హాస్పిటల్ లాలాగూడతో సహా పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్స్టిట్యూట్‌ను స్థాపించడానికి కేటాయించబడిందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రసంగించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్, మొట్టమొదటి జాతీయ చర్మవ్యాధి నిపుణుల సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ మరియు బృందాన్ని అభినందించారు. ఈ రెండు రోజుల సమావేశం ఇండియన్ రైల్వే హెల్త్ సర్వీసెస్‌లో చర్మసంబంధమైన ఆరోగ్య సంరక్షణను మరింత మెరుగుపరచడానికి మరియు రైల్వే వైద్య నిపుణుల మధ్య సహకారాన్ని ప్రోత్సహించడానికి సహాయపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఇంద్రియాలలో ఒకటిగా ఉండటం వల్ల మన దైనందిన జీవితంలో చర్మాన్ని రక్షించడం చాలా ముఖ్యం, కాబట్టి అందరూ దానిని జాగ్రత్తగా చూసుకోవాలి అని ఆయన అన్నారు. సెంట్రల్ హాస్పిటల్‌లోని మా చర్మవ్యాధి విభాగం కార్పొరేట్ ఆసుపత్రులతో సమానంగా అధునాతన మరియు అత్యాధునిక సౌకర్యాలతో అమర్చబడి ఉండటంతో ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులకు ముందస్తు వైద్య సంరక్షణ అందించడంలో భారతీయ రైల్వేలు ముందంజలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు, దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ ( పి సి ఎం డి ) డాక్టర్ నిర్మలా రాజారామ్ స్వాగతోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా వైద్య విద్య అనేది జ్ఞానాన్ని సంపాదించడానికి మరియు రైల్వే రోగులకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో చికిత్స చేయడానికి నిరంతర ప్రక్రియ అని ఆమె పేర్కొన్నారు. రైల్వే హాస్పిటల్, లాల్లగూడ చర్మ విభాగం నిపుణులైన వైద్యుల బృందం మరియు అధునాతన చికిత్స సౌకర్యాలతో కూడిన భారతీయ రైల్వేలలో అతిపెద్ద చర్మవ్యాధి విభాగంలో ఒకటి అని కూడా ఆమె పేర్కొన్నారు. రైల్ డెర్మ్ కాన్ - 2025 చైర్మన్ మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎన్. రమేష్ పరిచయ ప్రసంగం చేశారు. ఈ సదస్సును నిర్వహించడం ద్వారా తన 30 ఏళ్ల కలలను నెరవేర్చుకున్నందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. లాల్లగూడలోని సిహెచ్‌లో అందుబాటులో ఉన్న చికిత్సా సౌకర్యాలు మరియు అధ్యాపకుల గురించి ఆయన వివరించారు. సిహెచ్/లాల్లగూడలో అధునాతన చర్మవ్యాధి మరియు సౌందర్య చికిత్స పొందాలని రైల్వే లబ్ధిదారులకు ఆయన తెలియజేశారు. డెర్మటాలజీ విభాగం/సిహెచ్/లాల్లగూడ పాఠశాల పిల్లలలో మరియు జైళ్లలో చర్మ ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. డాక్టర్ ఐ. శివ నాగ ప్రసాద్ ప్రసంగిస్తూ.. చర్మ ఆరోగ్యం సంపూర్ణ ఆరోగ్యం అని, మానవుని రూపం సమాజంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, కాబట్టి చర్మాన్ని రక్షించడం కూడా చాలా ముఖ్యమని, ఇది ప్రతి వ్యక్తికి తగిన గుర్తింపును ఇస్తుందని అన్నారు. కొంతమంది చర్మ సంబంధిత వ్యాధుల కారణంగా నిరాశకు గురవుతారని మరియు దానిని సరైన రీతిలో సకాలంలో నిర్వహించాలని, లేకుంటే చెడు పరిణామాలను ఎదుర్కోవలసి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ నారాయణ స్వామి కృతజ్ఞతలు తెలిపారు. రైల్-డెర్మ్ కాన్ఫరెన్స్ 2025 ఫిబ్రవరి 22 మరియు 23 తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించబడుతోంది.

ఈ కాన్ఫరెన్సును జరైల్వే డెర్మటాలజిస్టులు, వెనేరియాలజిస్టులు మరియు లేప్రాలాజిస్టుల సంఘం ( ఆర్ఏడివిఎల్ )జ నిర్వహిస్తోంది. ఈ సదస్సుల్లో వివిధ శాస్త్రీయ సెషన్లు ఉంటాయి, వీటిని జడిఎన్‌బి/డివిఎల్, జజసెంట్రల్ హాస్పిటల్/లల్లగూడాజ వద్ద ఉన్న ప్రముఖ బోధనా బృందం రూపొందించింది. ఈ సెషన్లు, జరైల్వే ఉద్యోగులు మరియు ప్రయాణికుల కోసం డెర్మటాలజీలో నూతన పరిణామాలు, పరిశోధన ప్రదర్శనలు, నిపుణుల చర్చలు మరియు విజ్ఞాన పంచాయితీలు నిర్వహించబడి, జజఇండియన్ రైల్వేలుజ మరియు జప్రధాన స్థానిక డెర్మటాలజిస్టులు, కాస్మటాలజీ నిపుణులుజ పాల్గొంటారు. ఈ శాస్త్రీయ సెషన్లు డెర్మటాలజీ యొక్క వివిధ అంశాలను, వాటిలో నిర్ణయం, చికిత్స, వృత్తి సంబంధిత చర్మ ఆరోగ్య సవాళ్లు, సంక్రమణ నివారణ, నియంత్రణ మరియు పునరావాసం , అలాగే లేప్రోసీ, శిరోజకమం, విటిలిగో, హెచ్ఐవి/ఏయిడ్‌లు, గోకిలా వ్యాధులు వంటి దీర్ఘకాలిక వ్యాధులతో సంబంధిత సామాజిక ఒత్తిడిని పోరాడే మార్గాలు వంటి అంశాలను కవర్ చేస్తాయి.

## ఇంజనీరింగ్ విద్యార్థులు నైపుణ్యంతో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలి




అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) : పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ తార కన్వెన్షన్ హాల్లో శనివారం నాడు అవంతి గ్రూప్ విద్యాసంస్థ నాలుగు కళాశాలకు చెందిన విద్యార్థులతో సమన్వై హెచ్ ఆర్ కాంక్లేవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఐటి భువనేశ్వరి మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజ్ కుమార్ విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు కార్పొరేట్ ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఎలాంటి అవకాశాలు ఉంటాయో వాటికోసం విద్యార్థులు ఎలాంటి శిక్షణ తీసుకొని ముందుకు వెళ్లాలి అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇంజనీరింగ్ పూర్తి చేసి జీవితంలో స్థిరపడేందుకు మంచి ఉద్యోగం అవసరమని, ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు కనీస అవగాహన లేకపోవడంతో మంచిఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోలేక పోతున్నారని అందుకు కావలసిన అన్ని అవకాశాలను విద్యార్థులు ఉపయోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ఇంకుబేషన్ సెంటర్ సలహాదారులు ప్రొఫెసర్ హరినారాయణ, టిసిఎస్ హెచ్ జనరల్ మేనేజర్ శ్రీకాంత్,సూరగ్రూప్ సెయింట్ ఇన్ఫోటెక్ సీనియర్ మేనేజర్ శ్రీమతి సోనియా శ్రీకాంత్, ఇన్ఫోసిస్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్, విప్రో సంస్థ గ్లోబల్ కాంపిటెన్సీ హెడ్ జి పవన్,వర్క్ స్టాఫ్ డైరెక్టర్ ప్రతాప్, టెక్ మహేంద్ర ట్రైనింగ్ అధిపతి శ్రీ సిద్ధిక్ అహ్మద్, బయోలాజికల్ ఈ లిమిటెడ్ సీనియర్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, అవంతి గ్రూపు కళాశాలల డైరెక్టర్ డాక్టర్ జయప్రద, అవంతి నాలుగు కళాశాల ప్రిన్సిపాల్,అవంతి గ్రూప్ క్యాంపస్ ఇంచార్జి బోసు బాబు, అవంతి గ్రూప్ కళాశాల పిఆర్‌ఓ శ్రీనివాస్,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## గోకుల్ ప్లాట్స్‌లో సిసి రోడ్లను పరిశీలించిన పిఎసి ఛైర్మన్ గాంధీ



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి): మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీలో రూ. 48.50 లక్షల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన పిఎసి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసీ ఛైర్మన్ గాంధీ మాట్లాడుతూ...శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పిఏసి ఛైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా మాదాపూర్ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ శనివారం గోకుల్ ప్లాట్స్ కాలనీ లో 48 లక్షల 50 వేల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించుకోవడం చాల సంతోషకరం విషయం అని, గోకుల్ ప్లాట్స్ కాలనీ దశ దిశ ను మార్చామని, పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశామని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను పూర్తి చేస్తామని, కాలనీ లో జరుగుతున్న రోడ్డు పనులను స్వయంగా అక్కడే ఉండి నాణ్యత ప్రమాణాలను పరిశీలించడం జరిగినది అని పిఏసి ఛైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా మాదాపూర్ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని పిఏసి ఛైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పీఏసీ ఛైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని ఎమ్మెల్యే గాంధీ చెప్పడం జరిగినది. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పిఏసి ఛైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సాంబశివరావు, గుమ్మడి శ్రీనివాస్, సాంబయ్య, పూర్ణ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కలిసిన ప్రజలు



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు పలు శుభకార్యాల వేడుకల్లో, జాతర మహోత్సవ మరియు శివరాత్రి ఉత్సవాల కార్యక్రమాలలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## కూన అంతయ్య గౌడ్, శోభారాణిల 54వ వివాహ వార్షికోత్సవం

పాల్గొన్న కూన శ్రీనివాస్ గౌడ్



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి) : చిత్తారమ్మ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ అంతయ్య గౌడ్,శోభారాణిల 54వ వివాహవార్షికోత్సవంలో జకెకెఎమ్ ట్రస్ట్ చైర్మన్ & కంటెస్టెంట్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు..అనంతరం కూన శ్రీనివాస్ గౌడ్ ఆ పుణ్యదంపతులకు 54వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో ప్రభు గౌడ్, నర్సింహా, బాలరాజ్, విజయ్ కుమార్, మహేందర్, నర్సింగరావు, అశోక్, హరి, వంశీ పాటు తదితరులు పాల్గొన్నారు..

## హరిహర క్షేత్ర దేవాలయ ప్రథమ మహోత్సవం

కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ 10వ వార్డు గండిమైసమ్మలోని ఈరోజు హరహర క్షేత్ర దేవాలయం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆలయ వార్షిక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, బౌరంపేట పీఏసీఎస్ ఛైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, మహేందర్ యాదవ్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, ఆకుల బాబు, మరియు స్థానిక నాయకులు, అలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వర్ణ పోచమ్మ ఎల్లమ్మ మల్లన్న దేవాలయ ప్రారంభోత్సవం




ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 22 ప్రతినిధి : శ్రీ స్వర్ణ పోచమ్మ ఎల్లమ్మ మల్లన్న దేవాలయ ప్రారంభోత్సవం 23 ఫిబ్రవరి ఉదయం 7 గంటల 55 నిమిషాలకు సుముహూర్తాన ప్రారంభం కానున్నదని ఆలయ చైర్మన్ కప్పెర కృష్ణారావు వైస్ చైర్మన్ సుందరగిరి విజయ్ కుమార్ మాట్లాడుతూ సరూర్నగర్ చెరుకు తోట కాలనీలో పోచమ్మ బస్తి వద్ద నిర్మించబడుతున్న ఈ ఆలయం ఎంతో ప్రతిష్టాత్మకమైనదని కోరిన కోరికలు నెరవేరుతాయని దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా వారు అన్నారు దేశం సుభిక్షంగా ఉండాలని సకల పంటలు పండి అందరూ సుఖశాంతులతో ఉండాలని ఆ ముక్కోటి దేవతలను శరణు వేడుతూ అంతా మంచి జరగాలని ఈ సందర్భంగా అన్నారు

## సమగ్ర కులగణన సర్వేలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

- తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ మెంబర్ బాలలక్ష్మి




కీసర/ఫిబ్రవరి/22(ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కులగణన సర్వేలో మిగిలి పోయిన కుటుంబాల వారికి ప్రభుత్వం మరో అవకాశం కల్పించినందున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క కుటుంబం వినియోగించుకోవాలని శనివారం నాగారం మున్సిపాలిటీ లో ఎన్యూమరేటర్స్ తో నిర్వహించిన సమావేశంలో బిసి కమిషన్ మెంబర్ బాలాలక్ష్మి కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదట తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే చేపట్టిందని ఇంకా కొన్ని కుటుంబాలు సర్వేలో మిగిలిపోయినందున బిసి కమిషన్ తరపున కూడా వారికి అవగాహన కల్పించి పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు, అన్ని కుల సంఘాలు పాల్గొని సర్వే పూర్తి చేయుటకు పర్యటిస్తున్నట్లు తెలియచేసారు.

సమావేశం అనంతరం నాగారం మున్సిపాలిటీ పరిధి లోని వెంకటరెడ్డి నగర్ కాలనీ లో సర్వేలో వివరాలు ఇవ్వటానికి నిరాకరించిన కుటుంబం ఇంటికి వెళ్లి సర్వేపై వారికి ఉన్న అనుమానాలు వివరించి వారి నుండి సర్వే వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్ ,మేడ్చల్ %ఈప్పొఇం% , మాజీ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, సూర్వి శ్రీనివాస్ గౌడ్, అన్నామ్రాజు సురేష్ ఎన్యుమరేటర్స్ పాల్గొన్నారు.

## తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పుల్ల కార్తీక్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల్ టౌన్,ఫిబ్రవరి 22, (ప్రజాజ్యోతి).
జగిత్యాల జిల్లా కేంద్రానికి వచ్చిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పుల్ల కార్తీక్ ని





పోలీస్ గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. వీరితో పాటు జగిత్యాల ఆర్డీవో మధు సుదన్ కూడా ఉన్నారు.

## పటిష్టమైన ప్రణాళికతో, ప్రశాంత వాతావరణంలో జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ చేయాలి

### ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం అధికారులు, సిబ్బందిఎన్నికలకు సిద్ధంగా ఉండాలి. : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల క్రైమ్ ఫిబ్రవరి22,(ప్రజాజ్యోతి).
ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి భద్రతాపరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో డిఎస్పి లు, సిఐ లు పోలింగ్ రోజు,పోలింగ్ ముగిసిన తరువాత భద్రతాపరంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ ముందు, ఎలక్షన్ రోజు,ఎలక్షన్ తర్వాత, తీసుకోవలసిన చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను సందర్శించి నిఘా ఉంచాలని అన్నారు.ఎన్నికల సమయంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకం అని పోలింగ్ ప్రక్రియ సజావుగా,నిష్పక్షపాతంగా సాగేందుకు వారు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అదికారులను ఎస్పి ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద శాంతి భద్రతలను కాపాడడం,ఎన్నికల నియమావళి పాటించబడేలా చూడడం,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నిరోధించడం వంటి బాధ్యతలు పోలీస్ అధికారులపై ఉంటుందని అన్నారు.అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలతో పోలిస్తే శాసన మండలి ఎన్నికల ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందని, ఇతర శాఖలతో సమన్వయంతో చేసుకుంటూ విధులు నిర్వర్తించాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ, పట్టభద్రుల పోలింగ్ కి సంబందించి 71 పోలింగ్ కేంద్రలో 36,423 మంది ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకుంటారని పోలింగ్ ప్రక్రియ మొదలైనప్పటి నుండి పూర్తి అయేంత వరకు పోలీస్ అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



పోలింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్స్ లను పటిష్టమైన ఎస్కార్ట్ తో స్ట్రాంగ్ రూమ్ లకు తరలించవలసి ఉంటుందని అన్నారు.జిల్లా ప్రజలు మరియు ఓటర్లు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణం లో పట్టభద్రుడు తమ తమ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పి కోరారు,
శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ భీమ్ రావు,డిఎస్పి లు రఘు చందర్, రాములు సి.ఐ లు రాంనరసింహారెడ్డి,వేణుగోపాల్, కృష్ణారెడ్డి, రవి, నిరంజన్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు పాల్గొన్నారు.

## పట్టభద్రుల చూపు బిజెపి వైపు

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి**

**విద్య, ఉపాధి, సంక్షేమానికి భారతీయ జనతా పార్టీ మొదటి ప్రాధాన్యత**

**అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం"**

జగిత్యాల,ఫిబ్రవరి 22, (ప్రజాజ్యోతి):
ఉమ్మడి కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల భాగంగా ఈరోజు జగిత్యాల నియోజకవర్గం రాయికల్ పట్టణ కేంద్రంలో మీడియా సమావేశంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల్ నియోజకవర్గం



ఇంచార్జ్ డా,,భోగ శ్రావణి.ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణి మాట్లాడుతూ.అబద్ధపు హామీలతో గద్దెనెక్కినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టభద్రులకి ఉపాధ్యాయులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చడంలో విఫలమైనందున ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా భారతీయ జనతా పార్టీ బలపరిచిన మల్కా కొమురయ్య నీ మరియు చిన్నమైల్ అంజిరెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ గెలిపించవలసిందిగా పట్టభద్రులను మరియు ఉపాధ్యాయులను కోరడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి, కుర్మా మల్లరెడ్డిరెడ్డి,మచ్చ నారాయణ,గోపాల్ జి,రాజారెడ్డి, సమల్ల సతీష్, బన్న సంజీవ్, కున్నారపు భూమేష్, సింగం సతీష్, కడార్ల శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరత లేకుండా చూడండి
## - ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల, ఫిబ్రవరి22,(ప్రజాజ్యోతి).
రైతులకు తక్షణమే యూరియా అందుబాటులోకి తీసుకువచ్చియూరియా కొరత తీర్చాలని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లిన మోరపల్లి రైతులు. తక్షణమే స్పందించి వ్యవసాయ ప్రిన్సిపాల్ కార్యదర్శి రఘునందన్ రావు తో ఫోన్ లో మాట్లాడిన పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి జగిత్యాల రూరల్ మండలం మొరపల్లి గ్రామంలో శనివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి పర్యటించారు ఈ సందర్భంగా యూరియా కొరత తో ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారువరి పొట్ట దశలో ఉందని, యూరియా అందుబాటులో లేకపోవడం తోపడిగాపులుగాస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారుగతంలో అర్పపల్లి, పోరాండ్ల, బీర్పుపూర్, తుంగూరు గ్రామాల్లో యూరియా కొరతను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం తో అధికారులు యూరియారైతులకుఅందుబాటులోకి తీసుకువచ్చారనీ, యూరియా కొరత తీర్చేందుకు కృషి చేయాలని కోరారుతక్షణమే స్పందించిన ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందవద్దని కోరారు వెంటనే వ్యవసాయ ప్రిన్సిపాల్ సెక్రెటరీ రఘునందన్ రావు తో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఫోన్ లో మాట్లాడారు వరి సాగు ఎక్కువగా అంచనా వేయగా, వరి సాగు తగ్గి, మొక్కజొన్న సాగు పెరగడం తో యూరియా కొరత ఏర్పడినట్లు తెలిపారు.జగిత్యాల జిల్లా లో వరి సాగు చేసే రైతులు సుమారు 30 శాతం మంది మొక్కజొన్న సాగు చేయడం తో యూరియా కొరత ఏర్పడిందని అన్నారు జగిత్యాలలో యూరియా నిల్వ చేసేందుకు గో డౌన్లు సైతం అందుబాటులో ఉన్నాయని, వరి పొలాలు పంటలు పొట్టదశలో ఉండడంతో పాటు మొక్కజొన్నకు యూరియా అధిక వినియోగం చేయాల్సి రావడంతో సకాలంలో యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే రైతులకు యూరియా అందుబాటులోకి తీసుకురావాలని కోరగా రఘునందన్ రావు సానుకూలంగా స్పందించారు అని తెలిపారు.

## క్రమశిక్షణతో విద్య నేర్చుకోవాలి

చొప్పదండి, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి): చొప్పదండి మండల కేంద్రం లోని శ్రీ చైతన్య కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశం వరలక్ష్మి ఫంక్షన్ హాల్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు అయిన కవి, సామాజికవేత్త సామల కిరణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో విద్య నేర్చుకోవాలని సూచించారు. కళాశాల కరస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశార్థిక అభివృద్ధిలో విద్యార్థుల




పాత్ర చాలా ముఖ్యమని అన్నారు.దేశం లో పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం లో విద్యార్థులే కీలకమని, అందుకే తమకు ఉన్న వనరులను విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలని కోరారు.కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ గుండెటి వెంకటరమణ , డైరెక్టర్ లు పంతగాని అనిల్ కుమార్, వెంగళ హరిప్రసాద్,అధ్యాపక బృందం స్వప్న,జగన్,కృపాకర్,రాజేశం,మౌనిక,రేఖ,అనూష,సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతే రాజు..

### తను పండించిన కరబూజ లను వినియోగదారులకు నేరుగా అమ్ముతున్న ఆదర్శ రైతు బండారు వెంకటేష్

### సేంద్రియ పద్దతిలో పండించండి ఆరోగ్యంగా ఉండండి..

### వివిధ రకాల రంగులలో కరబూజ కాయలను పండిస్తున్న యువరైతు

### ఆదర్శ రైతు పండించిన కాయలను రుచి చూస్తూ సంబరపడుతున్న పట్టణ ప్రజలు

జగిత్యాల్ టౌన్,ఫిబ్రవరి 22, (ప్రజాజ్యోతి).
జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలో ఆదర్శ రైతు బండారు వెంకటేష్ దంపతులు సేంద్రియ పద్ధతిలో కూరగాయలను,పండ్లను పండిస్తూ విక్రయిస్తున్నారు బండారు వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్యంగా ఉండాలని తన







ఆలోచనని సేంద్రీయ పద్ధతి ద్వారా పండిస్తూ ప్రతి ఒక్కరికి అందిస్తున్న బండారు వెంకటేష్ దంపతులు .జగిత్యాల పట్టణంలోని శ్రీరామ చౌరస్తా వద్ద ఆదర్శ రైతు బండారి వెంకటేష్ సేంద్రియ పద్ధతిలో పండించిన కరబూజ కాయలను మాజీ తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ కొనుగోలు చేసి తిని రుచిని ఆస్వాదించారు.ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ.మధ్యవర్తులు దళారులు లేకుండా నేరుగా ప్రజలకు అమ్ముతున్నందుకు ఆదర్శ రైతును అభినందించారు.ప్రతి రైతు వినూత్న పద్ధతిలో వ్యవసాయం చేస్తూ లాభాలు అర్జించాలని అన్నారు. పట్టణ మరియు పరిసర ప్రజలందరూ కూడా ఈ వేసవికాలం నుండి ఉపశమనం మరియు ఆరోగ్యం కోసం ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,కష్టపడి పని చేస్తున్న రైతన్నలకు అండగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా దావా వసంత సురేష్ మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదు రైతే దేశానికి వెన్నుముక ఇలాంటి ఆదర్శ రైతు బండారు వెంకటేష్ లాగా ప్రతి ఒక్కరూ సేంద్రియ వ్యవసాయాన్ని చేసి ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. అలాగే కెమికల్స్ తో పండించిన పంటలను తిని ఆరోగ్యాన్ని హానికరం చేసుకొని ఆస్పత్రుల పాలు అయ్యే కంటే సేంద్రియ పద్ధతిలో పండించిన పంటలను తింటే మనము మన ఆరోగ్యాన్ని కాపాడుకొని, రైతుకు మేలు చేసిన వారము అవుతాము అని పేర్కొన్నారు. అందరికీ సెలవు ఉంటుంది కానీ ఒక రైతుకు మాత్రం సెలవు ఉండదు. రైతు 24 గంటలు తను శ్రమిస్తూ ప్రజలందరికీ కడుపునిండా భోజనం పెడుతూ తాను కష్టాల్లో ఉన్న సంతోషంగా ఉన్నట్టు నటిస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. అదే రైతు యొక్క ప్రత్యేకత. మనకు కడుపునిండా భోజనం పెడుతున్న రైతుని మనము ఆదరించి దళారుల దగ్గర కొనకుండా నేరుగా రైతుల వద్దనే కొంటే రైతులను ప్రోత్సహించిన వారము అవుతామని అని కొనియాడారు .వారితో పాటు బిఆర్ఎస్ నాయకులు రైతులు, ప్రజలు తదితరులు ఉన్నారు.

## ప్లాస్టిక్ వాడకాలు తగ్గించేందుకు చర్యలు

### పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### విక్రయాదారులు నిబంధనలు అధిక్రమిస్తే చర్యలు తప్పవు

### మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్

సుల్తానాబాద్ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)
సుల్తానాబాద్ లో ప్లాస్టిక్ నిషేధం ఉందా అనే (ప్రజా జ్యోతి)


ప్రజాజ్యోతి
సుల్తానాబాద్ పట్టణంలో ప్లాస్టిక్ నిషేధం ఉందా !

కథనానికి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ స్పందించారు శనివారం మండల కేంద్రంలోని ప్లాస్టిక్ కవర్స్ గ్లాసులు తయారీ, దుకాణ యజమానుల తో మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు వాతావరణం కలుషితం చేసే ప్లాస్టిక్ విక్రయాలు నిలిపివేయాలి కోరారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ మాట్లాడుతూ నిత్యం ప్లాస్టిక్ వాడకం అధికమవుతుందని తద్వారా వాతావరణం పూర్తిగా కాలుష్యం అవుతుందని ఎక్కడ చూసినా కవర్లు కుప్పలు కుప్పలుగా కనబడుతున్నాయని నిత్యం ప్రతి వ్యాపారి వేలాది కవర్లను వినియోగదారులకు వివిధ సామాగ్రి తో అందిస్తున్నారని తద్వారా కవర్ల వాడకం అధికమవుతుందని, అలాగే రోడ్లు డ్రైనేజీలు ఖాళీ స్థలాలలో విపరీతంగా గుట్టలుగా ప్లాస్టిక్ నిల్వలు పేరు కు పోతున్నాయని వీటిని పశువులు సైతం మేయడంతో జీర్ణం కాకపోవడంతో అవి అనేక సందర్భాలలో మృత్యువాత పడుతున్నాయని వివరించారు. హోటల్




యజమానులు సైతం పేపర్ గ్లాసుల పేరుతో అందిస్తున్న టీ కాఫీ లాంటివి ఆ గ్లాసులో తాగడంతో అది రోగాలకు దారి తీసే అవకాశాలు ఉన్నాయని హోటల్ వ్యాపారులు పేపర్ గ్లాసులు నిలిపివేయాలని సూచించారు. 15 రోజులలో వీటిని నిలిపివేయాలని తక్షణమే పేపర్ బ్యాగులు, జనపనారా సంచులు విక్రయాలు చేపట్టాలని సూచించారు. నిబంధనలు అధిక్రమిస్తే తరచు దాడులు నిర్వహిస్తామని అధిక మొత్తంలో జరిమానాలు విధించడంతోపాటు దుకాణ లైసెన్సును రద్దు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో . సానిటరీ ఇన్స్పెక్టర్ క్రాంతికుమార్, మండల కేంద్రంలోని విక్రయిదారులు తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండిలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం

**చొప్పదండి, ఫిబ్రవరి 22 ( ప్రజా జ్యోతి):**
చొప్పదండిలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు. స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఏర్పాటుచేసిన ప్రచార సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. విద్యావేత్త, తన విద్యా సంస్థల ద్వారా వేలాదిమందికి ఉపాధి చూపుతున్న కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మద్దతు ఇవ్వాలని కోరారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మాజీ అధ్యక్షుడు ముద్దం తిరుపతి గౌడ్, కాంగ్రెస్ నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, గుర్రం రాజేందర్ రెడ్డి, ముద్దసాని రంగన్న, వల్లాల కృష్ణ హరి, కొట్టె అశోక్, గుర్రం రమేష్ గౌడ్, మావురం రాములు , దూస కైలాసపతి,మల్లేశం, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## విద్యతోపాటు క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత

### ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్

సుల్తానాబాద్, ఫిబ్రవరి 22( ప్రజా జ్యోతి)
విద్యతోపాటు క్రీడలకు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు.స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో శనివారం అన్యువల్ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. విద్యార్థులకు కబడ్డీ,కోకో, వాలీబాల్, రన్నింగ్ మొదలైన





క్రీడలను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, ప్రశాంతత లభిస్తుందని ప్రతి ఒక్క విద్యార్థి క్రీడల పై ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని గ్రామీణ క్రీడాకారులు సైతం జాతీయస్థాయి లో రాణిస్తున్నారని పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు,తల్లిదండ్రులువిద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో కౌశిక హరి

గోదావరిఖని , ఫిబ్రవరి 22(ప్రజాజ్యోతి)
బి ఆర్ ఎస్ నాయకులు కౌశిక హరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రామగుండం మండలం ఎల్కలపల్లి సమీపంలోని యాష్ పాండ్ వద్ద నిరసన చేసేందుకు బయలుదేరిన కౌశిక హరితో పాటు పార్టీ కి చెందిన కొంత మంది నాయకులను శనివారం పోలీసులు అడ్డుకున్నారు.గోదావరిఖని సింగరేణి స్టేడియంలో ఉన్న నాయకులను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకొని మంచిర్యాల జిల్లా జైపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.కాగా కొన్ని రోజుల నుంచి స్థానిక యాష్ పాండ్ నుంచి బూడిద అక్రమ రవాణా జరుగుతుందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు.ఈ క్రమంలోనే ఆ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున యాష్ పాండ్ వద్ద నిరసన చేసేందుకు బయలుదేరగా పోలీసులు అదుపులోకి తీసుకోవడం ఎంతవరకు సమంజసమని బిఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు.శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్తున్న తమను అక్రమంగా అరెస్టు చేయడం సరైన విధానం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# తెలుగుదేశం పార్టీ అంటే కేసీఆర్ కు భయమెందుకు

ఇల్లందు, ఫిబ్రవరి 22, ప్రజాజ్యోతి:
తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్డీఏ రూపంలో తెలంగాణ రాజకీయాల్లోకి వస్తున్నారని తెలంగాణ మాజీ



ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల వ్యాఖ్యలు చేయడం ఏమిటని, అసలు తెలుగుదేశం పార్టీ అంటే కేసీఆర్ కు ఎందుకంత భయమని టీడీపీ ఇల్లందు నియోజకవర్గ నేత ముద్రగడ వంశీ ప్రశ్నించారు. శనివారం స్థానిక విలేకరులతో ముద్రగడ వంశీ మాట్లాడుతూ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి చంద్రబాబు నాయుడును తెలంగాణలో కాలు పెట్టనివ్వలేదని అహంకార పూరితమైన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. ప్రాంతాల పేరిట వైషమ్యాలను రెచ్చగొట్టి రాజకీయాల్లో స్వార్థబుద్ధితో వ్యవహరించిన కేసీఆర్ చంద్రబాబును విమర్శించడం ఆయన అవివేకానికి నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఓ విజన్ కలిగిన నాయకుడని స్పష్టం చేశారు. ఆనాడు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటుకు తెలుగుదేశం వైఖరీ తెలుపాలంటే, తెలంగాణకు అనుకూలంగా టిడిపి లేఖ ఇవ్వలేదా అని గుర్తు చేశారు. రాష్ట్రం విడిపోయిన అన్నదమ్ముల వలె రెండు రాష్ట్రాలు ఉండాలని చెప్పిన మహ నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏపి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ను ప్రగతి భవన్ కు ఆహ్వానించలేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ తాను టిఆర్ఎస్ ను బిఆర్ఎస్ గా మార్చి ఇతర రాష్ట్రాల్లో తిరగొచ్చని, తెలంగాణ గడ్డపై పుట్టిన తెలుగుదేశం పార్టీని, చంద్రబాబు నాయుడును విమర్శించడం మానుకోవాలని హితవు పలికారు. 2009లో చంద్రబాబు నాయుడు దయతోనే కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ గెలిచారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఆనాడు తెలుగుదేశం పార్టీ పొత్తు లేకుండా వాళ్ళు గెలిచేవారా అని ప్రశ్నించారు. ఆనాడు చంద్రబాబు నాయుడు తెలంగాణ ప్రాంతంలో చేసిన అభివృద్ధి ఆయన దూర దృష్టిని ప్రజలకు వివరిస్తూ మీరు ఓట్లు అడగలేదని గుర్తు చేశారు. మరల సెంటిమెంట్ రగిలించి లబ్ధి పోందాలని చూస్తున్నారని, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బడుగు బలహీన వర్గాలకు ఎంత మేలు జరిగిందో ఏ గ్రామానికి వెళ్ళిన ప్రజలు చెబుతారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయ కుట్రపూరిత విద్వేషాలతో మాట్లాడడం మానేయాలని అలా మాట్లాడితే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.

# సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ముగింపు వేడుకలు

ఇల్లందు, ఫిబ్రవరి 22, ప్రజాజ్యోతి:
ఇల్లందు నియోజకవర్గ స్థాయి సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి



ముగింపు వేడుకలు ఈనెల 24న నిర్వహించడం జరుగుతుందని ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 24న స్థానిక జెకె కాలనీలోని సింగరేణి స్కూల్ క్రీడా మైదానం (బ్లాక్ డైమండ్ స్టేడియం) లో ఉదయం శోభయాత్ర, మహ భోగ్ భంజారో, నైవేద్య ప్రసాద వితరణ, సద్భావన్ సభ, అన్న ప్రసాద కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అదేవిదంగా బంజారా కవులు, కళాకారులచే ఆట, పాట, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ వేడుకలకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యుడు పోరిక బలరాం నాయక్, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్, ధర్మ జాగరణ సేన రాష్ట్ర అధ్యక్షుడు ధర్మ గురువు శ్రీశ్రీశ్రీ భోజ మహారాజ్ లు హాజరుకానున్నట్లు తెలిపారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ కి ఘన నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

ఖమ్మం, ఫిబ్రవరి 22, ప్రజాజ్యోతి:
శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి,స్వతంత్ర సమరయోధులు స్వర్గీయ మొహమ్మద్ మౌలానా అబుల్ కలాం




ఆజాద్ 67 వ వర్ధంతి కార్యక్రమము లో పాల్గొని ఘన నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి,ఖమ్మం పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల.లక్ష్మణ్, ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం శేష్ రెడ్డి,పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు..

**రాష్ట్ర,జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో నిరంతర పర్యవేక్షణ**

**లింగాల క్రాస్ రోడ్డు చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అధికారులను ఆదేశించారు. కామేపల్లి మండలం లింగాల క్రాస్ రోడ్డు చెక్ పోస్ట్ ను పోలీస్ కమిషనర్ శనివారం సందర్శించి తనిఖీ చేశారు.
నిబంధనలు విరుద్ధంగా జరిగే ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. వాగులు, నది పరివాహక ఇసుక తవ్వకాల ప్రాంతాలను గుర్తించి నిఘా పెంచాలని సూచించారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. అధికారుల సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా పెట్టి పూర్తిస్థాయిలో నిర్మూలించాలని సూచించారు. జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్దానం, అలాంటి ఉల్లంఘన, అక్రమాలపై కేసులు నమోదు చేయాలని అన్నారు.




# ఘనంగా ప్రపంచ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఇల్లందు, ఫిబ్రవరి 22, ప్రజాజ్యోతి:
పట్టణంలోని మార్గదర్శిని హైస్కూల్ లో శనివారం ఘనంగా ప్రపంచ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా





నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఏవిఎస్ రాధాకృష్ణ, పాఠశాల డైరెక్టర్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యాదగిరి రాంబాబు లు మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమ స్థాపకుడు రాబర్ట్ బాడెన్ పౌల్ జన్మదినాన్ని పురస్కరించుకుని తమ పాఠశాల మార్గదర్శిని హై స్కూల్ లో ప్రపంచ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించామన్నారు. తమ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ను ప్రారంభించడం జరుగుతుందని పేర్కొన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ తమ ఉమ్మడి నమ్మకాలను నిలుపుకోవడానికి, వారి విజయాలను ప్రతిబింబించటానికి, వారి లక్ష్యాలకు కట్టుబడి ఉండటానికి ఈ దినోత్సవాన్ని ఒక వేదికగా చేసుకుంటారని తెలిపారు. అదేవిదంగా ప్రపంచ ఆలోచన దినోత్సవంగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ దినోత్సవం మానవుల మధ్య ఐకమత్యం, సంఘీభావం, సేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరికి గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. మార్గదర్శిని హైస్కూల్ స్కౌట్స్ అండ్ గైడ్స్ తమ పాఠశాల నుండి ప్లకార్డులు, నినాదాలతో స్థానిక జగదాంబ సెంటర్ వరకు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇల్లెందు ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్కౌట్ అండ్ గైడ్స్ జిల్లా



సెక్రటరీ ఎం శ్రీనివాసరావు, పాఠశాల స్కౌట్స్ మాస్టర్ ఎస్ఆర్ అజిత్ కుమార్, గైడ్స్ కెప్టెన్ జ్యోతి, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గుడి నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పాయం

**బూర్గంపాడు,ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి):**
బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గుడి కమిటీ ఆహ్వానం మేరకు శనివారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విచ్చేశారు.అనంతరం గుడిలో



ప్రత్యేక పూజలు నిర్వహించి నూతనంగా ఎన్నుకోబడిన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గుడి కమిటీ సభ్యులతో గుడిలో ప్రమాణ స్వీకారం చేయించారు.కమిటీ సభ్యులుగా ఎన్నికైన గుడి చైర్మన్ బాదం నాగిరెడ్డి, సెక్రెటరీ చింతా వెంకట నాగిరెడ్డి, ట్రెజరర్ పాశం రాజశేఖర్ రెడ్డి, పూజారి రవిశర్మ, కార్యవర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సేంద్రియ పద్ధతిలో మిర్చి పంటను సాగుచేసిన రైతు యారం లక్ష్మిరెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి,మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి,మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి,బాదం రమేష్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## -పలువురుకి ఎమ్మెల్యే పరామర్శ

బూర్గంపాడు మండల కేంద్రానికి చెందిన సుధనాల నాగేశ్వరరావు ఇటివలే అపెండిక్స్ ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న గొల్ల కోటేశ్వరరావుని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం యాదవ బజార్ కి అనారోగ్యంతో మృతి చెందిన గుడి శెట్టి వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. గుండెపోటుతో మృతి చెందిన దేగల అక్కమ్మ, కేసుపాక శ్రీను ల కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం రెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఎడమ కంటి రామకోటి సతీమణి ఎడమ కంటి వెంకట సుబ్బమ్మ ఇటీవలే మరణించడంతో వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, రమేష్ రెడ్డి, కైపు శ్రీనివాస్ రెడ్డి, భజన సతీష్, ఇంగువ రమేష్, భజన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 67 వ వర్ధంతి వేడుకలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి వర్యులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ 67 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించనైనది, మొదట మౌలానా చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.
ఈ సందర్బంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ అసలు పేరు "మొహియుద్ధిన్ అహ్మద్" అబుల్ కలాం అనేది బిరుదుఅని, ఆజాద్ కులం పేరని , మౌలానా అబుల్ కలాం ఆజాద్ గా మారిందని , స్వాతంత్ర్య పోరాట వీరులలో ఒకరని, బహుభాషా పండితులని , విద్యాశాఖా మాత్యులుగా 11 సంవత్సరములు పని చేశారని, విద్యాభివృద్ధికి చేసిన సేవలు మరువరానివని అని వారు చూపిన బాటలో పయనించడమే మనం ఇచ్చే ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, బోయిన వేణు, కార్పొరేటర్లు పల్లెబోయిన భారతిచంద్రం, మదూరి ప్రసాద్, చామకూరి వెంకటనారాయన,నగర ఓబీసీ , ఐ ఎన్ టి యు సి , ఎస్టి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నరాల నరేష్, దేవత్ శంకర్ నాయక్, ఫజల్, జహీర్ భాయ్, సంపటం నరసింహరావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజనీకుమార్, భూక్యా సురేష్ నాయక్, గద్దం వెంకటయ్య, పర్వత శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోజెడ్ల సత్యనారాయణ,ఆత్మ కమిటీ డైరెక్టర్ తూములూరి లక్ష్మీనరసింహారావు, బండి నాగేశ్వరరావు, కిలారి



వెంకటరమణ,పుల్లారావు, పాషా, మొహిద్దిన్, యాస శ్రీశైలం, కలిమెల భద్రయ్య, ఉరుకొండ చంద్రిక, భవాని, లక్ష్మి, చల్లా ప్రతిభారెడ్డి, రమాదేవి, జ్యోతి, మదూరి సైదారావు, ఫరీద్ ఖాద్రి, నారపోగు సుదర్శన్,బొమ్మ ఉదయ్, జాని, బచ్చలికూరి నాగరాజు, చారి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆలోచన దినోత్సవం

**ఇల్లందు, ఫిబ్రవరి 22, ప్రజాజ్యోతి:**
సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా సింగరేణి ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో స్కౌట్స్ ఉద్యమ నిర్మాత బేడేన్ పావెల్ జన్మదిన వేడుకలు (వరల్డ్ తింకింగ్ డే) ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఎస్ఓటూ జియం రామస్వామి స్కౌట్స్ అండ్ గైడ్స్ పతాకాన్ని ఆవిష్కరించి బేడేన్ పావెల్ దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి సర్వమత ప్రార్థనలు చేశారు. ఈ





సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని కాపాడేందుకు సరిహద్దుల్లో సైనికులు ఏవిధంగా రేయింబవళ్ళు శ్రమిస్తారో, స్కౌట్స్ అండ్ గైడ్స్ సమాజంలోని రుగ్మతలను నిర్ములించేందుకు కృషి చేయాలన్నారు. క్రమశిక్షణ, దేశభక్తి, జాతీయభావాలు, పెంపొందించుకొని బాలభటులుల సమాజ అభివృద్దికి కృషి చేయాలని పేర్కొన్నారు. బాలభటులు రూపొందించిన గైడ్స్ ప్రదర్శించిన సాహస ప్రదర్శనలు ఆకట్టుకున్నాయని తెలిపారు. అనంతరం వివిధ క్యాంపులలో పాల్గొన స్కౌట్స్ అండ్ గైడ్స్ వారితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్, పాఠశాల కరెస్పాండంట్ సుధాకర్, ప్రధానోపాధ్యాయుడు బి. శ్రీనివాస్, స్కౌట్ మాస్టర్స్ సంగాల సుధాకర్, జి.మహేష్ కుమార్, గైడ్ క్యాప్టెన్ టి. స్రవంతి, ఉపాధ్యాయులు బొద్దుల శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కె. సాయిస్వరూప్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తలకే మళ్ళీ పట్టం

## కష్టానికి తగిన ఫలితం

## -మరోసారి నియోజకవర్గ బి-బ్లాక్ మహిళా అధ్యక్షురాలుగా బర్ల నాగమణి నియామకం

బూర్గంపహాడ్,ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి):
కాంగ్రెస్ అధిష్టానం మరోసారి పినపాక నియోజకవర్గం బి బ్లాక్ మహిళా



అధ్యక్షురాలుగా బర్ల నాగమణిని నియమించినట్లుగా ఆ పార్టీ జాతీయ మహిళా అధ్యక్షురాలు అలకలంబ ఆదేశాల మేరకు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతా రావు ప్రకటించారు. ఈ మేరకు శనివారం హైదరాబాదులోని గాంధీభవన్ లో నియామక పత్రాన్ని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావు చేతుల మీదుగా అందుకున్నారు. కష్టానికి తగిన ఫలితం పొందడం పట్ల ఆమె అభిమానులు కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.
ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ పట్ల విధేయతగా పనిచేశానని అధికారంలోకి వచ్చినప్పుడు అదే విధంగా పార్టీ అభివృద్ధికి కృషి చేశానని తన కష్టానికి ప్రతిఫలంగా మరోసారి నాకు పదవి అప్పగించినందుకు కాంగ్రెస్ అధిష్టానానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అలకలంబ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ పట్ల ఎప్పుడు విధేయతగా ఉంటానని అన్నారు.తన వెన్నంటే ఉంటూ నియోజకవర్గంలో మహిళా సభ్యత్వాలు అధికంగా చేసేందుకు తోడ్పాటు అందించిన జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న అని అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టి సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు చేరే విధంగా ఇంటింటికి సంక్షేమ పథకాల లబ్ధిదారులకు అందే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు.

# పట్టు వదలకుండా చివరి వరకు పోరాడితే విజయం సాధించవచ్చు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**టెన్నిస్ క్రీడ మనిషిలోని నైపుణ్యతను, క్రీడాస్ఫూర్తిని చాటుతుంది**

**ఆల్ ఇండియా ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ ను టాస్ వేసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ఓటమి అంచు వరకు వెళ్లి కూడా పట్టుదలతో ప్రయత్నిస్తే చివరికి విజయం సాధించవచ్చనే స్ఫూర్తి



మనకు టెన్నిస్ క్రీడా ఇస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో ఖమ్మం జిల్లా టెన్నిస్ అసోసియేషన్ (కే.డి.టి.ఏ.) అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ ను శనివారం జిల్లా కలెక్టర్ టాస్ వేసి ప్రారంభించారు. సర్దార్ పటేల్ స్టేడియం చుట్టూ తిరిగి కలెక్టర్ సౌకర్యాలను, టెన్నిస్ కోర్టులను పరిశీలించారు. టోర్నమెంట్ నిర్వాహకులతో మాట్లాడి ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని వారితో కలిసి కలెక్టర్ ట్రయల్ మ్యాచ్ ఆడి తనకు క్రీడల పట్ల ఉన్న మక్కువను ప్రదర్శించి ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మొట్టమొదటి సారిగా జాతీయ స్థాయి టెన్నిస్ క్రీడా పోటీలకు ఖమ్మం వేదికైందని అన్నారు. మంచి కోర్టు, అహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేసుకోవడం మన జిల్లాలో ఉన్న టెన్నిస్ అసోసియేషన్ చిత్తశుద్ధికి నిదర్శనమని కలెక్టర్ ప్రశంసించారు. రాబోవు రోజుల్లో మరింతగా మన క్రీడా స్ఫూర్తి చాటుకునే లాగా టెన్నిస్ క్రీడను అభివృద్ధి చేసుకుందామని అన్నారు. టెన్నీస్ తనకు చాలా ఇష్టమైన క్రీడ అని అన్నారు. ఖమ్మంలో టెన్నిస్ కోర్టు నిర్వహణ చాలా బాగుందని, ఇక్కడ పిల్లలకు టెన్నిస్ లో మంచి శిక్షణ అందిస్తున్న కోచ్ లు ఉండటం మనందరి అదృష్టమని అన్నారు. టెన్నిస్ క్రీడ ద్వారా మంచి ఫిజికల్ ఫిట్ నెస్, మెంటల్ స్టేబిలిటీ లభిస్తాయని అన్నారు. టెన్నిస్ క్రీడలో ఎటువంటి పరిస్థితుల్లో నుంచైనా విజయం సాధించవచ్చని, 5 సెట్లలో రెండు సెట్లు కోల్పోయి మూడవ సెట్ లో చివరి పాయింట్ దగ్గర నుంచి పోరాడీ విజయం సాధించిన మ్యాచ్ లు అనేకం ఉన్నాయని, ఫెదరర్, నాథల్, జకోవిచ్ లాంటి క్రీడాకారులు అనేక సార్లు ఓడిపోయే పరిస్థితుల నుంచి విజయం సాధించారని కలెక్టర్ తెలిపారు.
మన జీవితంలో కూడా ఎటువంటి పరిస్థితులు వచ్చిన నిబద్ధతతో, నిజాయితీగా ఉంటూ ఓటమి ఒప్పుకోకుండా చివరి వరకు పట్టు వదలకుండా మన పని చేస్తే తప్పనిసరిగా విజయం సాధిస్తామని, ఆ స్ఫూర్తి మనకు టెన్నిస్ క్రీడ అందిస్తుందని కలెక్టర్



విద్యార్థులకు తెలిపారు. టెన్నిస్ క్రీడ ఆడుతున్న సమయంలోనే పోటీ ఉంటుందని, గేమ్ ముగిసిన తర్వాత గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తి ప్రతి ఒక్కరు పాటించాలని కలెక్టర్ సూచించారు. డబుల్స్ గేమ్ ద్వారా ఇద్దరు క్రీడాకారుల మధ్య సమన్వయం ఎలా ఉండాలో మనకు తెలుస్తుందని అన్నారు. భారతదేశం నుంచి మరో లియాండర్ పేస్, సానియా మీర్జా లాంటి టెన్నిస్ క్రీడాకారులు రావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఆర్థికంగా సూపర్ పవర్ అవడంతో పాటు క్రీడలలో కూడా భారతదేశం మరింత రాణించాలని అన్నారు. జీవితంలో విద్యార్థులు క్రీడలు, చదువు, కుటుంబం, ఫ్రెండ్స్ అందరినీ బ్యాలెన్స్ చేస్తూ ఉండాలని కలెక్టర్ సూచించారు. మొదటి జాతీయ మ్యాచ్ ను కర్ణాటకకు చెందిన ఆర్యన్ మెహతా, మహారాష్ట్రకు చెందిన ఆదిత్య రానావడే అనే ఇద్దరు క్రీడాకారుల మధ్య తొలి మ్యాచ్‌ను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ టాస్ వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, ఏసీపీ కుమారస్వామి, ట్రాఫిక్ సిఐ సాంబశివరావు, టెన్నిస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చల్లపల్లి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి డా. అనిల్ కాసినేని, ట్రెజరర్ కాంపాటి సత్యనారాయణ, చీఫ్ రిఫరీ ప్రవీణ్ నాయక్, కాళ్ల పాపారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్, కాళ్ల సూర్య, తదితరులు పాల్గొన్నారు.

# రాచమల్ల కుటుంబాన్ని పరామర్శించిన జలగం ప్రసాద్

సత్తుపల్లి ఫిబ్రవరి22 ప్రజా జ్యోతి: మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచమల్ల కృష్ణమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ పంచాయతీరాజ్ శాఖ మాత్యులు జలగం ప్రసాద్ వారి



స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మృతి కి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని ఓదార్పునిచ్చారు. ఆయన వెంట మాదిరాజు వాసుదేవరావు,గ్రామస్తులు ఉన్నారు.

## చికెన్ పై ఎలాంటి అపోహాలు వద్దు

### కల్వకుర్తిలో వెంకాబ్ కీర్తి పౌల్ట్రీ ఆధ్వర్యంలో చికన్ సమ్మేళన



కల్వకుర్తి ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి): చికెన్ పై ఎలాంటి అపోహాలు వద్దని వెంకాబ్ కీర్తి పౌల్ట్రీ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలో చికెన్ సమ్మేళన నిర్వహించారు. ఈ సందర్భంగా పౌల్ట్రీస్ యజమానులు మాట్లాడుతూ చికెన్ తింటే అనేక రోగాలు వస్తున్నాయని దుష్ప్రచారం చేస్తున్నారు అలాంటిది ఏమీ లేదని కోళ్లకు ఎలాంటి రోగాలు లేవని కోళ్లు ఆరోగ్యంగా ఉన్నాయని వారు తెలిపారు. ఈరోజు కల్వకుర్తి పట్టణంలోని చికెన్ సమ్మేళన ఏర్పాటు చేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యజమానిలు తలసాని కృష్ణారెడ్డి, శ్రీధర్ రావు, నాసిర్ ఇంతియాజ్, పాల్గొన్నారు.

## ఎన్డిఆర్ఎఫ్ అధికారులతో సమావేశం

**పాల్గొన్న నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ,నల్గొండ జిల్లా కలెక్టర్.. ఎస్పీలు**

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా దోమల పెంట సమీపంలో ఎస్ఎల్బీసీ సొరంగం లోపల లీకేజీ పనులు నిర్వహిస్తుండగా శనివారం సొరంగం మూడు మీటర్ల మేర కూలిపోవడం



ద్వారా కొంతమందికి గాయాలయ్యాయి కొంతమంది సొరంగంలోపల చిక్కుకున్న సంఘటన చోటుచేసుకుంది, ఇదిలా ఉండగా రెండు జిల్లాల కలెక్టర్లు బాదావత్ సంతోష్, త్రిపాఠి రెండు జిల్లాల ఎస్పీలు ఎన్డిఆర్ఎఫ్ అధికారులతో సహాయక చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సహాయక చర్యలు చేపట్టి సొరంగం లోపల చిక్కుకున్న వారికి సురక్షితంగా తీసుకువచ్చే విధంగా ప్రణాళిక రూపొందించినట్టు వారు మీడియా సమావేశంలో వెల్లడించారు. సొరంగం లోపల ఇంజనీర్లతో పాటు టీబీఎం మిషన్ ఆపరేటర్లు కొంతమంది వర్కర్స్ ఉన్నారని, వారిని సురక్షితంగా తీసుకువస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు

# సొరంగ ప్రమాదానికి బాధ్యత రేవంత్‌దే

**మొదటిపేజీ తరువాయి..**



నాణ్యతా ప్రమాణాల విషయంలో పూర్తిగా రాజీపడటం వల్లే ఇలాంటి ఘటనలు జరుగు తున్నాయని ఆరోపించారు. చిక్కుకుపోయిన కార్మికులను క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల మేరకు పనులు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఒక బ్యారేజీలో కేవలం పిల్లర్ కుంగితే నానా హంగామా చేసిన కాంగ్రెస్ నేతలు.. వారి హయాంలో జరుగుతున్న వరుస వైఫల్యాలపై ఏమంటారని ప్రశ్నించారు. సుంకిశాల ప్రమాదంలో గుత్తేదారును కాపాడేందుకు వాస్తవాలు దాచి పెట్టిన ప్రభుత్వం.. కనీసం ఎస్ఎల్బీసీ ఘటనలో పారదర్శకంగా దర్యాప్తు జరిపి ప్రమాదానికి గల కారణాలను బయటపెట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న ఎస్ఎల్బీసీ సొరంగం కూలిపోవడం కాంగ్రెస్ సర్కార్ అసమర్థతకు, చేతగాని తనానికి నిదర్శనం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. చేయక చేయక ఒక ప్రాజెక్టు పనులు మొదలుపెట్టి ఆరంభంలోనే అంతం చేసిన ఘనత కాంగ్రెస్ పాలకులదే అని విమర్శించారు. మొన్న సుంకిశాలలో రీటైనింగ్ వాల్ కూలిన ఘటన, నేడు ఎస్ఎల్బీసీ సొరంగం కుప్ప కూలడం కాంగ్రెస్ కమిషన్ సర్కారు వైఫల్యానికి నిదర్శనం అని హరీశ్‌రావు విమర్శించారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే. గత నాలుగు రోజులుగా కొద్దికొద్దిగా మట్టి కూలుతున్నదనీ గుర్తించినప్పటికి ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం రేవంత్ సర్కార్ నిర్లక్ష్యమేనని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడగా, మరికొంత మంది కార్మికులు లోపల ఉన్నట్లు తెలుస్తుంది. వారిని క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలి. ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి వారి ప్రాణాలు కాపాడాలి. డీ వాటరింగ్ చేసి, వెంటనే విద్యుత్ పునరుద్ధరించి, శిథిలాలను తొలగించి కార్మికులను వెంటనే బయటకు తీసుకురావాలి. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ వెంటనే ఈ ఘటనపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# పామాయిల్ సాగులో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలబడాలి

## దేశంలో మంచి నూనె కొరతను అధిగమించేందుకు పామాయిల్ సాగుని పెంచాలి

## ప్రతి జిల్లాకు ఒక పామాయిల్ కంపెనీ స్థాపించడం ప్రభుత్వ లక్ష్యం

## సాగుకు ప్రభుత్వం ఎకరాకు రూ.51 వేల సబ్సిడీ

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి): దేశంలో ఉన్న మంచి నూనె కొరతను అధిగమించి ఇతర దేశాలకు ఎగుమతి చేసేస్తాయికి ఎదిగేందుకు అత్యధికంగా పామాయిల్ సాగుని పెంచాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.శనివారం రాష్ట్ర అబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి వనపర్తి జిల్లాలో పర్యటించారు..వనపర్తికి చేరుకున్న మంత్రి. తుమ్మల నాగేశ్వర్ రావు ముందు పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఉప వైద్య కేంద్ర భవనం, మోజర్ల గ్రామ పంచాయతీ పరిధిలో రూ. 8.38 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన వ్యవసాయ గోదాముల సముదాయానికి శంఖుస్థాపన చేశారు.అదేవిధంగా పెబ్బరులో రూ. 5.50 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న మరో వ్యవసాయ గోదాము 5000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగినది, రూ. 44 లక్షల వ్యయంతో వ్యవసాయ కార్యాలయ అదనపు భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.రూ. 3.00 కోట్లతో పెబ్బేరులో ఇంతకుముందు కాలిపోయిన మార్కెట్ యార్డు గోదాము పునర్నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.అనంతరం గోపాల్ పేట మండలం బుద్దారం గండి ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామిని దర్శనం చేసుకున్నారు.అక్కడే గోపాల్ పేట మండలం పోల్కేపాడ్ గ్రామంలో వ్యవసాయ మార్కెట్ యార్డు, ఘనపూర్ మార్కెట్ యార్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.అనంతరం దేవరకద్ర నియోజకవర్గంలోని సంకిరెడ్డి పల్లి గ్రామంలో ప్రీయునిక్ సంస్థ ద్వారా నిర్మించనున్న పాయిల్ ఫ్యాక్టరీకి ఆయన భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా పామాయిల్ రైతులతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వ్యవసాయ శాఖ మంత్రి. తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ భారత దేశంలో ప్రజలకు అవసరమైన మేరకు వంట నూనె ఉత్పత్తి లేకపోవడం వల్ల ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామని తద్వారా మన ఫారెన్ నిల్వలు ఇతర దేశాలకు చెల్లించడం జరుగుతుందన్నారు.దేశంలో వంట నూనెల లోటు భర్తీ చేయాలంటే 70 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు చేయాల్సిన అవసరం ఉందన్నారు.తక్కువ





పెట్టుబడి తో అత్యధిక లాభం పొందే పంట పామాయిల్ పంట మాత్రమే అని అన్నారు.పామాయిల్ సాగుకు ప్రభుత్వం ద్వారా ఎకరాకు 51 వేల సబ్సిడీ ఇస్తుందన్నారు.మొక్కల పంపిణితో మొదలుకొని డ్రిప్, 4 సంవత్సరాల వరకు అంతర్ పంట సబ్సిడీ కింది ఎకరాకు 4200 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు.ఆయిల్ పామ్ కంపెనీ వారు రైతులతో ఒప్పందం చేసుకుని పంట చేతికి వచ్చాక నేరుగా కంపెనీ వారే కొనుగోలు చేసుకుంటారని చెప్పారు.ప్రస్తుతం పామాయిల్ గెలలు మార్కెట్ లో టన్నుకు 20,487 రూపాయల ధర పలుకుతుందనీ త్వరలోనే 25 వేలకు చేరుకుంటుందని తెలియజేశారు.ఇప్పుడు భూమి పూజ చేస్తున్న పామాయిల్ కంపెనీ,ఆగస్టు 15 నాటికి ప్రారంభోత్సవం చేస్తామని..అదేవిధంగా బీచ్ పల్లి వద్ద ఉన్న వేరుశనగ ఆయిల్ కంపెనీని మరమ్మతులు చేసి పామాయిల్ కంపెనీగా ఇదే సంవత్సరంలో ప్రారంభించుకుంటామని భరోసా ఇచ్చారు.రైతులు రాష్ట్రంలో అత్యధికంగా పామాయిల్ సాగు చేపట్టాలని, రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల్లో పామాయిల్ తోట సాగు చేయించి ప్రతి జిల్లాకు ఒక పామాయిల్ కంపెనీ స్థాపించడం ప్రభుత్వ లక్ష్యంగా ప్రకటించారు.రైతులు పంట మార్పిడి వైపు అలోంచించాలని వనపర్తి జిల్లాలో 11 వేల ఎకరాల్లో సాగుకు లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు.పామాయిల్ సాగులో భారత దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలబడాలని తెలిపారు.దేవరకద్ర శాసన సభ్యులు. మధుసూదన్ రెడ్డి , వనపర్తి శాసన సభ్యులు. మేఘా రెడ్డిలు అడిగిన అన్ని అభివృద్ధి పనులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.సంకిరెడ్డి పల్లి గ్రామ ప్రజలకు పామాయిల్ కంపెనీ వల్ల ఎలాంటి నష్టం జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని, అవసరం అయిన వారు కోరుకుంటే ఇక్కడి నుంచి తరలించడానికి సైతం వెనూకాడమని హామి ఇచ్చారు.

**పామాయిల్ సాగు వల్ల మంచి ఆదాయం:ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి**

పామాయిల్ సాగు వల్ల సంవత్సరానికి ఎకరాకు 1.5 లక్షల ఆదాయం వస్తుందని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి తెలియజేశారు.వనపర్తి జిల్లా ప్రజలు ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్న పామాయిల్ కంపెనీ ఎట్టకేలకు ఈరోజు భూమి పూజ చేసుకోవడం జరిగిందని, త్వరలోనే నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రీయునిక్ సంస్థను కోరారు. జిల్లాలో ఇది వరకే సాగు చేసిన పంటకు గెలలు కోతకు వస్తున్నాయని, వాటిని కోసిన 24 గంటల్లో అయిల్ గా మార్చాల్సి ఉంటుందని లేనియెడల అది పనికిరాకుండా పోతుందన్నారు. భారత దేశం వంటనూనెలు, పప్పు దినుసుల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.వేరుశెనగ హెక్టారులో తీసిన వేరుశెనగ నుండి వంట నూనె 0.4 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అయితే పామాయిల్ గెల నుంచి హెక్టారుకు 4 మెట్రిక్ టన్నుల వంట నూనె ఉత్పత్తి అవుతుందన్నారు. పామాయిల్ సాగు వల్ల సంవత్సరానికి ఎకరాకు 1.5 లక్షల ఆదాయం వస్తుందని తెలియజేశారు.

**రైతుల సమస్యలు తన సమస్యలు గా భావిస్తున్న సీఎం. రేవంత్ రెడ్డి:ఎంపీ.మల్లు రవి**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు బిడ్డ అని, బడుగు బలహీన వర్గాలు, రైతుల సమస్యలు తన సమస్యలుగా భావించి పరిష్కరిస్తున్నారని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి అన్నారు.ఇంటింటి సర్వే, కులగణన విజయవంతంగా పూర్తి చేసి ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు నెరవేర్చేందుకు కృషి చేస్తున్నారన్నారు.

**10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాం ను మంజూరు చేయాలి:దేవర కద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి**

దేవరకద్ర నియోజకవర్గంలో మరో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాం ను మంజూరు చేయాలని స్థానిక శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి మంత్రి. తుమ్మల నాగేశ్వర్ రావుని కోరారు.సంకిరెడ్డి పల్లిలో పామాయిల్ కంపెనీ ఏర్పాటు వల్ల పర్యావరణ హానికర వ్యర్థాలు లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.సహకార సంఘాల అధ్యక్షులు పదవీకాలం మరో 6 నెలలు పొడిగించినందున ధన్యవాదాలు తెలిపారు.భుత్పూర్ అడ్డాకుల మధ్య మరో మార్కెట్ యార్డు మంజూరు చేయాలని,మండలాల్లో వ్యవసాయ అధికారులకు కార్యాలయాల కొరత ఉందని వాటిని మంజూరు చేయాలన్నారు.రైతులకు వ్యవసాయ పనిముట్లు మంజూరు చేయాలని కోరారు.ఆయిల్ పామ్ కంపెనిలో పనిచేసేందుకు ఈప్రాంత ప్రజలకే ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

**జిల్లాలో 5500 ఎకరాల్లో రైతులు పామాయిల్ సాగు:వనపర్తి ఎమ్మెల్యే. మేఘా రెడ్డి**

వనపర్తి జిల్లాలో 1680 మంది రైతులు 5500 ఎకరాల్లో పామాయిల్ సాగు చేస్తున్నారని, త్వరలో 10 వేల ఎకరాలకు సాగు విస్తీర్ణం పెంచే విధంగా చర్యలు తీసుకుంటామని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు.ఉద్యానవన శాఖలో సిబ్బంది కొరత ఉందని వాటిని భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.మూడు వంతెనల నిర్మాణానికి అనుమతులు తీసుకున్నామని, జిల్లాలో వేరు సెనగ సాగు ఎక్కువగా ఉన్నందున, పెద్ద మందడి మండలంలో వేరు శెనగ పరిశోధన కేంద్రం మంజూరు చేయాల్సిందిగా మంత్రిని కోరారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఉద్యాన వన శాఖ మేనేజింగ్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, ఆయిల్ ఫెడ్ చైర్మన్ రాఘవ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సైతం మాట్లాడారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ జి .వెంకటేశ్వర్లు,ఆర్డీఓ సుబ్రమణ్యం , వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, దేవరకద్ర మార్కెట్ యార్డు చైర్మన్ ప్రశాంత్, పి.ఏ.సి.ఎస్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో మార్పుకోసం బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకుందాం

## బీజేపీ టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ వి. హాథీరామ్ నాయక్ పిలుపు

టేకులపల్లి, ఫిబ్రవరి 22,ప్రజాజ్యోతి : తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నల్గొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డి కి మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని టేకులపల్లి మండలంలో ఇంటింటా ప్రచారం హాథీరామ్ నాయక్ పాల్గొని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో తెలంగాణ ప్రభుత్వం ఉ



పాధ్యాయులకు హామీలు ఇచ్చి 10 సంవత్సరాల కాలంలో ఉపాధ్యాయులకు చేసినది ఏమీలేదని కనిసం ఉద్యోగి దాచుకున్న జిపిఎఫ్ సొమ్ము పిల్లల పెండ్లీలకు, పై చదువులకు,ఇల్లు నిర్మించుకోవడానికి, లోన్ పెడితే సంవత్సరం అయినా రానీ పరిస్థితిని మనం చూస్తవున్నం 5 డిఎలు పెండింగ్ లో ఉన్న రాష్ట్రం భారతదేశంలో ఏది లేదని మనం తెలంగాణ రాష్ట్రం ఉందని ఆయన ఆరోపించారు. రిటైర్డ్ అయినా ఉద్యోగి సంవత్సరం అయినా బెనిఫిట్ పొందక కోర్టుకు వెళ్లి కేసు వేసి అభర్యాదించలసిన పరిస్థితి ఏర్పడిందని ఈ ప్రభుత్వం 6 గ్యారంటీలు 60 హామీలు ఇచ్చి 6 నెలల్లోనే ఉపాధ్యాయులకు పీఆర్సీ ఇస్తానని ఇప్పటివరకు పీఆర్సీ కమిషన్ కూడా ఏర్పాటు చేయటం లేదని అంతా పెద్ద దేశాన్ని పాలించే మోడీ ఉద్యోగ ఉపాధ్యాయులకు పీఆర్సీ డి ఎ ఎప్పటికప్పుడు అములు చేస్తూ అవినీతి రహిత పాలన సాగిస్తున్నారు 317 జివో ఉపాధ్యాయులకు న్యాయం చేయలేదని కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీసం బేసిక్ పే ఇవ్వకుండా మోసం చేశారని బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కాంట్రాక్ట్ ఉద్యోగులకు బేసిక్ పే చేశారని ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా రెగ్యులర్ చేస్తామని ప్రపోజల్స్ కేంద్రానికి పంపిస్తే కేంద్రం వాటా 60% కొత్త బేసిక్ పే ఇవ్వడానికి రెడీగా ఉన్నదని తెలియజేశారు రాష్ట్రంలో గట్టి ప్రతిపక్షం బీజేపీ అని సమగ్ర శిక్షా ఉద్యోగులు నేల రోజులు సమ్మె చేసిన ఫలితం లేదని ఇప్పటికైనా ఉపాధ్యాయులు కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు కేజీబీవీ ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు ఆలోచించి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పులి సర్వోత్తమ రెడ్డి కి మొదటి ప్రధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తపస్ ఉపాధ్యాయ సంఘం గౌరవ అధ్యక్షులు పార్థసారథి ,జిల్లా అధ్యక్షులు డి. సురేష్ ,బీజేపీ మండల అధ్యక్షులు తేజావత్ శంభు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవా రంగాల్లో మహిళా సంఘాల పాత్ర కీలకం

**– జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి): సామాజిక సేవా రంగాల్లో మహిళా సంఘాల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ



మందిరంలో స్వయం సహాయక సంఘాల బలోపేతానికై సి ఆర్ పిల వ్యూహంపై జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం జరిగింది. వికారాబాద్ జిల్లాలోని దోమ, వికారాబాద్, దారుర్, మర్పల్లి, మోమినిపేట్ మండలాల్లో పలు జిల్లాలకు సంబంధించిన సి ఆర్ పి లు రెండు వారాలపాటు వివిధ గ్రామాల్లో సందర్శించి స్వయం సహాయక సంఘాల బలోపేతానికై శిక్షణలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.. నిరుపేదల పేదరికం నిర్మూలనే సెర్ప్ యొక్క ప్రధాన ఉద్దేశమని, స్వయం సహాయక సంఘాలు తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగు పరుచుకుంటూనే సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. సమాజంలో బాల్యవివాహాలు, విద్య, ఆరోగ్యం తదితర అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత కూడా అందరిపై ఉందని కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాలు పొదుపు చేయడమే కాకుండా, బ్యాంకుల నుండి పొందిన రుణాలను సకాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మహిళా సంఘాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ గ్రామాల్లో సంఘాలను నెలకొల్పడమే కాకుండా సమావేశాలు నిర్వహించి మూత పడిన సంఘాలు పునరుద్ధరించే విధంగా అధికారులు, సంఘాల నాయకులు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళలు ఆత్మబలాన్ని పెంపొందించుకొని అవసరమైన రంగాల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించుకుంటూ ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. ఆసక్తి ఉన్న మహిళలకు టైలరింగ్ లో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించుకొని పొదుపు, స్త్రీ నిధి, బ్యాంకు లింకేజీ రుణాలు, బ్యాంకులకు చెల్లించిన అప్పుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసుకుంటూ పుస్తక నిర్వహణను చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రుణాలు పొందిన మహిళా సంఘాలు సకాలంలో రుణాల చెల్లింపులు వైఫల్యం చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతలు తీసుకొని స్వయం సహాయక సంఘాలు, గ్రామ సంఘాలు సమావేశాలు నిర్వహించుకుని కార్యచరణతో ముందుకు వెళ్లేలా పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. సమీక్షా సమావేశం సందర్భంగా వివిధ జిల్లాల నుండి ప్రాతినిధ్యం వహించి గ్రామాల్లో మహిళా సంఘాల బలోపేతానికి సంబంధించి సూచించిన విషయాలను కలెక్టర్ కు తమ నివేదికల ద్వారా సిఆర్ పి లు వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్, అదనపు డిఆర్డిఓ సరోజ, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు అలవేలు, డిపిఎం వీరయ్య, గ్రామ మహిళ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నల్గొండలో బర్డ్‌ఫ్లూ..


**మొదటిపేజీ తరువాయి..**

ఫారంలో గత కొన్ని రోజులుగా కోళ్లు అనారోగ్యానికి గురవుతుండగా, ఈ సమస్య మరింత తీవ్రమై సుమారు 7,000 కోళ్లు ఆకస్మికంగా మరణించాయి. ఈ ఘటనతో గ్రామస్తుల మధ్య భయాందోళనలు వ్యక్తమయ్యాయి. బర్డ్ ఫ్లూ సోకినట్టుగా అనుమానం వ్యక్తమవుతున్న నేపథ్యంలో, రైతులు తక్షణమే స్పందించి, చనిపోయిన కోళ్లను జేసీబీ సహాయంతో పూడ్చిపెట్టారు. కోళ్లు అనారోగ్యానికి గురవుతున్న విషయాన్ని గమనించిన వెంటనే రైతులు హైదరాబాద్ నుంచి నిపుణులైన వెటర్నరీ డాక్టర్లను రప్పించారు. అయితే, పలు మార్లు వైద్యం అందించినప్పటికీ ఎటువంటి ఫలితం కనిపించలేదు. రైతులు తమ కోళ్లను రక్షించేందుకు అన్ని విధాలుగా ప్రయత్నించినప్పటికీ, అనారోగ్యం మరింత తీవ్రమై కోళ్ల మరణాన్ని తలపెట్టింది.

## శక్తికాంత దాస్‌కు ప్రమోషన్

**మొదటిపేజీ తరువాయి..**

ఆయన నియమాకం అమల్లోకి వస్తుంది. ప్రధానమంత్రి టర్మ్ వరకు కానీ తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగుతారని ప్రభుత్వ ప్రకటన పేర్కొంది. పీకే మిశ్రా 2019 సెప్టెబర్ 11 నుంచి ప్రధానమంత్రికి పర్సనల్ సెక్రటరీగా ఉన్నారు. ఆరేళ్ల పాటు ఆర్బీఐ గవర్నర్‌గా పనిచేసిన శక్తికాంత దాస్ గత ఏడాది డిసెంబర్‌లో పదవీ విరమణ చేశారు. దీంతో ఆర్బీఐ 26వ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు స్వీకరించారు. 67 ఏళ్ల శక్తికాంత దాస్ 2018లో ఊర్జిత్ పటేల్ అకస్మాత్తుగా రాజీనామా చేయడంలో ఆర్బీఐ గవర్నర్ గవర్నర్ బాధ్యతలు చేపట్టారు. 1980 తమిళనాడు ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన దాస్ ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్ కాలేజీలో మాస్టర్ డిగ్రీ చేశారు. బర్మింగ్‌హామ్ యూనివర్సిటీలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. 2016 నవంబర్‌లో పెద్దనోట్లను రద్దు చేసినప్పుడు ఆర్థిక వ్యవహారాల కార్యదర్శిగా శక్తికాంతదాస్ ఉన్నారు. 2017 జూలై 1 నుంచి పలు ప్రత్యక్ష పన్నులు జీఎస్‌టీలో విలీనం చేయడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. 2021లో ఆర్బీఐ గవర్నర్‌గా ఆయన పదవికాలం ముగియాల్సి ఉండగా మరో మూడేళ్లు పదవీకాలాన్ని పొడిగించారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967